Reg. No.M. 4470.

విడివత్రిక 2 అణాలు.

ముఖలావణ్యము పెంపొందించు

కలరుకుంకము

నారీమణులకు కుంకుమ మంగళప్రదమైనది. కళకళలాడు ముఖారవిందమునకు సౌభాగ్యచిహ్నములు తప్పక నిత్యము కలరు కుంకుమునే వాడవలయును. శ్రేష్ఠమైన గ్యారంటీ పరకునకు ఈ దినుస ఎడ్రెసుకు వ్రాయుడు.

ఒ. అరుణాచలం సెట్టి,

2/135, ఆదియప్పనాయకవీధి, మదరాసు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW. WEEKLY EDITION

vol.36. | Andhra Patrika Madras, Sunday, 13-8-44. తారణ సం॥ శ్రావణ బ॥ దశమి | No. 49

కోప్రాన్ పెద్దసైజు	రు. 2-2-0
కోప్రాన్ మీడియంసైజు	రు. 1-2-0
టెండర్‌గం	రు. 1-2-0
కోప్రాన్ తెలుపు	రు. 1-2-0

మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు :
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
ఆర్మీనియన్ స్ట్రీట్,
మదరాసు.

ఇటలీ రంగంలో జర్మనులు హత్య

జర్మనీ ఆక్షేపణ

లండను, ఆగస్టు 11: ఇటలీ రంగంలో ఖయిదీలుగా చిక్కిన క్రొందరు జర్మనులను చంపివేసిన దుష్టుని నిరసన, ఆక్షేపణ ప్రకటిస్తూ జర్మను ప్రభుత్వం స్విస్ రాజ్యం ద్వారా అమెరికాకు తెలియజేసింది. మారిటిమా అనే ప్రదేశానికి తూర్పున ఒక వారం క్రితం హత్య జరిగిందనీ, చచ్చిపడినట్లు నటించి తప్పించుకవచ్చిన ఒక ఆఫీసర్ ఈ సంగతి తెలియజేసెననీ జర్మనుల కథనం. జర్మను రేడియోలో ఈ సంగతి ప్రకటిస్తూ 7 గురు జర్మనులు హత్యజేయబడిరని అన్నారు. జర్మనీ వార్తా సంస్థ ప్రకటనలో సంఖ్య 6 అని ప్రకటించారు.

'ఆ మాట అబద్ధం'

వాషింగటను, ఆగస్టు 11: 'ఇటలీరంగములో జర్మనులను భూనీసేసిన మాట అబద్ధ, స్విస్‌రాజ్యం ద్వారా జర్మనీ ఆక్షేపణ అందినది.' అని అమెరికా ఉపవిదేశాంగ మంత్రి స్టెటినియస్ ప్రకటిస్తున్నాడు.

థరీహార్బర్‌లో మిత్రప్రవేశం

పారిస్‌కు పశ్చిమంగా కొత్త శత్రుశ్రేణి

లండన్, ఆగస్టు 11: బ్రిటిష్‌సేనలు పెద్దపెట్టున ముట్టడి సాగించి థరీ హార్బర్ పట్టణంలో ప్రవేశించినవనీ, ఈ సేనల అగ్రదళాలు థరీకి ఆగ్నేయదిశగా దాదాపు మూడు మైళ్లలో వున్న ఎస్సాన్ పట్టణాన్ని చేరినవనీ నార్మండీలో బ్రిటిష్ సేనలతో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

అమెరికన్ సేనలు లోయిర్ నదిని దాటి, నాంటిస్‌పట్టణానికి దక్షిణంగా 10 మైళ్ల దూరం పోగలిగినవని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. వైర్‌నదిపైగా అరు మైళ్ల వెడల్పుగల రంగంలో బ్రిటిష్‌సేనలు దాదాపు 2000 గజాల వరకు పురోగమించి, అనేక గ్రామాలను వశపరుచుకున్నవని కూడా ఇదే ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

లీమాన్స్ పట్టణం నుంచి ఉత్తర దిశగా విజృంభిస్తున్న అమెరికను సేనలు తీవ్రప్రతిఘటనను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తున్నది కేన్‌కు దక్షిణ దిశగా ఆకస్మికంగా విజృంభించిన బ్రిటిషు, కెనడియను సేనలతో ఈ అమెరికను సేనలు కలవకుండా చేయడానికై జర్మనులు దాదాపు 200 టాంకుల సహాయంతో ప్రాణాలకు తెంచి ప్రతిఘటన సాగిస్తున్నారు. ఈ బ్రిటిషు కెనడియను, అమెరికను సేనలు కలయిక సంభవించినట్లయితే, జర్మను టాంకులు, కాల్బలదళాలు మిత్రసేనల కత్తెర బోనులో చిక్కుబడినవారు. ఇక్కడ అతిభయంకరమైన యుద్ధం జరగవచ్చునని తెలుస్తున్నది. బలీయమైన ఎదురుదాడిని జరిపి జర్మనులు లీమాన్స్ పట్టణాన్ని తిరిగి వశపరుచుకున్నట్లు కూడా ఒక వార్త తెలియజేస్తున్నది.

కేన్‌కు దక్షిణంగా వైమాంట్ పరిసరాలలో ఇప్పటికీ యుద్ధం సాగుతున్నది. వైమాంట్ జర్మనులచేతులలోనే వున్నది. ఓర్నీ, ఫ్రిజ్జి హెడ్‌కు దక్షిణంగా మిత్రసేనదళాలు సెయింట్ మార్టిన్ డీసాలెస్ వద్ద నదిని దాట గలిగినవి.

వైర్-మార్టెయిన్ ప్రాంతంలో మిత్రసేనలు రెండుమైళ్లు పురోగమించి, మెయిసాన్ సెల్స్‌కు రెండున్నరమైళ్లు దక్షిణంగా చేరగలిగినవి. గత్రేమోపై జరిగిన జర్మను ఎదురుదాడిని మిత్రసేనలు తిప్పివేసినవి మెయిసీ పట్టణానికి ఆవలగా గస్తీచర్యలు విరివిగా జరుగుతున్నవని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది బ్రిటనీ రంగ యుద్ధగమనంలో మార్పేమీ లేదు.

జనరల్ డెంప్సీ అధ్యక్షతకింద పోరాడుతున్న సేనలు వైర్‌కు ఆగ్నేయంగా ఒక్కపెట్టున దాడిజరిపి, థరీహార్బర్‌కు ఎదురుగా మలుపులో ఓర్నీనదిని దాటినవి.

చాలారోజులకిందటే మిత్రదళమైన గత్రేమోపట్టణం ఇప్పటికీ మిత్రసేనల చేతులలోనే వున్నది. మోర్టెయిన్, కేన్‌రంగాలకు సరఫరాలు చేర్చుకోవాలని జర్మనులు విశ్వప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తుంది. పరాఫరా మార్గాలలో విమాన విధ్వంసక రక్షణల కేంద్రీకరణే ఇందుకు నిదర్శనం

పోలిష్ ఖైదీల జేషరత్ విడుదల

సోవియట్ హుకుం

లండన్, ఆగస్టు 11: రష్యాలో నేరం చేసినందుకు శిక్షితులైన పోలిష్ పౌరులను కేసులు ఇంకా విచారణలో వున్న వారినీ అందరినీ బేషరతుగా విడుదలచేయడమైనదని సోవియటు ప్రభుత్వం నేడొక హుకుం ప్రకటించినట్లు మాస్కో రేడియోద్వారా తెలుస్తున్నది.

మంచూరియాలో అమెరికన్ల హత్య ?

వాషింగ్‌టన్, ఆగస్టు 11: మంచూరియాలో ఒక నిర్బంధవాసం నుంచి తప్పించుకపోబోయి పట్టుబడిన ముగ్గురు అమెరికనులను చంపివేసిటట్లు రెడ్‌క్రాస్ వారి ద్వారావార్త మనకు వచ్చిందని సోకాశాఖ కార్యాలయం ప్రకటిస్తున్నది. (రాయిటర్)



"ముస్లింలీగ్‌కు పాకిస్థానే సర్వం, మోక్షం సర్వార్థంకాదు"

ప్రొ॥ మజీద్ ఖాన్ హెచ్చరిక

సిమ్లా, ఆగస్టు 11: "రెండుజాతుల వాదాన్ని అంగీకరించామా, పోనీ సహించామా భారతదేశంలో రగుల్కొనే ద్వేషానలాన్ని అర్పటం మన తరంకాదు, మతోన్మాదులు చెలరేగుతారు. అందుకు జిన్నాగారి పువన్యాసాలే సాక్ష్యం. ఇప్పుడు పాకిస్తాన్ కావాలని లీగువారంటున్నారు, అదే వారి స్వర్గం. అదే వారి మోక్షం, అదే వారి సర్వార్థంకాదు. దాన్ని ఆస్వాదించేసుకొని ఇంకా పైకి ఎగరాలని చూస్తున్నారు. వచ్చే సమావేశంలో ఈ క్రింది హంకారాను గూర్చి గాంధీజీ జిన్నాగారి సంకల్పమేమో తెలుసుకున్న ట్లయితే మహాత్ముడు జాతీయవాదులకు మహోపకారం చేసినవాడౌతాడు, అని లాహోరు జాతీయముస్లిం అయిన ప్రొ॥అబ్దుల్‌మజీద్‌గారు ప్రకటన గావిస్తున్నారు.

(1) "ఇస్లాంకు పంజాబు బెంగాల్ రాష్ట్రాలు సూచీముఖాలు. సంయుక్త రాష్ట్రాలు హృదయం" ఆ. భా. లీగు 25 వ సమావేశంలో 15-10-37 తేదీన లక్నోలో జిన్నాగారు చెప్పిన మాటలు.

(2) నేను జిన్నాగారిని చూశాను. పాకిస్తాన్‌లోని వాయవ్య రాష్ట్రాలను, ఈశాన్యరాష్ట్రాలతో కలుపుటకు వీరోక్తు సంయుక్త రాష్ట్రాలలోనుంచి ఒక దారి వుండాలనన్న జిన్నాగారు చెప్పారు." 6-2-43 తేదీ న్యూయార్కు టైమ్సులో హెన్రీబర్డ్ మాధ్యూస్ వ్యాసం.

(3) "రెండు జాతులు, ప్రతిరాష్ట్రంలోనూ, ప్రతిపట్టణంలోనూ, ప్రతిగ్రామంలోనూ అదే పరిష్కారం" "అదే దారుణమైన పరిష్కారం. కాని అది ఒక్కటే పరిష్కారం" "న్లిస్తుఇండియాఫర్ ఫ్రీడం"అనే గ్రంథంలో ఎడ్వర్డు థాంప్సన్ వ్రాసిది (ఈయన జిన్నాను 1933 లో చూశాడు)

(4) "హిందువులు మీకు పాకిస్తాను ఇచ్చేవారు కారు. వాళ్లస్వాతంత్ర్యాన్ని వాళ్లు సంపాయించుకొని మన స్వాతంత్ర్యానికి అడ్డుగాకుండా వుండటమే వాళ్లు మనకు చెయ్యగల ఘనకార్యం. ఇండియా వారి చేతుల్లో వుంది. కాబట్టి బ్రిటిషువారు పాకిస్తాన్ ఇవ్వగలరు. వాళ్లు అడుగ ఇచ్చగలిచినా, ఇచ్చగించకపోయినా, ఏదో పాకులు సమాధానాలు చెబుతూ తప్పించుకుతిరుగుతూన్నా, మన పాకిస్తాన్ మనకు వచ్చితీరుతుంది. అన్ని పార్టీలూ ఎల్లావున్నా, ఏకో ఒక పార్టీ వారి హృదయపూర్వక సహకారాన్నైనా బ్రిటిషుప్రభుత్వం తీసుకోవాలి. కానిప్రతి పార్టీ గూడా అంతవరకే అని అట్టే పెట్టారు. ప్రతివాడగూడా అసంతృప్తుడయ్యారు (1943 డిసెంబరు ఆఖరువారంలో లీగు సమావేశంలో జిన్నాగారు చెప్పిన ఉపన్యాసభాగం)

ప్రెసిడెంట్ రూజ్వెల్ట్

అల్యూషియన్ దీవులకు వెళ్లాడు

వాషింగ్టన్, ఆగస్టు 11: ప్రెసిడెంట్ రూజ్వెల్టు అల్యూషియన్ దీవులకు వెళ్లి అక్కడి పరిస్థితులను చూశాడని అధికార ప్రకటన తెలియజేస్తున్నది. పసిఫిక్ తీరాలు మీదుగా యుద్ధనౌకలలో ప్రయాణం చేశాడు. వైస్ అడ్మిరల్ ఫ్రాంక్ జాక్ ఫెచరూడా రూజ్వెల్టు వెంట వున్నాడు.

ఫిలిప్పయిను దీవులపై దండయాత్రా సన్నాహాలు

హోనలూలూ, ఆగస్టు 10: నిన్న సాయంకాలం నుంచిన్నీ సువాయిదీవులలో జపానుసేన ప్రతిఘటిస్తుండడం పూర్తిగా మానుకొన్నది.

అమెరికా ప్రెసిడెంటు రూజ్‌వెల్టు హోనలూలు దీవికిచ్చిన 8 దినములఆక్కడ ఉండి అచటి అమెరికను నౌకాదళాధిపతులతో చాలా విషయాలు మాట్లాడి అచటి మిలిటరీ సిబ్బందులను ఏర్పాటులను తరిచిచూచి వెళ్లాడు.

జనరల్ మెకార్థరుగారితోను అడ్మిరలు నిమిట్జుగారితోను అడ్మిరలు హాల్సీగారితోను అడ్మిరలు లీహిగారితోను మాట్లాడినట్లు తెలిసింది.

"గాంధి-జిన్నా సమావేశము వల్ల ఫలితము కలుగదు"

మహాత్ముడు తన్నుదాను అవమానపరుచుకొనుచున్నాడట!

డా॥ ఖరేప్రకటన

బరోడా, ఆగస్టు 9: బరోడా సంస్థాన హిందూమహాసభ వారు సమర్పించిన ఆహ్వానపత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు రాజప్రతినిధి కౌర్యవర్గ సభ్యుడగు డా॥ ఎన్. బి. ఖరేగారిట్లు చెప్పిరి.

"మనము పరిష్కరింపవలసిన సమస్యలెన్నో నికలవు. జిన్నాగారిని సంతృప్తిపరుచుటకు మహాత్ముడు గావించిన సూచనలు ప్రస్తుత సమయమున ప్రాముఖ్యులలోనికి వచ్చినవి.

ప్రస్తుతసమయమున భారతదేశములో అధికసంఖ్యాకవర్గముగా నుండుట పాపముగా నున్నది. ఆంతా అల్పసంఖ్యాకవర్గమునకే యుండవలెనని చెప్పనున్నారు. మనవారే మైనారిటీ పరిపాలన మేర్పరుపసిద్ధపడుచున్నారు. గాంధి మహాత్ముడు జిన్నాను కలిసికొనుటవల్ల ప్రయోజనమేమి యుండదని నిష్కపటముగా చెప్పుచున్నాను. మహాత్ముడు చేతులుకట్టుకొని, వినమ్రుడై జిన్నాగారి వద్దకు వెళ్లితన్నారు, దేశమును అవమానపరుచుచున్న విధము నాకు భయకంపము కలిగించుచున్నది.

మహమ్మదీయుల భోగభూమి

ఒకరోర్కెన గీకరించిన యెడల మరియొక రోర్కెకోరుదురని 19 6 సం॥ లగాయతు ఈదేశములో జరిగిన పరివర్తనలవల్ల స్పష్టమగుచున్నది. ఇట్లు లొంగిపోవుపద్ధతివల్ల ఫలితము లేమియు కలిగియుండలేదు. ఎందువల్ల ననగా, ఈదేశమును మహమ్మదీయుల తమ మాతృదేశముగాను, పవిత్రభూమిగాను భావించుటలేదు. ఈదేశము వారి భోగభూమి. ఈ దేశము తమ జన్మభూమి యని నమ్మువారు నష్టపడక తప్పదు. సిద్ధాంతములు పేరుగా నున్నప్పుడు ఒడంబడికల వల్లను, లొంగుబాట్ల వల్లను వాంఛితార్థము చేకూరునని ఆశించుట నిష్ప్రయోజనము. ఇప్పుడు బ్రిటిషువారు దేశమును పరిపాలించుచున్నట్లు ఒకానొకప్పుడు మహమ్మదీయులు దేశమును పాలించుచుండిరి. ఒక్క శివాజీ మహత్తరమైన మొగలు సామ్రాజ్యబునాదులను కదలింప గలిగెను. దేశములో ప్రస్తుతము 100 కి 25 వంతులుగా నున్న మహమ్మదీయులు హిందువులను విశ్వసింపజాలరియెడల పంజాబులో 100 కి 41 వంతులుగాను, బెంగాలులో 100 కి 45 వంతులుగాను వున్న హిందువులు మహమ్మదీయుల చెట్లు విశ్వసింపగలరు?

భవనం కూలిపోయి నేలలో మాయమైంది

ఢిల్లీ, ఆగస్టు 11: ఢిల్లీలో ధర్మపురా అనే భాగంలో 3 అంతస్తుల పెద్ద మేడ ఆకస్మికంగా కూలిపోయింది. కూలిపోవడమేకాదు, ఆ భవనం అంతా భూగర్భంలోకి వెళ్లిపోయింది. ఆ మేడ కూలిపోవుటకు కొంచెం సేపటి ముందుగానే మేడలో కాపురమున్నవారు అందరూ తమ విలువగల సొత్తులోను సామానులతోను వెంటనే బయటకు వచ్చారు. ఒక్క మనిషికూడా నష్టం కాలేదు.

ఆ భవనం తాలూకు ఇనుపదూలం ఒక్కటిమాత్రం నేలలోనుంచి పైకి పొడుచుకొనివచ్చి కన్పిస్తోంది. ఆ భవనం ఉన్నటువంటి 300 చదరపు గజముల ప్రదేశమున్నూ పెద్ద కొలను లాగున అయిపోయింది.

ఆ భవనానికి ప్రక్కనే ఒక బావి ఉందిట. ఆ బావిలోని జలం యీ భవనం పునాదులలోనికి చాలా లోతుగా ప్రవేశించినందువల్ల యీ భవనం కూలిపోయిందని నిశ్చయించారు.

టాంగ్ని మిత్రవశమైంది

క్యాండి, ఆగస్టు 11: బర్మాపై వైమానికదాడి సాగిస్తూ ఉన్నందున చైనాకు చెల్లి భూమార్గాలు తెరిచి తెరుచుట జరుగవచ్చునని ఎంచవచ్చునని ఆలెక్జాండ్రా గారు ఆసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలుపుతున్నాడు.

మన్యబర్మాలో మాండలేకు తరువాత రెండో పెద్దపట్టణమైన యీస్థలాన్ని ఉద్దేశించి పురోగమిస్తున్న మిత్రసేనలు యిప్పటికే 7 మైళ్లు దూరము వెళ్లియున్నవి. ఈ పట్టణం మిట్కినాకు 80 మైళ్లదూరంలో ఉన్నది. ఇది మాండలేకు ప్రధాన రహదారుల కేంద్రముగూడా అయియున్నది. 14 వ మిత్రసేన బర్మా పరిధిదాటి పడ్డ టిడిం రస్తాన మరి 10 మైళ్లు దూరంజేసెను. మనసేనలు కొద్ది శత్రుప్రతిఘటనను జయించి, శత్రుశేషమును హరిమార్చుచున్నవి. ఇక్కడ మిత్రసేన బర్మా సరిహద్దుకు 10 మైళ్లలో ఉంది టాంగ్ని పట్టూ శత్రువు సైనిక దళాలు కప్పంచేదని మిత్రపక్షాల సేనలు తెలిపినవి.

"నాయకుల వదలండి"

ఆఫ్రికాలో "క్విట్ ఇండియా" వర్ధంతి

డర్బన్, ఆగస్టు 11: డర్బన్‌లోనూ, పేటల్ మారిట్జ్‌బర్గులోనూ 'క్విట్ ఇండియా వర్ధంతి' జరుపబడింది. డర్బన్‌లో జరిగినదేశ ఇండియాలీగు అధ్యక్షులు శ్రీ దేవీసింగ్ గారి అధ్యక్షత వహించారు సభలో భారతీయులు, వైదేశికులూ ఆఫ్రికాలోనే పుట్టినవారు, ఇతరులుకూడా పాల్గొన్నారు ప్రపంచంలో జరిగే స్వాతంత్ర్యపోరాటం అంతా ఒకటేనని, ఆఫ్రికా భారతీయులు క్విట్ ఇండియా వర్ధంతి జరపటంలో విరుద్ధమేమీలేదని అధ్యక్షులు చెప్పారు.

వెంటనే నాయకులను, రాజకీయఖైదీలందరినీ భారతప్రభుత్వంవారు విడిచిపెట్టాలనీ, జాతీయనాయకులు కోరుకున్న ప్రకారం జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పాలనీ తీర్మానించారు.

ఆఫ్రికనుల సానుభూతి

మారిట్జ్‌బర్గ్‌లోజరిగిన బహిరంగసభలో ఆఫ్రికన్ ఉపన్యాసకులు మాట్లాడుతూ భారతప్రజల పోరాటాలకు ఆఫ్రికనులు సర్వాత్మనా సానుభూతి కలిగియున్నారు. భారతీయులంతా ఆఫ్రికనులంటే చాలా సానుభూతి కలిగియున్నారని మేమెరుగుదుము"

ఆర్నో తీరంనుండి శత్రు ఉపసంహరణ

ఏడ్రియాటిక్‌లో మిత్రసేనల కొత్తదాడి

లండన్, ఆగస్టు 11: ఫ్రాన్సురంగాన నున్న జర్మనుసేనలు ఆర్నోనది ఉత్తర తీరంనుండి ఆగరం ఉత్తరదిక్కుకు ఉపసంహరించాయని జర్మను వార్తాసంఘం చెల్లడించెను.

పోలిష్, ఇటాలియన్ సేనలు ఏడ్రియాటిక్ రంగంలో కొత్తదాడి ప్రారంభించెనని మధ్యధరా మిత్రకార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. మిత్రసేనలు పాక్‌పెజ్జానో మాంటెరాడోలను పట్టుకొని మిసా, సెసానో నదులమధ్యనుండిన జర్మనులను ఒక ఉన్నత స్థలంనుండి తోలివేసినవి. పాక్‌పెజ్జానో ఎడ్రియాటిక్ తీరాన సెనగల్లియాకు వాయవ్యంగా 2½ మైళ్లలోను, సెసానోనదికి దక్షిణంగా 1½ మైళ్ల దూరములోను ఉంది. మాంటెరాడో యీ నదికి 1 మైలు దూరములోను, ఏడ్రియాటిక్ తీరానికి 6 మైళ్లలోను ఉంది.

(రాయిటరు)

కొత్త జర్మన్ శ్రేణి ?

పారిస్ నగరప్రాంతంలో సీన్‌నదికి పశ్చిమంగా జర్మనులు కొత్తరక్షణశ్రేణిని నిర్మిస్తున్నారనడానికి కొన్ని సూచనలు కనిపిస్తున్నవి. తూర్పుదిశనుంచి విస్తారంగా రైలుబండ్లు తరలివస్తున్నవనే వార్త ద్వారా నే ఈ విషయాన్ని ఊహించడానికి వీలవుతున్నది. వైర్-మోర్టెయిన్ ప్రాంతంలో పాశ్చాత్యరంగ ప్రమాదాన్ని ఎదుర్కొన్న జర్మనులు తిరిగి పోరాడుతున్నందువల్ల కూడా జర్మన్ అధికారులు పారిస్‌కు దక్షిణ కొత్తశ్రేణిని నిర్మిస్తున్నారని అనుకోవచ్చు. శ్రేణి నిర్మాణం పూర్తి అయేవరకు పోరాడుతుండవలసిందని నాజీ అధికారులు వీరికి ఆజ్ఞాపించి వుండవచ్చు.

జర్మను రేడియో ఈ కింది ప్రకటన చేస్తున్నది: "అమెరికను టాంకులు, మోటారుదళాలు గ్రేటు దుర్గంపై పెద్దముట్టడి ప్రారంభించినవి. లా ఓరియెంట్‌కు అవతలగా మిత్రశాఖల సంచలనం కనిపిస్తున్నది. మరి కొన్ని అమెరికనుదళాలు సెయింట్ నాజరీపైకి విజృంభిస్తున్నవి. సెయింట్ మాలో రేవుపై అమెరికను సేనల ఉక్కుపలయాన్ని అమెరికనులు మరీ విపరీతంగా

4 వ పేజీ చూడుడు

సవరణలకు అవకాశం

తన ప్రతిపాదనలపై రాజాజీ వ్యాఖ్య

వర్ధా, ఆగస్టు 11: "ఇష్టమైతే పుచ్చుకోండి - లేకపోతే మానెయ్యండి" అని తమవైఖరి కాదంటూ శ్రీ రాజగోపాలాచారిగారు ఇవాళ యం. పి విలేఖరికి ఇచ్చిన ఇంటర్‌వ్యూలో చెప్పారు.

ప్ర:—మీ ప్రణాళికను జిన్నాగారికి పంపినప్రకారం అది సవరణకు తావు లేదుగదా - ఆ పత్రంలో గాంధి-జిన్నా సమావేశం అంత ఫలప్రదం గాదని తమకు తెలియదా ?

స:—నేను జిన్నాగారి కి ప్రణాళికను పంపినపుడు గాంధీజీ జైల్లో ఉన్నారనీ, ఆయనతో వుత్తర ప్రత్యుత్తరాలు నడిపే వస్తుతేదనీ మీరు జ్ఞాపకం వుంచుకోండి. ఆ దుర్గల్లో గాంధీగారు అమోదించినదాన్ని మళ్లీ ఆయన అనుమతి లేందే సవరించే అధికారం నాకు లేదు. ఇప్పుడు గాంధీగారు విడుదలైనందువల్ల అమరత్వవర్తించడు. ఉభయపక్షాల సౌకర్యమనీ, ఉచితమనీ తలచిన సవరణలు సాధ్యమని గాంధీజీ చెప్పియేయున్నారు. పరస్పరము సంప్రదించటం వల్లా సందేహాలు నివృత్తి అయ్యాయంటే పరిష్కారం గావించుకోవచ్చు.

ప్ర:—గాంధీ - జిన్నా సమావేశంలో మైనారిటీల ప్రశ్నపస్తుందా?

స:—మామూలుగా అది సంభవమే. ఇప్పుడు చర్చలలో ఒకవిషయంగా వారి సంగతి చర్చించటంకన్న భావిస్వతంత్ర భారతరాజ్యాంగంలోయుక్తంగా చర్చించవచ్చు.

అఖండభారతవర్షం వుండాలనేవారు గాని విడగొట్టి ఇవ్వడనేవారుకాని మైనారిటీలను సర్లక్ష్యంచేద్దామనికాని, తోసేద్దామనికాని ఎన్నడూ అనకోడం లేదు. మైనారిటీల హక్కుల కనిపెట్టివుంటామనీ అటు లీగు ఇటు కాంగ్రెసు ఖండితంగా వాగ్దానం చెయ్యనేచేసినవి.

చిన్నమొత్తములను మిగులబెట్టు క్రమపద్ధతి

యుద్ధకాలములోనే కాకుండ, తరువాత పెక్కు సంవత్సరములవరకు యీ స్కీము దేశ సౌభాగ్యమునకు తోడ్పడును

యుద్ధానంతరము సత్వరాభివృద్ధికి అవసరమైన డబ్బు నిలవకు, వివిధ శక్తుల నిర్మాణమునకు యిపుడు మంచి అవకాశములు కలవు. ఈ తరుణమును భారతదేశము వదలుకొనగూడదు.

మీరు భారతదేశమును ప్రేమించుచున్నట్లయితే, యిపుడు ఆదాచేసుగలిగినంత డబ్బు ఆదాచేసుకొని, సేవింగ్స్ సర్టిఫికెట్లను కొని, దేశమునకు సేవ చేయవలెను. మీ కంటె ఎక్కువగా యితరవస్తువులను కావలసినవారికి వాటిని వదలిపెట్టండి.

దీనిపైన వచ్చు వడ్డీగూడ చాల లాభకరమైనది. ఎందువల్ల నన గా పెట్టిన పెట్టుబడి చాల భద్రముగా నుండగలదు.

తరగతులు : రు. 10, రు. 50, రు. 100, రు. 500, రు. 1000

వీటికి సాలుకు నూటికి 4-1/6 వంతున వడ్డీ యివ్వబడును.

ఈ సర్టిఫికెట్లు 12 సం॥ల తరువాత పరిపక్వమగును.

మీ 10 రూపాయలకు 12 సంవత్సరాలు మీద 15 రూపాయలు వచ్చును. 3 సంవత్సరాలు తరువాత యెప్పుడైనను డబ్బు చేసికొనవచ్చును.

దీనికి యిన్‌కంటాక్సు లేదు.

ఇవి పోస్టాఫీసులు, సేవింగ్సు బ్యాంకులు, అనుమతిపొందిన యేజంటుల దగ్గర దొరకును. అనుమతిపొందిన యేజంట్లు ఉచితముగా మీకు సలహానొసంగుదురు.

ఇవివరకు కూడబెట్టుకొనుటకు అవకాశములేని పెక్కుమందికి యిది మంచితరుణము.

మీభవిష్యత్తును ఇప్పుడే దిట్టపరుచుకొనుము. వెంటనే సేవింగ్సు సర్టిఫికెట్లను కొనుము.

పోస్టరి మధురరోడు తిరుచినాపల్లి

కార్యాలయము 128.పెద్దబజారు తిరుచినాపల్లి.

అన్నిపూళ్లలో పరాయివ్యాపారులవద్ద దొరకును

మీ తలచర్మము

పట్టేగా కనిపించునా? ఐతే రాలినవెంట్రుకలు మరల రాలేదని అర్థము. ఆకొంచెము నుండియే మీకు బట్టతల దేర్పడును. కేశవర్ధినిచే అట్టిబట్టతల, వృద్ధాప్యమునుండి తప్పించుకొన గల్గినప్పుడు వానికి మీకేల లోనయ్యెదరు?

ఆకు రాలుకాలములో ఆకులురాలి వసంతఋతువులో మరల చిగుర్చును, కాని కొంతకికి ఒకమారు రాలిన తలవెంట్రుకలు మరల రావు. మీకేశములను కోలుపోకుడు. సకాలములో కేశవర్ధినిని వాడి కేశములను వృద్ధిచేసికొని మీ యౌవనమును కాపాడుకొనుడు.

కేశవర్ధినిని వాడుట ఆలస్యముచేసిన మీ తలకట్టు మరల పొందుటలో చేయునశ్రద్ధ ఇబ్బును వృద్ధిచేసి జుట్టంతయు రాలునట్లు చేయును. అశ్రద్ధచేయనిచో మరల కేశసంపద సమృద్ధిగా కల్గును. కాలమును వృథాపుచ్చకుడు. 8

కేశవర్ధిని

కేశవర్ధినిని వాడుడు!

కేశవర్ధిని అణాలు 0-12-0
కేశవర్ధిని పౌడరు ,, 0-12-0
కేశవర్ధిని క్రీం రూ. 1- 0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.
వర్తకులందరివద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్సు,
158, తిరువెంకటస్వామి రోడ్డు,
ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

గమనిక:— దీనినిపోలిన యితరయిమిటేషన్ నూనెలకొని మోసపోవద్దు. మీరు కొనుటకుముందు, దానిమీద, "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్స్" అను పేర్లనుచూచి తీసికొనుడు.

లక్ష్మీ బ్రాండు
(సిరా)

భేష్ అయిలా
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును

అమర్ చంద్ శోభాచంద, P. T. Madras

బహిష్ఠు నిలిచి పోయిన డా॥ ఖాన్ గారి "త్రి నాట్" మాత్రలతో తప్పక బహిష్ఠు సక్రమముగా అగును. నిరపాయకరమైనది. సీసా ఖరీదు రు 5-8-0
వైద్యపలహారకు వ్రాయుడు
B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T, No. 21343)

నరములపటుత్వమునకు మెహతాకంపెనీవా

భాస్వర తైలము
(పైపూతకు)

శరీరములో ఏభాగమునందున్న నొప్పులను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టినీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
250, China Bazar, MADRAS

కావలెను

మా ఎం. ఓ. పి. మరియు హోల్ సేల్ గుండీలకు యేజంట్లు, కొనదారులు కావలెను. వివరములకు:—

J. SMITH & CO,
Barai Khali (Dacca) Bengal.



ARSENO-TYPHOID
Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
CHOWRINGHEE ROAD, CALCUTTA.

బాబా అండ్ కో., పి. టి. మద్రాసు.

గ్రంథపరిచయం

ఈశావాస్యాదిపదిపత్తు

[శ్రీ బ్రహ్మానందగిరిస్వామీజీ. బ్రహ్మవిద్యాగ్రంథమాల, తెనాలి. క్రౌనుసైజు 41 పుటలు. వెల ఒకరూపాయి.]

నిరుద్దిష్టబట్టి రహస్యార్థ బోధకములును, అజ్ఞానవినాశములును అగునవి ఉపనిషత్తులు. ఇవి వేదమునందలి అంతర్భాగములగుటవలన వేదాంతములనిగూడ వ్యవహారము. సంహితోపనిషత్తులు, బ్రాహ్మణోపనిషత్తులు, ఆరణ్యకోపనిషత్తులు అనుమూడువిధములగు వని ప్రస్తుతము మనకు మొత్తము 112 ఉపనిషత్తులు లభించుచున్నవి. కాని శ్రీ శంకరాచార్యులవారు భాష్యము రచించిన దశోపనిషత్తులకు గల ప్రసిద్ధి ఇతరములకు లేదు.

ప్రస్తుతమున ఈ [ఈశావాస్యము] ఉపనిషత్తు వాజసనేయ సంహితోపనిషత్తు, మంత్రోపనిషత్తు అని గూడ వ్యవహరింపబడుచున్నది. ఈ ఉపనిషత్తు 'పిట్టకొంచెము, కూతఘనము' అను జాతిలోనిది. మంత్రములు పదునెనిమిదే. కాని, భావ్యబీజకోదుల సంఖ్యను గమనింపకున్నను, ఆంధ్రుల ఆంగ్ల వ్యాఖ్యలుకూడ పెక్కులులెక్కయిడ దగియున్నవి. శ్రీ అరవిందులుగూడ ఈ ఉపనిషత్తునకు వాఖ్యానమును వ్రాసియున్నారు. మఱియొక ప్రసిద్ధపండితుడు 100 పుటల గ్రంథములు గూర్చెను.

ఈ ఆంధ్రవివరణము పూర్వాచార్యుల సిద్ధాంతానుసారము, విషయగౌరవమునకు దగిన ప్రాధాన్యతలో నడచుచున్నది. ఏవంజాతీయములగు గ్రంథములను రచింపదగిన పాండిత్యప్రాభవములు ఈగ్రంథకర్తగారి కమితముగ నున్నవని ఒకటిరెండుపుటలు చదవిచూచిన తెలియగలదు. ఒకచిక్కు శాస్త్రవిషయములను తదుచితమగు పరిభాషలో చెప్పకపోయిన వీలులేదు. చెప్పిన సామాన్యులకు తెలియదు. సామాన్యుల కందజేయుతొందరలో విషయగౌరవమును చెరుపకూడదు. ఈగ్రంథమునవాడిన పరిభాషాశబ్దములను వివరించుచు, గ్రంథాంతమున ఒక అనుబంధమునజేర్చినయెడల చాల ప్రయోజనకరముగనుండెడిది.

చక్కనికాగితములమీద, చక్కని అచ్చులో అంతకంటెను చక్కనైన భాషలో వ్రాయబడిన ఈమంత్రోపనిషద్వివరణమును జిజ్ఞాసువులు పఠించి మననమొనర్తురుగాక.

శ్రీ నిర్వికల్పానందస్వామి

* * *

ఏకాంకికలు (1)

[శ్రీ శివశంకరశాస్త్రి సంకలిత సంపాదితము. ధర రూపాయిపావలా. రాజమహేంద్రవరములోని ఆంధ్రప్రచారిణీ లిమిటెడ్ వారు ప్రకాశకులు]

పన్నెండు నాటికలను గుదిగూర్చిన ఈ పుస్తకాన్ని శ్రీ తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి (సాహితీసమితి సభాపతి) గారు 'సంపాదించి'నారు. ఈసంపుటములో శ్రీ మూతక్కి రామశేషయ్య, శ్రీ కొడవటి గంటి వెంకటసుబ్బయ్య, శ్రీ నోరి నరసింహశాస్త్రి, శ్రీ శ్రీనివాస శిరోమణి, శ్రీ పంతాదీక్షితులు, శ్రీ ముద్దుకృష్ణ, శ్రీ శివశంకరశాస్త్రి, శ్రీ తల్లావజ్ఝల కృత్తివాస తీర్థులు, శ్రీ బాలాంత్రపురజనీకాంతిరావు, శ్రీ వెలక్కాపాటి నరసింహశాస్త్రి, శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ వావిలాల సోమయాజులు గార్ల రచన లున్నవి. సంపాదకులగు శ్రీ శివశంకరశాస్త్రిగారి పీఠిక ఒకటి 'లాంఛనము'గా నున్నది. శ్రీ శాస్త్రిగారు తమ పీఠికలో నాటికలను పరించి కొన్నిసంగతులు రాశారు, వారి సహజధోరణిలో. నవ్యాంధ్రసాహిత్యములో 'ఏకాంకిక' కాంచిన పరిణామాన్ని కూర్చి మన్చుటిస్తూ—

'సాహితీపత్రికతో ప్రారంభమై, సభలో, ప్రసన్నమై, ప్రతిభలో పరాకాష్ఠకు వెళ్లింది ఏకాంకిక' అంటున్నారు శ్రీ శివశంకరశాస్త్రిగారు.

కృష్ణాపత్రిక, శారద, భారతి, సాహితి కంటే సభాకంటేనున్నూ పైవిషయంలో ఎక్కువ సేవచేసినవని శాస్త్రిగారు గమనించకుండానే ఇల్లా వ్రాసి ఉండరు. సాహితీసమితి, సాహితి, సభాపత్రికలూ, ప్రతిభామాత్రమే నవ్యాంధ్రసాహిత్యాన్ని పొనిండి నవ్యాంధ్ర ఏకాంకికారూపకాల్ని ఆపోశనంపట్టి నివారంగాన తామే ముందుకు నిలిచినవని ఎవరు అనుకున్నా ఎవరు వ్రాసినా అయథార్థము అవుతుంది. ఎంతమందో రచయితలు, నోట్లో పత్రికలు చేయిచేసుకుంటే సృష్టికావటమూ, విన సృష్టి ప్రచారం కావటమూ అయింది. ఇదంతా చూడకనా, శ్రీ శివశంకరశాస్త్రిగారు అల్లా వ్రాసింది? ఏమోమరి. సంకలన గ్రంథములు కూర్చేప్పుడు, కూర్చరి రచయితల మీదకాక, రచనలమీదనే దృష్టి కేంద్రీకరించుని ఏరుకోటం అత్యావశ్యకం. అప్పుడుకాని చెప్పుకోతగ్గ సంకలన గ్రంథాలు తయారుకావు.

—జ. రు.

గం: స్వీకారం

సిటి సోషియాట్ యూనియన్

[శ్రీ కంథంపాటి సత్యనారాయణ (సీనియర్) ధర రెండురూపాయలు]

మబ్బుతెర

పరిష్కారం

[శ్రీ సుహీధర రామమోహన్, ధర, 6 అణాలు, పావలా.]

సోవియట్ విదేశాంగనీతి, భారతదేశం

[శ్రీ కంథంపాటి సత్యనారాయణ [జూనియర్] ధర పదణాలు]

రాజకీయాలు

[శ్రీ యార్లగడ్డ వెంకటకృష్ణారావు. ధర రూపాయి]

సోవియట్ స్త్రీలు

[టి. సెరిబ్రెనికోవ్. శ్రీమతి దర్శి సుధద్రమ్మ అనువాదం. పదణాలు]

రైల్వేసమస్యలు

[శ్రీ మల్లి పెద్దిరామకృష్ణ, శ్రీ ధరణాల కోట వీర్రాజు. ధర రూపాయిపావలా]

పృథ్వీసింగ్ జీవితచరిత్ర

[శ్రీ చంద్రం. ధరరూపాయిపావలా]

మలబారు రైతుఉద్యమచరిత్ర

[శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్. శ్రీ జి. సి, కొండయ్య అనువాదం. ధర, పదణాలు]

వీరమాత

[బి. కుర్గనాథ్, శ్రీ మాసేపల్లి శాంతాచార్య అనువాదం. ధర ఎనిమిదణాలు]

కాంగ్రెస్-లీగ్ ఐక్యత

[జస్టిస్ జహీర్, ధర ఆరణాలు]

ఆరోగ్యరక్షణ

శ్రీ దువ్వూరి అనంత అచ్యుత నూన్యనారాయణరావు. ధర ఆరణాలు]

పైవన్నీ ప్రజాశక్తికార్యాయం (బెజవాడ) వారి ప్రచురణలు.

పార్కు కోనేరు

ఈ కోనేరు విజయనగర పట్టణమున గల సరస్సులు - కోనేర్లు కన్న చిన్నదియగును నే డిది వాటికి తలమానిక్యమయి వెలయుచున్నది. దీనికి గల ప్రాముఖ్యము ప్రాశస్త్యము మితి మీరుటకు యిది నగరమధ్యమున గల విక్టోరియా జూబిలీ పార్కులో వెలయుట. ఒకప్పుడీ కోనేరు పేరు చెప్పితే పిల్లలు - పెద్దలు అంతా గూడా గుండెలు తడుముకునేవారు. అట్టి హృదయ బీభత్సమైన యీ కోనేరు నేడు మనోరంజకమై కనులపండు వొనగూర్చుచున్నది.

మొదటిదశ

ఈ కోనేరు పురపాలక సంఘమువారి ఆధీనమున కెదురుగా పార్కులో నుండి కుళ్లినదానాచు - జలముతో దుర్వాసన నలుదిశల విదజల్లు తూండేది. గండు తుమ్మెదలలాంటి దోమలు విలాసంగా విహరిస్తూ నృత్యం చేశావి. సమీపమున గల వీధి ప్రజలు ఆ మార్గము గుండా రాలేక చుట్టూ తిరిగి బజారు పని సాగించుకునే వారు. రాత్రులందు దుర్మార్గుల దౌర్జన్యాలకు - హత్యలకు యీ కోనేరు మార్గదర్శినియై యుండి అనేక మానవ జీవాలను తన పొట్టన పెట్టుకుంది. సాయంకాలము ఆరు గంటలకే యీ కోనేరు రస్తాను యెవరూ నడిచెవారు కారు. దయ్యాలు పల్లకీ మ్రోతలు మోసేవి. దారి దోపిడికాండ్రు - హంతకులు మద్యము సేవించి మరోన్మత్తతో వాటి నెచ్చెలి కాండ్రయి చిద్విలాసంగా విహరించేవారు.

ఆరోగ్యశాఖాధికారి

విజయనగర పురప్రముఖుల యిమలల నేటితో అంతరించినవి అన్నట్టుగా యేం బరంపురం నుంచో బదిలీ కాబడి వచ్చారు ఆరోగ్య శాఖాధికారిగ ఒక నాయుడుగారు. ఆతని నివాసగృహం ఆ కోనేటికి తూర్పుగా వుండేది. పవనుడు శర వేగముతో ఆ మహానుభావుని కుటుంబ

శ్రీ కె. యస్. యన్. రావునాయుడ

సహితంగా వీక్షిస్తూ వుంటే హాడివి పోయాడు నకిగాలపునాయుడు. ఆతని దృష్టిపథంలోకి కోనేరు అగపడింది. ఆ మరుసటి దినము నుంచే ఆరోగ్యశాఖోద్యోగులకు ఎడతెరపి లేని పనికలిగింది. మూల నున్న మోటారు పైపుబ్రిగేడు మూలుసుకొని కోనేటి జలాన్ని ప్రీల్చింది. వస్త్రాలు పడ్డాయి. కోనేరు బాగుపడింది. ఒకప్పుడు హృదయ బీభత్సమైన కోనేరు నేడు హృదయ రంజకమై - విద్యుద్దీపాలంకృతితో, నందనోద్యానవనమును మించు పుష్పోద్యానవనముతో - సాయంకాలము విహారమొనర్చు యువతీ యువకులతో కనుల పండువై లెలియుచున్నది.

మేస్టరుగారి రేడియో

ఈ కోనేరు నానుకొని చిన్నపూలతోట మధ్యను రహదారి వుండేది. యీ రహదారిని పురపాలక సంఘమువారు తోటలో కలిపివేసినవి యిరువైపుల రెండు రహదారి యిరుపక్కలు వుంచారు. కోనేరు చుట్టూ యిరువైపులచలు మధ్య తీగెలుఅల్లించారు. పూలతోట మధ్యభాగమున సిమ్మెంటు బెంచీలు గలవు. రాత్రి వేళ పూలతోటంతయు దేదీప్యమానముగ వెలయు నటుల విద్యుద్దీపిక చంద్రకాంతినైమరపించి వెలియుచున్నది. యిట్టు సుందర రమణీయక మనోహరప్రదేశమున పరోపకారపారీణులు. శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి బి. యే., యం. యల్. సి., గారు, పార్కులో నున్న విజయవాణీ రేడియోశాఖ నొకదాని బహిర్గత మొనర్చేరు. శ్రీ వీరభద్రస్వామిగారు చాలా కాలము విజయనగర ఆంగ్ల కళాశాల ఉపాధ్యాయులుగ నుండెడు చేత విద్యార్థులు వారిని మేస్టరుగారు అని పిలిచే పర్యాయపదమే నేడు పిన్నలకు పెద్దలకు వ్యవహారిక పదమై వారికి సార్థక నామమై రేడియోకు కూడా అదే పేరు వచ్చి వెలయుచున్నది.

[6 వ పేజీ చూడుడు]

దేవాదాయాలు—ధర్మాదాయాలు

కథలు - గాథలు

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

ఆచార్య పురుషమాన్యం

దేవాలయంలో ప్రధానార్చకుడి జీవనం నిమిత్తం యిచ్చిన యీనాము.

పరిచారికమాన్యం

దేవాలయం ప్రధానార్చకుడు గాక తక్కిన అర్చకులకునూ ఇంకా అక్కడ ఇతర విభాగాలనేవలుచేసేవారికిన్ని ఇచ్చే మాన్యం.

స్థానికం

ఒకదేవాలయంయొక్క ఆదాయాన్ని వసూలుచేసి దాని వ్యవహారాలన్నీ జాగ్రత్తగా జరిగించే అధికారులను స్థానికులనేవారు. వారికి జీవనం నిమిత్తం ఇచ్చిన మాన్యాలే స్థానిక మనేవారు.

అధ్యయనం

దేవాలయంలో వేదాధ్యయనం చెయ్యగలందులకు బ్రాహ్మణుల కిచ్చిన మాన్యము.

స్వస్తివాచకం

దేవాలయంలో స్వస్తివాచకం మొదలైన సేవల నిమిత్తం బ్రాహ్మల కిచ్చినయీనాము.

అధిర్వేది

దేవుడి వుత్సవాలలో బాణసంచా కాల్చగలందులకు ఇచ్చిన మాన్యం.

కామాటియీనాము

దేవాలయం మరమ్మతులు చేయగలందులకు యిటుకరాయి తాపీ పనివానికిచ్చే మాన్యం.

తంబళ

గ్రామదేవత ఆరాధనకూ కావలసిన పువ్వులు పత్రి మొదలైన వితెచ్చియిచ్చే వారికిచ్చినది.

పంబల

గ్రామదేవత కొలుపులలోను ఉత్సవాలలోను డప్పులను వాయించే వారి కిచ్చబడినది.

కరక

గ్రామదేవత సన్నిధిలో తలమీద నీటి కుంభము గాని నిప్పుల (కుంప) గరగనుగాని పెట్టుకొని నృత్యంచేసేవారికిచ్చిన మాన్యం.

సిడి

గ్రామదేవత కొలుపులలోను జాతరలలోను మొక్కుబట్లు చెల్లించే పద్ధతులలో గాలపు సిడి యొకటి నడుముకు గాలము గూర్చుకొని సిడిత్రాడుపెక్కి గిరగిరతిరిగే సిడి చాలా కష్టమైన మ్రొక్కుబడి. జాతరలలో ఇలాంటి సిడి తిరిగి రక్తం ధారపోసే వాళ్లకిచ్చే మాన్యానికే సిడిమాన్యం సిద్ధమాన్యం అంటారు.

పుష్పాలా

మొసరు పండుగలలో నుపయోగించే నేర్లు మొదలైన సామానులనుంచే ఇంటిని ఏర్పాటు చేయగలందుల కిచ్చిన మాన్యం. ఇలాగే మహమ్మదీయుల మకీదులకు సంబంధించిన మాన్యాలు చాలావున్నవి.

ప్రజల క్షేమలాభాల కోసం ఏర్పడినవి.

"నెత్తురుకట్టు" మాన్యం

యుద్ధాలు వచ్చినప్పుడుగాని పిండారీలు మొదలైన దోపిడిగాండ్రువచ్చి గ్రామంమీద పడినప్పుడుగాని గ్రామరక్షణకోసం పోరాడి ప్రాణముల గోల్పోయిన వీరుల కుటుంబాలకిచ్చే మాన్యం. ఇలాగే దేశరక్షణకోసం ప్రాణాలర్పించి వీరస్వర్గంపొందినవారి కుటుంబాలకుకూడా నెత్తురుకట్టు మాన్యాలిచ్చేవారు.

'ధర్మాసనం'

పూర్వం గ్రామాలలో వచ్చే తగవులను పరిష్కరించగలందులకు ఏర్పాటు చేయబడే ధర్మసభలందు ఆసీనులై న్యాయం చెప్పే ధర్మశాస్త్రజ్ఞుల కిచ్చేమాన్యం. దీనిని సాధారణంగా బ్రాహ్మణుల కిచ్చేవారు.

చౌదరియీనాము

ఒకవృత్తిలోగాని వ్యాపారములోగాని పనిచేసే వారిలోగాని వచ్చే వివాదాలను కులతగాదాలను శీఘ్రముఖంగా పరిష్కరించగలందులకు ఒక గ్రామపెత్తన దారుడికిచ్చే యీనాముకే చౌదరిమాన్యం అనేవారు. ఒకపరగణాలోనుంచి రాజుకు చెల్లవలసిన శిస్తులమొత్తాన్ని వసూలు చేయగలందులకు గాను ఒకగ్రామపెత్తనదారుడికి చౌదరి అనే హోదానిచ్చి అతని జీవనంకోసం ఒకమాన్యం యిచ్చేవారు. సాధారణంగా ఈచౌదరిగారే పైనచెప్పిన కులకట్టు తగాదాలు వ్యాపార తగాదాలు పరిష్కరించేవారు.

బళ్లారిజిల్లాలో లింగధారులలో వచ్చేతగాదాలను పరిష్కరించే కులపెద్దకు "పట్నాశెట్టి" యనేవారు అతని కిచ్చిన మాన్యానికి పట్నాశెట్టి యీనాము అనేవారు.

గణాచారిమాన్యం

ఒకకులంలో ఏదైనా అక్రమంగాని అన్యాయంగాని జరిగినప్పుడు దానినిగురించి చౌదరిగారికి చెప్పి ఆతగాదాను పరిష్కరించడానికి ఆకులంవాళ్లు నందరినీ ఒకసభలో సమావేశపరిచే నాకరునే గణాచారి అనేవారు. అతడిజీవనం నిమిత్తం యిచ్చేమాన్యానికే గణాచారి యీనాం అని పేరు.

గ్రామక్షేమలాభాలకు సంబంధించినవి.

ఎల్లి

గ్రామసరిహద్దులను గురించిగాని పొలాలను గురించిగాని తగాదాలు వచ్చినప్పుడు అవివాదాలను తీర్చడానికి తెజిబట్టకట్టుకొని మెడలో పువ్వులదండనో వేపాకులమాలనో వేసుకొని నెత్తిమీద నిప్పుకుండగరగను పెట్టుకొని సరిహద్దు ఇది అని తొక్కి చూపించేవారికిచ్చే మాన్యం.

అంజాలవృత్తి

అనగా గ్రామసముదాయంయొక్క ఉపయోగంకోసం పనులు చెయ్యగలందులకు

(6-వ పేజీ చూడుడు)

ఊసులాట

విజయనగరం నాణెములు

ఈదేశమున [విజయనగరంలో] మూడు విధముల బంగారుటంకములు రాగికలిపి ముద్రింపబడుచున్నవి. వానిలో మొదటిది వరహా. 'వరహా'లో సగము విలువగల నాణెమునకు 'ప్రతాప'మని పేరు. మూడవనాణెమునకు పేరు, 'పణము.' వరహాకు ఇరువది పణములు. ప్రతాపమునకు పదిపణముల నిస్తారు. పణమున కారు 'తరము'లను వెండినాణెములు వచ్చును. 'తరము'నకు మూడు 'జత'లను వెండి నాణెములు వచ్చును.

—అబ్దుల్ రజాక్.

మతకలహం

ఏమతంకోసం ఆమతస్థులు పోరాడటం వల్ల మనదేశపరిస్థితి ఏమాత్రమూ చక్కబడదని చుండుగ మనం గ్రహించాలి. మామతం గొప్పదంటే మామతం గొప్పదె అనుకొని పగటికలలు కనేవారు యథార్థపరిస్థితులను తెలిసికొనలేనివారు. ఇందుచేత మన అసహాయస్థితిని ప్రకటించుకొనటను, మనవిరోధులకు లోబడటము తప్పమరొక ప్రయోజనం వుండబోదు.

—ఉమ్రే అలీషా.

సాహిత్యానికి విషయం

శంకరుడుగాని రామానుజుడుగాని సంపాయించిన జ్ఞానభాండారం సాహిత్యానికి విషయంకాదు. వారి అనుభూతిమయమైన జీవనమే సాహిత్యానికి విషయం. వీరి ఖండనమండనాలూ సిద్ధాంతాలూ జ్ఞానసాహిత్యానికి విషయం కాని వారి అనుభూతిమయమైన జీవనమే ప్రకృతి [కవిత్వ]సాహిత్యానికి విషయం. శంకరుడు కాశీలో చండాలుణ్ణి ఎదురు కొన్నప్పుడు తన్మయమైన అప్పటి అతని జీవనమే 'చండాలోస్తు సతుద్విజోస్తు గురు రిత్యేషమనీషానుమ' అని కవితా రాజ్యంలోకి వచ్చింది. అలాగే దుర్కృష్ణ కరణే. గురువుగారు రామానుజాచార్యుల వారికి అనధికారులకు ఉపదేశం చేయద్దు; చేశావా నరకంలో పడతావు'అని ఆదేశం చేశారు. ఆపుకోలేక రామానుజులు దాపోదరం అనే గోపురం ఎక్కి ఆమంత్రం అందఱకూ చాటారు. గురువుగారు కోపించి— 'ఏమిటోయ్! ఇల్లాచేశావు?' అని అన్నారు. అంటే "నేనొక్కణ్ణే నరకంలో పడకుంటటం మేలా? భక్తులంతా మోక్షం పొందటం మేలా? అని ఆలోచించి మీరే ఉపదేశిస్తున్నట్లు తలంచి నేను ఇల్లాచాటాను' అని అన్నారుట! ఇదిన్నీ సాహిత్యానికి విషయమయింది. ఈలాగే ధమ్మపిటకం పైబిలుమొదలైనవి జ్ఞానసాహిత్యంలోనూ, బుద్ధుడు ఏరు పిరిజీవితాలు రససాహిత్యంలోనూ అంతర్భాగాలై ఆస్వాదింపబడుతూ ఉన్నవి.

వేలూరి శివరామశాస్త్రి.

నటీమణులవలె మీశరీరసౌందర్యమును కాపాడుకొనుడు!

లక్సా దేశాయ్

"నేను అనేక సంవత్సరములనుండి అనుసరించునట్టి సౌందర్య చికిత్స బహు సులభమైనదని" లీలా చెప్పుతూవుంటుంది. అది లక్సు టాయిలెట్ సబ్బును సరియైన విధంగా వుపయోగించుటమే. ఈ సున్నితమైన సబ్బుయొక్క చురుకైన నురుగుతో శరీరమును రుద్దుకొని శుభ్రముగా కడుగుకొనిన యెడల చర్మము మృదువుగాను, నిర్మలముగాను వుండి మంచి సువాసన నిచ్చును.

లక్సు టాయిలెట్ సబ్బు

LTS. 128-111-40 TL LEVER BROTHERS (INDIA) LIMITED

గర్భాశయ బలప్రవర్ధ ఔషధము

సుందరిసతి (రిజిస్టర్డు)

స్త్రీల సమస్త వ్యాధుల కిది దివ్యౌషధము. ఋతుదోషములు, ఋతుసమయమునబాధ, నడుమునొప్పి, పొత్తికడుపునొప్పి, కణతలనొప్పి, ఋతుస్రావమున అనారోగ్యకరమగు రంగు, మైల ఎక్కువగా యగుట మున్నగునవన్నియు సుందరిసతి సేవించిన నిర్మూలమగును. సీసా ఖరీదు రు. 1-4-0. 3 సీసాల ఖరీదు రు. 3-6-0. కెమిస్టులందరివద్ద దొరుకును

మదరాసులో దాదా అండ్ కంపెనీ,
అప్పా అండ్ కంపెనీలలో దొరుకును.

DAVE CHEMICAL WORKS, Kalbadevi, BOMBAY 2



సరియగు మార్గముగా
పండ్లను తోముకొనుటకు
యేమీ ఖర్చు లేదు!

పండ్లు తోముకొనుటకు సరియగు మార్గము.

కూడదు: పండ్ల సందులలో యుండు మలిన పదార్థమును బాగుగా శుభ్రముచేయని యెడల క్షేమకరము కాదు. ఈ పదార్థము అపాయమైన క్రిములను వ్యాపింప చేయును.

మంచిది: అందమైన పెస్టెలో యుండు క్రిమి నాశన గిబ్స్ డెంటిఫ్రిస్ పరిశుభ్రమైనది. అది క్రిములవలన గలుగు అపాయము నుండి కాపాడి పండ్లను తెల్లగాను నోటిని ఆరోగ్యవంతముగాను చేయును.

500 సార్లు పండ్లు తోముటకు తగిన గిబ్స్ డెంటిఫ్రిస్ అందమైన పెస్టెలో అమ్మబడు చున్నది. ఇట్టి అద్భుతమైన క్రిమి నాశన శక్తిగల గిబ్స్ డెంటిఫ్రిస్ పత్రదినము ఉపయోగించుటకు నెలకు ఒక అణా మాత్రమే ఖర్చగును!

Gibbs Dentifrice

D. & W. GIBBS LTD., LONDON, ENGLAND

హెచ్చరిక! హెచ్చరిక!!

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగా, మాయొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిబోట్లయందును మా ఏజంట్లరల్ల అమ్మబడుచున్నవి. ఈప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరులు మందులను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు. అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకీజీపైనను, బుడ్డపైనను పైన కనుబరచిన "ధన్వంతరి"మార్కు" ముద్రను, యందుంటు చూచిన ఎంతమాత్రము మోసముతప్పుండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిబోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్సు

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 1-8, నెలియుప్పనాయకన్ వీధి, పి.టి

బయో-టోన

మీబిడ్డల ఆరోగ్యమునకు

దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముకపుష్టినిని, ఆరోగ్యకరమైన దేహవార్ధక్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాఖర్చు అదనము. జోడవవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.

ROY & COMPANY.,
Princess Street, Bombay 2.

క్రిప్స్ ప్రతిపాదనలు-గాంధిగారి రాజీసూచనలు

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు

బ్రిటిషు పార్లమెంటులో హిందూదేశ మంత్రి ఎమరీగారును వారి సహాయ మంత్రి ముస్సన్నరుప్రభువుగారును మహాత్మాగాంధిగారు గావించిన రాజీసూచనలను నిరాకరించి తాము క్రిప్స్ ప్రతిపాదనలవిూదనే నిలచియున్నామని ప్రకటించినారు. మహాత్మాగాంధిగారు తమ రాజీసూచనలకును క్రిప్స్ ప్రతిపాదనలకును ఎట్టి సంబంధము లేదనిన్ని క్రిప్స్ ప్రతిపాదనలు యుద్ధకాలమున భారతీయుల కెట్టి స్వతంత్రత నిచ్చుట లేదనిన్ని యుద్ధము ముగిసిన పిమ్మట ఏర్పరచదలచిన రాజ్యాంగవిధానమునకు మాత్రమే సంబంధించిన వనిన్ని అప్పుడేర్పరచెడి రాజ్యాంగ విధానప్రకారముకూడ భారతవర్షము యొక్క ఐక్యతకు విచ్ఛిన్నముచేసి దేశమును ముక్కలుముక్కలుగ గావించెడివనిన్ని పత్రికా విలేఖరులతో చెప్పియున్నారు. రాజాజీగారు కొంత కాలము క్రిందట గాంధీగారు జైలులోనున్న కాలములో క్రిప్స్ ప్రతిపాదనలను అందరును అంగీకరించవలసినదని కోరుచు నొక ప్రకటనను గావించినారు. ఒక్క కమ్యూనిస్టు పార్టీవారుతప్ప మరి యే యితరపార్టీ వారును అందు కంగీకరించియుండలేదు. ఇపుడు మరల వాగ్వాలో జరిగిన బహిరంగ సభలో రాజాజీగారు క్రిప్స్ ప్రతిపాదనలను కాంగ్రెసు వర్కింగు కమిటీవారు రెండు సంవత్సరముల క్రిందటనే అంగీకరించి యుండవలసినదనిన్ని అటుల అంగీకరించక పోవుటవలన దేశమునకు గొప్ప విపత్తు వాటిల్లినదనియు చెప్పియున్నారు. ఇందువలననే రాజకీయ విషయములలో తనకును రాజాజీగారికిని ఇంకను ఉత్తరధ్రువమునకును దక్షిణధ్రువమునకును ఉన్నంతదూరమున్నదని మహాత్ములవారు చెప్పియున్నారు.

గాంధిగారు క్రిప్స్ ప్రతిపాదనలనుగూర్చి మరల మనము జ్ఞాపకము తెచ్చుకొని చర్చించుట అవసరము.

అప్పటికి పార్లమెంటుయొక్క కామన్సు సభకు నాయకుడుగానున్న సర్ స్టాఫర్డు క్రిప్సుగారిని కొన్ని ప్రతిపాదనలతో బ్రిటిషు ప్రభుత్వమువారు హిందూదేశమునకుపంపిరి. ఆయన 1942 వ సంవత్సరము మార్చినెల 23 వ తేదీన ఢిల్లీనగరమున దిగెను. రెండుదినములు రాజప్రతినిధిలిన్ లిత్గోప్రభువుగారి గృహమున నివసించి రాజప్రతినిధిగారితోను అప్పటికే సమావేశపర్చబడిన అన్నిరాష్ట్రముల గవర్నరులతోను సంప్రదించి 25 వ తేదీన తన ప్రత్యేకవిడిదిలో బసచేసెను. ఆ దినమునుండియు హిందూదేశములోని వివిధ రాజకీయపార్టీల నాయకులతోడను మాటలాడెను. ఎక్కువకాలము కాంగ్రెసుతో రాజీకుదుర్చుటకు యత్నించెను. కాంగ్రెసు పక్షమున కాంగ్రెసు అధ్యక్షులను మౌలానా అబుల్ కలాం ఆజాదుగారును వారికి సహాయులుగానున్న పండిత జవహర్‌లాలు నెహ్రూగారును క్రిప్సుగారితో ఏప్రిలుసెల 10 వ తేదీవరకును రాయబారములు జరిపి రాజీకుదరక విఫలులై వచ్చిరి. ఆదినమున క్రిప్స్ ప్రతిపాదనలను తిరస్కరించుచు కాంగ్రెసువర్కింగుకమిటీ తీర్మానించిపంపెను. యుద్ధము ముగియగనే హిందూదేశమునకు డొమినియనుస్టేటసును కలుగచేయదలచిన మొకరాజ్యాంగపద్ధతిని ఆయన తీసుకొనివచ్చెను. అందులో కనడా, ఆస్ట్రేలియా లవంటిడొమినియనుస్టేటసునే భరతవర్షమున కివ్వదలచినటున్నది. దానిప్రకారము కనడా, ఆస్ట్రేలియా, ఐరిషుఫ్రీస్టేటు లకువలెనే భారతీయ యూనియను అను భారతీయ ఫెడరేషన్‌కుకూడ ఎప్పుడుపడితే అప్పుడు ఇంగ్లాండునుండి విడిపోవుటకు స్వయంనిర్ణయహక్కు పెట్టుమినిస్టరుచట్టము క్రింద కలుగచేయబడుచున్నది. డొమినియన్ స్టేటసుతో ఇంగ్లాండుతో కలిసియుండుట కిష్టములేకపోయినచో భారతీయ యూనియను తన పార్లమెంటులో తీర్మానముచేసికొని శాంతముగా విడిపోయి సంపూర్ణస్వతంత్రము ననుభవించవచ్చును. సర్ స్టాఫర్డు క్రిప్సు తెచ్చిన రాజ్యాంగవిధానములో నుండెడి మంచిభాగము. కాని దానిలో చెడు భాగముకూడ నున్నది. అది చాల అపాయకరమైనది. భరతవర్షమును ఒకజాతికాకటి సంబంధములేని ముక్కలుగా చీల్చి వాటిలో కొన్నిటినైనను తమక్రిందశాశ్వతముగా పెట్టుకొని ఆంగ్లేయప్రభుత్వంవారు తమ అధికారమును సాగించదలచినటుల ఆభాగములో కనపడుచున్నది. దానినిబట్టియే క్రిప్స్ ప్రతిపాదనను హరిజనులు, సిక్కులు, మోమినులు, హిందూమహాసభవారు తిరస్కరించుచున్నటుల క్రిప్సుగారికి నివేదికలను సమర్పించినారు. అంతేగాక క్రిప్సు ప్రతిపాదనలలోని ప్రధానలోపము యుద్ధకాలములో వెంటనే భరతవర్షమున కెట్టి స్వరాజ్యహక్కులు ఇచ్చెదమని చెప్పియుండలేదు. ఒకసారిమాత్రమే మహాత్మాగాంధిగారు క్రిప్సుగారిని ఢిల్లీలో కలసి మాట్లాడినారు. ఆప్రతిపాదనలు విన్నారు. అవి నిజముగా భరతవర్షమునకు స్వతంత్రము నిచ్చునవికావని గ్రహించినారు. వెంటనే సేవాగ్రామమునకు వచ్చివేసినారు. కాని కాంగ్రెసు కమిటీవారుమాత్రము యుద్ధానంతరపు రాజ్యాంగపద్ధతి చాల లోపభూయిష్టమని తెలిసియు, యుద్ధకాలములో వెంటనే నిజమైన జాతీయప్రభుత్వమును బ్రిటిషుప్రభుత్వమువారిచ్చేటట్లయితే దానిని స్వీకరించి, మిత్రమండలిపక్షమున యుద్ధములోకి దిగి జపానుతో పోరాడి హిందూదేశమును కాపాడుకొనుటకై యుద్ధోన్ముఖులయి, అందుకొరకు క్రిప్సుగారితో రాయబారములు దీర్ఘముగా సాగించినారు. కాంగ్రెసు అధ్యక్షులైన మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు శలవిచ్చినట్లు "వెంటనే యుద్ధశాఖతోకూడ అన్ని శాఖలును భారతీయప్రతినిధులకు సంక్రమించి స్వాధీనపడి, దేశపరిపాలనాబాధ్యతనేగాక దేశరక్షణబాధ్యతనుకూడ ఒకసారి భారతీయ జాతీయప్రభుత్వము పూర్తిగ వహించి, జపానుయొక్క దండయాత్రనుండి స్వయంసహాయముచేతను అఖండదేశాభిమాన ప్రబోధముచేతను త్యాగములచేతను తన్నుతాను కాపాడుకొనిన దేశముపై యుద్ధానంతరము తమ చిత్తమువచ్చినట్లు విధించి పెత్తనము వహించుటకే విదేశప్రభుత్వమునకును సాహసమగును. అట్లదానిని అఖండభరతవర్షము సహించదు. తేలికగా ప్రతిఘటించగలదు. అంతేగాక నిజమైన స్వతంత్రములు జాతీయప్రభుత్వ మేర్పరుచుటలోనే హిందూముస్లిం సఖ్యతకాశ్వతముగా ఏర్పడగలదు. ప్రభువులుకూడ జాతీయప్రభుత్వమునకు లొంగియుండకతప్పదు" అని కాంగ్రెసునాయకులు తలచి దీర్ఘమైన రాజీరాయబారములు క్రిప్సుగారితో యుద్ధకాలములో ఏర్పడే జాతీయప్రభుత్వమునుగూర్చి ఏప్రిలు 10 వ తేదీవరకును జరిపినారు. క్రిప్సుగారు కూడ ప్రథమములో జాతీయప్రభుత్వస్థాపన కనుకూలముగానే మాట్లాడినారు. కాని ఆయన వైసరాయనుండి రాజప్రతినిధిలిన్‌లిత్గోప్రభువు ఎమరీ చర్చిలుగార్లు బాగుగా లాగి కాంగ్రెసువారి కోరికలను ఆయనచేత అంగీకరించనివ్వలేదని నమ్మబడుచున్నది. ఒక సమయములో అమెరికా అధ్యక్షుని ప్రతినిధియైన లాయి జాన్సన్ గారుకూడ కాంగ్రెసుపక్షమున జోక్యము కలుగజేసికొనిరి. తుదకు జాతీయప్రభుత్వ విషయములో కాంగ్రెసువారు లిన్‌లిత్గోప్రభువుతో మాట్లాడుకోవలసినదే గాని తాము సమియు చేయజాలనని క్రిప్సుగారు నిస్సహాయతను ప్రకటించినారు. అది జపాను ప్రభుత్వము మలయాసింగపూర్లను బర్మాను ఆక్రమించినసమయము. హిందూదేశము మీద వచ్చిపడునని అందరును భయపడుచున్న సమయము. యుద్ధకాలమున యావత్తు ప్రభుత్వముయొక్కయు యుద్ధముయొక్కయు బాధ్యతనువహించెడి జాతీయప్రభుత్వముండినచో జపానునుండి దేశరక్షణము జయప్రదముగ నెరవేర్పుటకు సులభమగునని కాంగ్రెసునాయకులు తలచి రాజీకై పూర్తిగా ప్రయత్నించిరి. కాని కుదరలేదు. క్రిప్సుగారి ప్రకారము (1) యుద్ధవ్యవహారమంతా అనగా హిందూదేశరక్షణశాఖ యావస్తుయు ప్రపంచరక్షణలో భాగముగ ఇంగ్లాండు ప్రభుత్వముయొక్క చేతులోనుండును (2) హిందూదేశములోని గవర్నరుజనరలుగారి ఎక్జిక్యూటివ్ కౌన్సిలులో పూర్తిగ భారతీయులనే నియమింతురు. దేశరక్షణశాఖగాక మిగిలిన పరిపాలనాశాఖలన్నియు గవర్నరుజనరలుయొక్క ప్రభుత్వముక్రింద నుండును. (3) ఎక్జిక్యూటివ్ కౌన్సిలులో కాంగ్రెసునాయకులుపదవులను స్వీకరించి ప్రభుత్వముతో సహకారము చేయవలెను. (4) ఎక్జిక్యూటివ్ కౌన్సిలు ఇప్పటివలెనే గవర్నరుజనరల్‌కును ఇండియామంత్రికిని బాధ్యతవహించి పనిచేయవలెను. (5) ఇటుల ఇప్పటి సహాయనిరాకరణము వదలి కాంగ్రెసు మొదలగు అన్ని పార్టీలును యుద్ధములో తోడ్పడునట్లయిన యుద్ధానంతరము

[6 వ పేజీ చూడుడు]

భారత చేనేతపరిశ్రమ భవిష్యత్తు

శ్రీ ఎం. పి. గాంధి

(ఇండియన్ ఫైనాన్సునుంచి)

సర్వసామాన్యంగా చేనూలుగుడ్డ నేతరంగు బట్టలనేయడంలో పేరెక్కింది. ఇందుకు రెండు కారణాలు: కొద్దిపాటి పాడు గుగలపడుటను ఎక్కువ ఖర్చు లేకుండా చేతితో తయారుచేయవచ్చు పరటే, రెండోది పేకలో ఎన్నిరంగులనైనా వేయవచ్చు. అందువల్ల వృధాపోయేది చాలాతక్కువుంది; కనిష్టప్రమాణంలో వృధా అవుతుంది. ఇటువంటి బట్టలకు గిరాకీ తక్కువకాబట్టి మిల్లులకు లాభదాయకాలుకావు. కావున ఈక్రిందిరకాలబట్టలు నేయడం ఈపరిశ్రమకు లాభకరం.

(1) అతిసూక్ష్మమైన 20 నంబరుకు మించి సన్నూలుతో గుడ్డలు నేయడం. (2) వెండి బంగారు జలతారు కలగలుపునేత, (3) అంచుల్లో అగ్రభాగాలలో మంచిపని తనంగలనేత (4) భిన్నభిన్న వ్యక్తుల రుచులకు సరిపోయేలాగ రకరకాల ప్రశస్తమైన నమూనాలనేత, (5) జంపఖానాలూ, నవార్లూ మొదలగు మంతకగుడ్డలనేత. ఈమంతకగుడ్డల కుపయోగపడే నూలులో మిల్లులలోనేయడానికి పనికివచ్చేటంత బిగువుతనంవుండదు.

కాని ఈచేనుగ్గపునేతబట్టల్లో లోపాలే మీ వుండవని చెప్పడానికి వీలులేదు.

(1) దారమంతా వకేరీతిగా వుండదు. కొంతదూరంలోవూ మరికొంతదూరం సన్నం; హెచ్చుతగ్గులుగా వుంటుంది. (2) నిడివిలో ఎక్కువ తక్కువలు (3) రసనా నిర్మాణంలోపమూ.

చేనేతబట్టలరకాలలో వేరొకప్రకారమగు విభజన

ప్రస్తుతం ఈమగ్గాలమీద నేయబడేవి:

(1) స్త్రీల కుపయోగపడేవి ఇండియాలో నుపయోగింపబడే వస్త్రాలిన్నింటిలో అతిరమణీయములని ప్రసిద్ధి కెక్కినచీరలు; ఉత్తరఇండియాస్త్రీ లుపయోగించే లంగా గుడ్డలు; పంబాలు, సింధుదేశాల్లోని ముస్లిం స్త్రీ లుపయోగించే లాగుగుడ్డలు, దక్కను, కర్ణాటకదేశాల్లో స్త్రీలు తొడుక్కునే బ్లవుజులవంటి రవికెగుడ్డలూ, (2) పురుషులు ధరించే ధోవతులు, లుంగీలు, ఉత్తరీయాలు అంగవస్త్రాలు, తలగుడ్డలు, చొక్కాగుడ్డలు కోటుగుడ్డలూ (3) గృహోపయుక్తములైన తువాళ్లూ, జంపఖానాలు, తెరగుడ్డలు, దోమతెరలు, (4) స్త్రీపురుషులందరకూ సమానంగా పనికి వచ్చే లాంగుక్లాతులూ ఉపకేనేతమగ్గాల మీద తయారయ్యేబట్టలరకాలు.

బొంబాయి, మద్రాసు, బెంగాల్, సీ. పీ. లలో ప్రధానోత్పత్తి చీరలనీ, యూ. పీ. పంజాబ్లలో ముఖ్యోత్పత్తిముతక ఖద్దరనీ దృష్టియందుంచుకోవాలి. బొంబాయి రాజధానిలో ఉత్పత్తి అయ్యే యావస్తు గుడ్డ మొత్తంలో నూరింటి 95 పాళ్లు చీరలు; అటువంటివే మద్రాసులో 44% సీ. పీ. లో 75% బెంగాలులో 40% యూ. పీ. ఉత్పత్తి అయ్యేముతక ఖద్దరు 65% పంజాబులో 43%.

చేతిమగ్గపు నేతబట్టలస్థానాన్ని మిల్లులు క్రమంగాయా !—

ఈ ప్రశ్నకు జవాబివ్వడం చాలాకష్టం. పూర్వోత్పత్తికమిటీ వారిందులో బాగా లోతుకు దిగి పరిశీలించి కనిపెట్టి నెల్లడించిన సంగతులివీ: 1901-2 మొదలు 1936-37 వరకూగల పంచ్యకాలంలో మిల్లుల ఉత్పత్తి 706 పరసెంట్లు అభివృద్ధికాగా చేనేత గుడ్డల ఉత్పత్తి 53 పరసెంట్లు మాత్రమే. 1901-2 లో ఉత్పత్తి అయిన మిల్లు గుడ్డ 389 లక్షల గజాలు; 1936-37 లో 3,220 లక్షల గజాలు. 1901-2 లో చేనేతగుడ్డ 827 లక్షల గజాలు. 1936-37 లో 1265 లక్షల గజాలు: ఈలెక్కలలో పెనుములవంటి హెచ్చుతగ్గులుంటే ఉండవచ్చునూ, దినుమతిగుడ్డలూ, మిల్లుగుడ్డలూ, చేనేతగుడ్డలూ - ఈమూడు రకాల అమ్మకపు పరసెంటేజీని అనగా నూటికి ఎన్నివంతుల చొప్పున ఈ మూడు రకాల గుడ్డలూ అమ్ముడుపోయినవో పరిశీలించిచూసినయెడల చేనేత గుడ్డలు సయితమూ ఆకాలంలో పరస్పరమైన పెరసెంటేజిని కలిగి వుండినట్లే స్పష్టమవుతుంది. ఉదాహరణానికి 1014-18 నాటి పెనుకటి మహాయుద్ధంలో చేనేతగుడ్డలవంతు చాలా భాగం పడిపోయింది. కాని అటు తరువాత అభివృద్ధి కావడాని కారంభమై కాలు నిలుపుకొన గలిగింది. కాని ఇందుకు భిన్నంగా మిల్లుగుడ్డ పెనుకటి దశకానికి పూర్వాపరసమయములందు అభివృద్ధినందినదనంతరంపడిపోయింది. దినుమతుల తగ్గుదల నిరంతరమూ ఉంటూవచ్చింది కాబట్టి దినుమతిగుడ్డల స్థానమాక్రమంచామని మిల్లు యజమానులవడం సుసంగతే మే.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు — రిజిస్టర్డు

నెం. 61228 రు — నెం. 61228 రు

కమ్మల్ పైజు కమలం 1-కి రు. 2-8-0 — జేపరిపైజు కమలం 1-కి రు. 1-12-0

కమ్మల్ పైజు రాయల్ స్టార్ వజ్రములు జేపరిపైజు కమలం 1-కి రు. 2-4 — కమలం 1-కి రు. 1-2

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

నేడు శిక్షణ పొందిన వారు

యుద్ధానంతరం గొప్ప నిపుణులౌతారు

రాయల్ ఇండియన్ నేవీలో కమ్యూనికేషన్సు శాఖలో పనిచేయడానికి దృఢకాయులు, విద్యావంతులు అగు యువకులు కావాలి. తరిఫీదు పూర్తికాగానే, వారు నిపుణులగు టెలిగ్రాఫిస్టులు, సిగ్నల్‌మెన్ ఔతారు. వారి బాధ్యతలు హెచ్చినకొద్దీ, వారి జీతంకూడా హెచ్చుతుంది. వారు ప్రస్తుతం అద్భుతంగా తరిఫీదౌతారు కాబట్టి, వారికి శాంతికాలంలో బాధ్యతగల ఉద్యోగాలు నిర్వహించడానికి అర్హత కలుగుతుంది.

జీతం:—సాధారణ సిగ్నల్‌మెన్‌కు, టెలిగ్రాఫిస్టులకు ప్రారంభవేతనం నెలకు రు. 60/- నుండి క్రమేణా రు. 110/-వరకు హెచ్చుతుంది.

వయఃపరిమితి:—17½ మొదలు 26 సంవత్సరాల మధ్యవయసు వుండాలి

విద్య:—మెట్రిక్యులేషన్, లేక తత్తుల్యమైన పరీక్షలు, మంచి దస్తూరీ, బాగా ఇంగ్లీషు వ్రాయగలిగి వుండడం ముఖ్యం.

అభివృద్ధికి అవకాశాలు:—సామర్థ్యం, సత్ప్రవర్తన, నాయకత్వ శక్తిని బట్టి హెచ్చు జీతంతో పై పదవులలోనికి ప్రమోషన్ పొందవచ్చును. వారంట్ రాంకులలోనికి ప్రమోషనై, తదనుగుణంగా నెలకు రు. 800/- మొదలు రు. 460/- వరకు జీతం సంపాదించే అవకాశం కూడా వుంటుంది.

అలవెన్సులు:—మంచి జీతంతోపాటు సిగ్నల్‌మెన్‌కు, టెలిగ్రాఫిస్టులకు ఈ కిందివికూడా లభిస్తాయి: ఉచితంగా దుస్తులు, ఆహారం, వసతి, వైద్యసౌకర్యాలు... డెఫర్డు వేతనం...సత్ప్రవర్తన వేతనం...ఆదనపు న్యూనతీ అలవెన్సు... బేటా...ఎక్స్ పాట్రియేషన్ అలవెన్సు...అదనపు అలవెన్సులు - ప్రత్యేక పరిజ్ఞానాన్నిబట్టి...ఉచిత ప్రయాణ సౌకర్యాలతో సెలవు.

పింఛనులు:—అంగవైకల్య పింఛను, కుటుంబీక పింఛను, కుటుంబాలకు విరళాలు, మొదలైన సదుపాయాలుపొందడానికి ఆర్. ఐ. ఎన్. లో చేరగానే హక్కులగునుంది. 15 సంవత్సరాలు ఉద్యోగం చేసినవారికి సర్వీసు పింఛనులు లభిస్తాయి.

మదరాసు:—పుదుపేట లైన్సు, హంటర్‌రోడ్డు.

బెజవాడ:—బందరురోడ్డు.

విశాఖపట్టణం:—ఆంధ్ర యింజనీరింగ్ వర్కున్ బిల్డింగ్సు,

A. A. A. 705. విశాఖపట్టణము (వాల్తేరు ఆర్. ఎస్.)

ఆర్.ఐ.ఎన్

భారతనౌకాబలం

జంత్రగాత్రైకళగాన విశిష్టత్వము

వాగ్గేయకారరత్న శ్రీ హరినాగభూషణం

ఇక గాత్రగాయకుడ జెట్టి లక్షణములు గలవాడగు నుండదగునో ఆగ్రంథముల నిర్వచించుచున్నది.

శ్లో. హృద్యశబ్దస్వశారీరః-గృహమోక్ష విచక్షణః, రాగరాగాంగభాషాంగ - క్రియాంగోపాంగకోవిదః. ప్రబంధగాన నిష్ణాతః-వివిధాలప్తితత్త్వవిత్ సర్వస్థానోచ్చగమకే - వ్యవనాయాసలగ్నతః అయత్నకంఠస్థాలజ్ఞః - సావధానోజితశ్రమః శుద్ధచ్ఛాయాలగాభిజ్ఞః-సర్వకాలవిశేషవిత్ అపారస్థాయసంచారః - సర్వదోషవివర్జితః క్రియాపరోజక్వలయః-సుఘటో ధారణాన్వితః మృచ్ఛన్నిర్జవనోవాహి - రహఃకృగృజనోద్భురః సుసంప్రదాయోగేతజ్ఞః- గేయతేగాయవాగ్రణీః, సుజైః కతిపయైర్గీతవాన్ - నిర్దోషోమధ్యమోమతః, మహామహేశ్వరేణోక్తః-సదోషోగాయవాధమః.

ఆనెడివచనములచే గాత్రగాయకలక్షణములు లెక్కించి వారిలోన నుత్తమమధ్యమాధము లెట్టివో వివేకించినది ఈశ్లోకములలోని వాక్యములు చాలకాలకు సుబోధములే-'సుగన్నిర్జీవనో' ఇత్యాది వాక్యము మాత్రము విశదీకరింపదగును-'జీవన'మనగా నత్యంతవేగ ప్రసారముతో గమకము లాదిగించిపాడుట. 'రహ' మనగ్రోతృమనోహరముగ పాడుట-'భజన' మనగా రాగభావస్ఫూర్తితో పాడుట-ఇవి ముఖ్యలక్షణములు. ఈలక్షణములే వీణావేణు వాయులీనాది వాద్యకులందతి దేశము వేసికొని వారిలోని న్యూనాధిక్యంబుల నిర్ణయించు కోదగునని యర్థాన్వర్థిని వెడిని.

ఈపైవివేచనమునుబట్టి గాయకుడును వాద్యకుడును ప్రత్యేకముగా నుట్టి లక్షణములు గలవాడగు నుండదగునో గ్రహింపదయి డిని. మఱియు వాగ్గేయకారుండైన వెట్టిదో తెలియనగుచున్నది. గాయకత్వము వాద్యకర్తృత్వము ఈ రెండిటి యొకనియందును సమర్థంబులను పుడు ఆట్టిగాయకుడగు వాగ్గేయకార ఏవ్రశ్నకుండనియు ఈతడు అందలి లోన మిన్నయనియు నర్థాత్సిద్ధిచెడిని ఇటులనుటంజేసి గీతవాద్యము లొకనియందే సమర్థములనుట శాస్త్రసమ్మతమే యనియు దానంజేసి గీతవాద్యత్రైకళ గానము ప్రశస్యతరమనియు దేటతెల్లమగుచున్నది

శాస్త్రమిట్టివనిన శిష్టాచారమెట్టిదో గమనింతుముగాక. ప్రాయశః పూర్వాచార్యుల లోన వెంకటమఖీత్యాది లక్ష్యలక్షణ సంధాతలు వైణికత్వగాయకత్వములు రెంటియందును సమగ్రులని వారిచారిత్రములు చాటుచున్నవి. శ్రీ త్యాగరాజస్వామి వారును వైణికులుగూడనై యుండురనెడి ప్రతీతిని వారిగేయములందలి అచ్చటచ్చటి వాక్యములు బలపర్చుచున్నవి. శ్రీ ముద్దుస్వామి దీక్షితులును అట్టివారే యని ఆరీతినే పొడగట్టుచున్నది. వెండియు సంగీతత్రియార్తులని ప్రసిద్ధిజెందిన వారిలోన నొక్కరుండను శ్రీ ముత్తుస్వామి దీక్షితులు.

[16 వ పేజీ చూడుడు]

గాజు బట్టలు

స్త్రీలు సొంత పాలబుడ్డి ద్వారా చేసిన వస్త్రాలను ధరించవచ్చు త్వరలోనే. ఇప్పుడు గ్లాసు టపేటావంటి పదార్థముగా నేయబడుతూనుంది. ఒక పెండ్లికూతురితకు పూర్వమే ఒక గ్లాసు పెండ్లి ఉడుపులను ధరించి పెళ్లాడించికూడా.

స్కాట్‌లాండులోని ఒక బ్రిటిష్ కంపెనీవారు అనేక పనులకుగాను గ్లాసు దారమును ఉత్పత్తి చేస్తున్నారు. కాని ఇంతవరకూ గ్లాసుపదార్థము డ్రెస్సుల నిమిత్తం చేయబడుటలేదు. దారాలు తీయడానికి గావలసిన గ్లాసు మంచి శ్రేష్టమైన రకముదిగా ఉండాలి; దాన్ని తయారు చేయడానికి ఎన్నో సాంకేతిక విధానాలను అవలంబింపవలసివుంటుంది. మూలపదార్థాన్ని కలిగించి పొలరాయిగాచేసి దాన్ని మరలకరిగించి వస్త్రాలకుపనికివచ్చేదారాలుగాతీస్తారు.

ఒక పొలరాయిచల్ల పండ మైన్ల పొడను ఒకే పోను తయారవుతుంది. కాబట్టి మనుష్యుని పెంట్రుకమందముగా ఉండే దారం తీయాలంటే అయిదారు పొలరాళ్లు కావాలి.

పిల్లలు తమ గ్లాసు దారాలతో టేపులూ ఒక అంగుళం వెడల్పు రిబ్బనులూ నేస్తారు. ఇది ముఖ్యంగా విద్యుత్కార్యాలకు ఉపయోగపడుతూ వుంటవి. ఎందుకనగా ఇది ఎలెక్ట్రిక్ లేబిల్సుకు అతి ప్రశస్తమైన ఇన్సులేటర్లుగా పనికి వస్తవి. వీటికి రంగు వేసినయెడల రానురాను ముందుటోపీలకూ, డ్రెస్సులకూ అలంకరించడానికి ఎందుకు పనికిరావు?

తేపును మరికొంచెం మందంగా ఉండేలాగు నేసినట్లయితే- మరికొన్ని పదార్థాలు కలిపి మంచి ఉపయోగకరమైన దారపుపత్తి తయారవుతుంది. ఈపత్తి కొడిగట్టదు సరిగదా తగ్గికూడా పోదు.

గ్లాసుతో నక పూలు వంటి పదార్థం కూడా తయారవుతుంది; అది అంతగా వేడెక్కేదిగా వుండదు. అంటే త్వరలో వేడెక్కదు. కాబట్టి శీతోష్ణాలను కలిగించడానికి తీసి వేయడానికి ఇది ప్రశస్తమైన పదార్థంగా ఏర్పడుతుంది. ఇంటి కప్పుల మధ్యా, గోడలమధ్యా దీనిని దోపినట్లయితే ఆ యిండ్లు ఎండాకాలంలో చల్లగా, శీతకాలంలో వెచ్చగాను వుంటవి. రిఫ్రిజిరేటరులనూ, గాసు, ఎలెక్ట్రిక్ తుక్కరుల ప్రాయ్యి భాగాలను వేడిగా చల్లగా వుండేలాగు చేయాలంటే గూడా ఈ పదార్థం పనికివస్తుంది. ఇది ధ్వనియొక్క తాకిడిని గూడా ఆపుతుంది.

IN THE NEW MOTORING WORLD



MICHELIN TYRES

MICHELIN TYRE (INDIA) LTD.

Distributors for South India:—Messrs: PARRY & Co. Ltd. MADRAS.

No. 9

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూ॥గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో శీఘ్ర బ్రాంచీలు గలవు.

అమ్మకమునకు సిద్ధముగాయున్నది

ఫిలిప్సు డబుల్ ఎక్సెప్ మెంటు టూకీ ప్రొజెక్టర్ - కెబిన్ సామానులతో సహా వర్కింగ్ ఆర్డర్‌లో యున్నది వలసినవారు ఎం. రాజు, శ్రీ రామకృష్ణటాకీస్, ఏలూరు, పో॥ గోదావరిజిల్లాకు వ్రాయుడు.

ప్రకటన

గుంటూరు, బస్సుస్టాండింగు వద్ద నున్నూ, వైల్వేస్టేషన్ వద్దనున్నూ, ఎవరో తెనాలి కోటిరెడ్డి ప్యాక్టరీ మాదేనని చెప్పచూ చిన్నచిన్న మొత్తములు తీసుకొంటూ తెనాలి ప్యాక్టరీలో యిచ్చెదనని చెప్పి మోసపుచ్చుతూ యున్నట్లు వినికిడిగా యున్నది. గాన అతని మోసపు మాటలకు మోసపోకద్దని తెలుపుచున్నాను.

(సం.) మద్రెడ్డి కృష్ణారెడ్డి,
తెనాలి, 9-8-44.

నోటీసు

అనంతపురం జిల్లాకోర్టులో
O P. 25/44

హిందూపురం తా॥ గోరంట్ల గ్రామము రంగేపల్లె మరి శిద్దప్పయొక్క ఆస్థులు విషయములో.

పైకన్న రంగేపల్లె మరి శిద్దప్ప 19-9-42 వ్రాసియిచ్చిన వీలునామాను. ఋజువారితై అతని కుమార్తెయగు మైనరు దవ్వెడి భద్రమ్మపై అర్జీని దాఖలు చేసుకొనియున్నది. ఆక్షేపణలు వున్నవారు కోర్టుయెదుట 25-9-44 తెలుపుకోవచ్చును.

ఇ. సుబ్బరామరావు, అర్జీదారు వకీలు.

సంతాననిరోధం

జర్మనీస్ (రిజస్టర్డు) సంతాననిరోధానికి నిశ్చయమైన ఔషధము. శాశ్వతంగా పోవుటకు కూ. 4/8/-; తాత్కాలికంగా పోవుటకు కూ. 2/8/-; దంబక్ (రిజస్టర్డు) బుక్కుప్రాణాన్ని సుఖంగాను, నిశ్చయంగాను కలుగజేస్తుంది. కూ. 3/8/-. ఆర్డరు యింగ్లీషులోనే వ్రాయవలెను.

W. DYE & CO.,
P. O. Wari, Dacca (Bengal) A. P.

ఇండియన్ బ్యాంక్ లి॥

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుబీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:
మెయిన్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరకువాకం.

బొంబాయిలోను, మద్రాసుప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు. జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	60,00,000
30-6-44 తేదీకి చెల్లించిన మూలధనము	..	33,32,951
రిజర్వుఫండు	..	32,00,000
30-6-44 తేదీకి డిపాజిట్లు	..	9,48,49,465

అప్పుకాబడిన సెక్యూరిటీలమీద ఋణములు ఓవర్‌డ్రాఫ్టులు, క్యాష్‌క్రెడిట్లు మంజూరు చేయబడును. వివరములు బ్యాంకు యే ఆఫీసుకైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,
సెక్రటరి.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 11:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21 35/21·36; డిసెంబరు 21·18/21·19 జనవరి 21 10 / 21·10 మార్చి 20 96 / 20 97 మే 20·77/20 77 జూలై 20·54/20 54

మిడ్లింగ్ హార్డు 22-10

అక్టోబరు	(గరిష్టధర)	21·36
	(కనిష్టధర)	21·23

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ బ॥ దశమి 1944 సం॥ ఆగస్టు 13 ఆదివారం

ఆ॥ దరా 10-51 రోప 3-49 వర్జ్యం ఉ 7-57 మొ వరా 9-27 మొ.

బ॥ ఏకాదశి ఆగస్టు 14 సోమవారం

సో॥ ఏ రా 10-18 మృ ప 3-51 వర్జ్యం రా 12-26 మొ 2-4 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు, దానొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

1944-వ సం॥ఆగస్టు నెల 13-వ తేది ఆదివారము

మా జీమంత్రిబోధన!

"ఆత్మగౌరవ"ఉద్యమ తుపాను గాలిచే, కాంగ్రెసు నుండి వీడిపోయిన ఎస్. రామనాథనుగారు కాంగ్రెసు మంత్రిపదవీ స్వీకరణ సమయములో, శ్రీ రాజగోపాలాచారిగారి మూలమున, తిరిగి కాంగ్రెసు రేవు నాశ్రయించిరి. ముసిలిము లీగు వారి పాకిస్తాను కోరికను అంగీకరింపవలె ననుసమస్యమీద, శ్రీ రాజగోపాలాచారిగారు కాంగ్రెసును వదలిపోయే పర్యంతమూ, శ్రీ రామనాథన్‌గారు కూడ కాంగ్రెసును అంటిపెట్టుకునే యుండిరి. కాబట్టి నేడు వారు భారతదేశము ఏకదేశముగా నుండవలెననన్న భావమే స్వాతంత్ర్య లబ్ధికి పెద్ద అడ్డముగా నున్న దని చెప్పుటవల్ల ఈ విషయమును వారి మధ్యనే కనిపెట్ట గల్గిరని ఊహించవలసివచ్చుచున్నది. వీరిది రాజగోపాలాచారిగారి వాదమువంటిది కాదు. రాజగోపాలాచారిగారిది వ్యూహబద్ధమైన వాదము. వారికి అఖండ భారతములో అఖండమైన విశ్వాసమున్నది. పాకిస్తానులో స్వతస్సిద్ధముగా నమ్మకము లేదు. ముసిలిములు దానిని కోరుచుండుట చేతనూ, దానిని అంగీకరించిన నేతప్ప హిందువులు,ముస్లిములు సమష్టిగా, బ్రిటిషువారిపైన ఒత్తిడి, చేయలేరనే నమ్మిక ననుసరించి, ఆయన పాకిస్తానుసూత్రమును ఆమోదించవలె ననుచున్నాడు. అంతేకాని ఆదినుండీ, అఖండ భారత ఆదర్శమును ఆయన తృణీకరించలేదు. ఈసడించలేదు. పైపెచ్చు ఇప్పటికీ కూడ ఆయనకు ఆ ఆదర్శములో విశ్వాసమున్నట్లు మొన్న వార్తాసభలో ప్రకటించి యుండెను. పచ్చయప్పచారిత్రక సంఘ ప్రారంభసభకు వచ్చిన రామనాథనుగారి ఉపన్యాస ధోరణి చూచిన ప్రప్రథమము నుండీ కూడ వారికి భారతదేశము ఏకదేశముగా నుండవలెనను సిద్ధాంతములో విశ్వాసము లేనట్టు చూప ప్రయత్నించినట్లుగ బోధపడుచున్నది.

రాజగోపాలాచారిగారి సూచనలను ఆమోదించవలెనని ప్రోత్సహించుచూ, భారత ఐక్యభావము అనుసది, తమ అధికారమును శాశ్వతము చేసికొనుటకుగాను, విదేశీయులు కల్పించిన భావ మని తెలిపి, "రాజగోపాలాచారిగారి సూచనలను ఆమోదించిన వచ్చే ప్రమాదం ఏమున్నది? భారతదేశం స్వతంత్రము కాబోతున్నది. అయితే రెండు రాజ్యాలుగా స్వతంత్రము కాబోతున్నది. మనము విడివిడిగా స్వతంత్రులమై యుండవలెనా? ఏకమై అస్వతంత్రులమై యుండవలెనా?" అని హెచ్చరిక చేయుచున్నారు.

శ్రీ రామనాథన్‌గారి వ్యాఖ్యానమును అంగీకరించినప్పటికి, విభజనసూత్రమును ఆమోదించి సంతమాత్రమున, వెంటనే స్వాతంత్ర్యము సంప్రాప్తమగు నని హామీ ఎక్కడ ఉన్నది? కాంగ్రెసు ప్రస్తుతము సూత్రము లంగీకరించును గాని, దాని నిప్పుడే అమలు జరుపుభారము వహించుటలేదు కదా? అది అమలు జరిగే వరకు ప్రభుత్వవిధానము, ఇపుడున్నట్లే జరుగవలెననిన రాజగోపాలాచారిగారి సూత్రములను ఆమోదించిన ప్రయోజనమే మున్నది?

అయినా పిడిపోయేవారికి ఒకరి ఆమోదము ఎందుకు? వారే విడిపోవచ్చును కదా? ఒకటిగా కట్టిపెట్టినది బ్రిటిషు ప్రభుత్వముగాని, తదితరులు కారు గదా? అందువల్లనే మహమ్మదీయులు నిజముగా విడిపోవ నిశ్చయించుకున్న వారిని అడ్డుపెట్టగలవా రెవరూ లేరని గాంధీజీ చెప్పెను.

శ్రీ రామనాథన్‌గారు,అహింసా సిద్ధాంతము, భారతవిముక్తికి అడ్డంకుగా నున్న దని ఈసడించిరి గాని ఆ అహింసాసిద్ధాంతమే, భారతవిముక్తిని తక్షణము జరుపగలదన్న విభజనసూత్రమును అంగీకరించుటకు సహాయకారి అవుతున్న దని గ్రహించినట్లు లేదు. ఏ విధమైన బలాత్కారమునకు అహింసా సిద్ధాంతమునందు స్థానము లేనందువల్లనే ఉత్కృష్ట సాధనోపాయముగ నేడు రామనాథన్‌గారు మొదలైన వారు భావించుచున్న విభజన భావన అంగీకృతమవుటకు అవకాశము కలుగుచున్నది.

విభజన సూత్ర అంగీకార మూలమున స్వాతంత్ర్యము లభించునని అపుడు అహింసా సిద్ధాంతమును తృణీకరించి ఇతర జాతులన్ని నేడు ప్రయోగించుచున్న ఆయుధ సంపత్తినంతను ప్రయోగింప గలిగిన సమర్థతయున్న గాని (హింసావిధమైన వైనా అహింసావిధమైన వైనా) నానాజాతి సమాఖ్యలో భారతదేశమునకుసమానస్థానములభించదని సూచించిరి. సమాన స్థానము రెండు జాతులకనియా? అంతేకాక అహింసా సిద్ధాంతము ప్రజలలో స్వాతంత్ర్య పిపాసను రేకెత్తించుటకు మాత్రమే తోడ్పడిన దనిరి. ఆ సిద్ధాంతముయొక్క శక్తి అంతటితోనే అంతమొందినట్లయితే విభజనసూత్రము అంగీకరించినను కూడ, స్వాతంత్ర్యము రాకపోయిన పక్షములో, అహింసాసిద్ధాంతము ఏమి కావలెను? అపుడు హిందువులు మహమ్మదీయులు స్వరాజ్యసంపాదనకు అవలంబించవలసిన విధానమేమో రామనాథన్‌గారు చెప్పియుండవలసినది. వెనుక రాజగోపాలాచారిగారు లక్నో విశ్వవిద్యాలయవిద్యార్థులకిచ్చిన స్నాతకోపన్యాసములో, భారతదేశరక్షణకు అయుధబలమును ప్రయోగించవలెననియు, బ్రిటిషువారి నుండి పరిపాలనాధికారము సంపాదించుటకు అహింసాసిద్ధాంతమును అనుసరించవలెనని చెప్పియుండిరి. కాని ఆ విషయములో రామనాథన్‌గారు తమ అభిప్రాయమును విస్పష్టము చేయలేదు. బహుశః విభజనసూత్రము అంగీకరింపబడిన మరుక్షణములో స్వరాజ్యము పండువలె వడిలో పడు నని భ్రమయుండుటవల్ల ఆ సంగతిని గూర్చి ఆలోచించవలసియుండునని వారికి స్ఫురించి యుండక పోవచ్చును. కాని త్వరలో అది కూడ ఆలోచనీయాంశ మవవచ్చును.

నాజీసేనలకు క్లిష్టపరిస్థితులు

జపాన్‌పై యుద్ధం తీవ్రతర మొనర్చుటకు క్రొత్త ప్రయత్నములు

విభిన్నరంగములందు మిత్రరాజ్యము లీవారము సాధించిన విజయములు గమనార్హములు. రెండవరంగమునం దొకటి రెండు తావుల మిత్రసేనలు వెనుకంజవేయవలసి వచ్చినను, అక్షసేనలు కొన్నిజనావాసముల పునరాక్రమణచేయకలిగినను కూడా మిత్రరాజ్యసైనికుల పురోగమనము క్రొత్తగా గావించిన ఆక్రమణలు భవిష్యద్యుద్ధవ్యూహమును విజయవంతముగ నిర్వహించుటకు తోడ్పడగలవు.

నార్మండీ, బ్రిటనీ రాష్ట్రములందు బ్రిటిష్ అమెరికన్ సేనలు ఏకలక్ష్యములో పురోగమించుచున్నవి. బ్రిటనీలోని మిత్రసేనలు చతుర్ముఖదాడిని ప్రారంభించినవి. కేన్సుండి పురోగమించిన సేనలను ఫ్రాగాల్సెవద్ద కలుసుకొని పారిస్ వైపు సాగిపోవుచూ మెయన్ ఆక్రమణను పూర్తిచేసుకొన్నవి. అంతియేగాక అనేక రైల్వేరహదారులకు కూటమియైన లీమాన్స్‌ను అధిగమించినవి. ఫ్రాన్సు రాజధానీ నగరమగు పారిస్‌కు 80 మైళ్ల దాపునకు మిత్రసేనలు చేరుకొనినవి. అక్షసేనలు ఎంతటి నష్టమునైన వోర్చి పారిస్ మిత్రవశము కాకుండా చేయును. పారిస్ పతనము సైనికరీత్యా నష్టదాయకమే అయిననూ అందువలన మిత్రరాజ్యములకు కలుగు సైతికవిజయ మపారము. ఆక్రమిత యూరప్‌నందలి ప్రజల కది తిరుగబాటు హెచ్చరికగ పరిణమించవచ్చును. అక్షసైనికదళములందునూ నిరుత్సాహము ప్రబలగలదు. కనుకనే జర్మనులు పారిస్‌కు పూర్వభాగమునందు నీనీనదికి పశ్చిమంగా నూతనరక్షణశ్రేణిని ఏర్పాటుచేసుకొనుటకుపక్రమించి యుండిరి. పారిస్ దారులరక్షణకు నాజీనివహములు భీకర పోరాటమును సాగించు ననుట కెట్టి సందియమునూ లేదు. లీమాన్స్‌ను జర్మనులు ప్రచండమగు తిరుగుదాడిని సాగించి పునరాక్రమణ గావించి రనుటవలన ఫ్రాన్సు రాజధానీ నగర రస్తాల రక్షణ కెట్టి ప్రబల ప్రయత్నముల చేయ నాజీలు ఆయత్తమగుచున్నారో తెలియగలదు.

కాని మిత్రసేనలు రణరంగ విస్తీర్ణమును హెచ్చించి నాజీ సైనిక బలమును పల్చన చేయ నుద్యమించినట్లు రెన్నెస్ నుండి ప్రారంభించిన చతుర్ముఖ దాడి సూచించుచున్నది. దక్షిణమున లోరియంట్, సెంట్‌నాజైర్‌వైపు అమెరికాసేనలు దాడి సాగించు చుండుటయు, మిత్రనౌకాదళములు లోరియంట్ ప్రాంతముల సంచరించుటయు పై యభిప్రాయమును బలపర్చుచున్నవి. విచీ ప్రభుత్వ కార్యాలయమును మార్చవలసిందిగా జర్మనులు ఆజ్ఞాపించుటయూ యుద్ధవాయువులెటు వీచుచున్నవో సూచింపగలదు. మిత్రసేనలు మరొకతావున (దక్షిణవైపుగా) ఫ్రాన్సుపై దిగ సన్నాహములు చేయుచుండవచ్చును.

అయినను జర్మనులు అదనపు సైనిక బలములను తెచ్చి మిత్రపురోగమనము అరికట్టగల స్థితిలో నున్నట్లు తోచదు. కాలము గడచిన కొలది జర్మనీ యుద్ధము చేయవలసిన రంగము లధికమగును. అందులకు అడ్రియాటిక్ కోస్తాపై మిత్రసేనల విజృంభణయే తార్కాణము.

ఇటలీ రంగమున ఫ్లారెన్స్ నుండి జర్మనులు ఉపసంహరించుటయు పోలిష్ ఇటాలియను సేనలు పెద్ద పెట్టున అడ్రియాటిక్ కోస్తాపై విజృంభించుటయు ఎన్నదగిన మార్పులు. ముస్సోలిని ఈ కోస్తానే హెచ్చుగా మిత్రసేనలు విజృంభించవచ్చును. ఈవిషయమై గతవారము విపులముగ చర్చించియుంటిమి.

ఇక రష్యారంగమునందు తిరిగి యుద్ధోద్ధతి హెచ్చినది. మొత్తము రంగములో ఒక్క మధ్య రంగమునమాత్రము భీకర యుద్ధములు సాగుచున్నవి. తూర్పు ప్రష్యాను ప్రవేశించుటకు రష్యన్‌లు సాగించుచున్న తీవ్రదాడిని ప్రతిఘటించుటకు జర్మనులు విశ్వప్రయత్నములు చేయుచుండిరి. ఇతరరంగములనుండి యెరుపుసేనల రప్పించి ప్రచండ ప్రతిఘటనమును జరుపుచున్నవి. తూర్పు రంగమునందు మరికొంతకాలము ప్రష్యాయే ప్రధానరణరంగముగ నుండునటకు సందియములేదు. వార్సారక్షణకం టెను ప్రష్యా సరిహద్దురక్షణ ప్రధానముగ నాజీలు ఎంచుటయం దాశ్చర్యములేదు. కాని వార్సా సోవియట్ అధీనము కాకుండ నివారించుటకు జర్మన్ సేనానులు భగీరథప్రయత్నములు చేయవచ్చును. అచట జర్మనుసేనల బలముకూడ అవల్పముగ లేదు. కనుకనే రష్యనులు వార్సాను పక్కవాటుగ కొట్టవలెనని నిశ్చయించుకొని తదనుబంధముగ యుద్ధము సాగించుచున్నవి.

టర్కీ వైఖరి మార్చుటవలన గతవారము యుద్ధగమన మెట్టి మార్పును చెందకపోయిననూ, ముందుందు ఫలితములు కన్పించగలవు. రష్యనులు తిగీ దక్షిణరంగమున దాడి ప్రారంభించుట గమనింపతగియున్నది ఈ మాసాంతములోపుగనే దీని పరిణామము వెల్లడికాగలదు. యూరపియన్ యుద్ధము ఈవత్సరాంతమునకు పూర్తియగునని మిత్రనాయకులు భావించుచున్నారు. అట్లు గాకున్నను అంతిమదశయైననూ రాకతప్పదు.

అట్టిదృఢవిశ్వాస ముండుటవలననే అమెరికా తనదృష్టిని, సైనికబలమును పసిఫిక్‌లో కేంద్రీకరించుచున్నది. రూజ్‌వెల్ట్ అధ్యక్షులు హవాయిలూ వెళ్లి భవిష్యద్వ్యూహమునగూర్చి సేనానులతో చర్చించియుండెను. జపాన్ నడిగడ్డపై మిత్రవిమానములదాడి చేసిన ముందుస్వవహారము లెట్లు నడుచునో తెలుసుకొనుట కుపకరించగలదు. దీనికి తగ్గట్టుగ అమెరికన్ పసిఫిక్ నౌకాబలము సైపాన్‌కు మార్చబడినది. గ్వామ్‌దీవిలో జపాన్ సేనలు ఘోరపరాజయమును పొందినవి.

నౌకారంగమున పరిస్థితులు అట్లుండ బర్మారంగమున కూడ పరిస్థితులు జపాన్‌కు అంత అనుకూలముగ లేవు. మిట్కిన్నా పతనము, అది జరిగిన కొద్దిరోజులకే టాంగ్ మిత్రప్రశంసనుటయు శుభసూచకములు బర్మారక్షణయే మిత్రలక్ష్యము. యూరోపుయుద్ధము ముగియులోపున బర్మారక్షణము పూర్తిగ స్వాధీనమొనర్చుకొని చైనాతో భారతదేశము నుండి సప్లయిమార్గములు ఏర్పరచుకొనిన జపాన్‌ను రెండువైపులనుండియు నొక్కుటకు వీలగును. పసిఫిక్‌లో పెద్ద పెట్టున నౌకాసైన్యమునకు విజృంభణ బర్మారక్షణ పునరాక్రమణ ఒకేసారి జరుగవచ్చును. యూరప్ యుద్ధము ముగిసినంతనే రష్యాసైన్యము ఇటుకూడ తరుపు నెందవచ్చును.

నేడో రేపో జరుగవలసిన నాలుగురాజ్యముల సమావేశము వాయిదాపడుటకు వివిధరంగములందలి యుద్ధపరిస్థితులుకూడా కొంతవరకు కారణ మైయుండవచ్చును. జర్మనీపరిస్థితి అందరు తలంచినట్లు మార్పు చెందలేదు. ఇతర విషయములందు కూడ మిత్రరాజ్యముల మధ్య అంగీకారము కుదరలేదు. పోలిషుసమస్య నెనుకటివలెనే యున్నది. రాబోవు సమావేశము అనేక విషయముల ప్రధానమైనది. జపాన్ యుద్ధము యెడ రష్యా వైఖరి నిర్ణయముకావలసి యున్నది. ఇది కేవలము సైనిక వ్యవహారములపైననే గాక రాజకీయ వ్యవహారములపైకూడ నాధారపడియున్నది.

తూర్పున, యుద్ధానంతరముకూడ పాశ్చాత్యుల ఆధిపత్యము వుండునెడల జపాన్‌ను ప్రతిఘటించి, సైనికముగా బలహీనపరచి, పాశ్చాత్య దేశములకు పూర్తిగా ఏకచ్ఛత్రాధిపత్యమును కట్టిపెట్టుటకు రష్యా తూర్పు యుద్ధము లోకి దిగదు పరోక్షముగనైన సహాయపడదు. నాలుగు రాజ్యముల సమావేశమునం దీవిషయములు తేలవలసియున్నవి.

'సార్‌రూహర్, రైన్ మళ్లీ మాకేరావాలి!'

డీగాల్ కమిటి కోర్కె

ఆల్జీర్స్, ఆగస్టు 11: రైన్‌ప్రాంతం తమ సరిహద్దులో కలిసివుండి, సార్, రూహర్ ప్రాంతాల వినియోగం కూడా ఫ్రాన్సుకు వుంటే గాని ఫ్రెంచిరాజ్యానికి భద్రత లేదని ఫ్రెంచి రాజకీయవాదులందరు దృఢనిశ్చయులై వున్నట్లు తెలుస్తున్నది. జర్మనీలో సంధిసమయమై ఫ్రాన్సు మాటను గురించి ఫ్రెంచి (తాత్కాలిక) ప్రభుత్వం రాత్రి సభలో పరిశీలన చేసింది. ఈ సందర్భంలో ఫ్రెంచివారినోట వినబడే మాట ఇది: రైన్ ప్రాంతం సరిహద్దు ఫ్రాన్సులో కలిసివుండటం ఫ్రెంచి భద్రతకు కనీసం కావువల.

శ్రీ మద్ది సుదర్శనం

గుంటూరు, ఆగస్టు 12: బొంబాయిలో జరిగిన నూనె విత్తుల కమిటీ మీటింగుకు హాజరై, శ్రీ మద్ది సుదర్శనంగారు తిరిగి వచ్చారు.

రెండవ రంగం

1-వ పేజీ తరువాయి

దిగిస్తున్నారు. కొత్త మిత్రసేనలు వచ్చి పడుతున్నవి. సెయింట్‌మాలో రేవు విధ్వంసనాన్ని జర్మనులు పూర్తిచేశారు."

బిబిసి హోవర్ కార్యాలయ ప్రకటనలోని ముఖ్య విషయాలు: బ్రిటనీ ద్వీపకల్పంలో హెన్నీబాంట్ ఆరేడ్డనూ, దక్షిణకోస్తాలోని క్విబిరాన్ పద్దను శత్రునిశ్శేష కార్యక్రమం సాగిపోతున్నది. లా ఓరియెంట్‌పై చక్రబంధం పూర్తి అయింది. బ్రెస్టులో ఇప్పటికీ ప్రతిఘటన సాగుతున్నది మూడు జర్మనుదళాలు ఇక్కడ ప్రతిఘటిస్తున్నవి. పట్టణానికి నలువైపులవున్న మిత్రసేనలను అవన పు సేనలు చేరినవి. సెయింట్‌మాలో జర్మనులు ఒక్కేకపురాల ప్రతిఘటిస్తున్నారు. సెయింటుమాలో వస్తువున్న డేనాగ్టును జర్మనులు కట్టుదలతో రక్షిస్తున్నారు. మోర్టెయిన్‌కు ఉత్తరంగా దక్షిణంగా ముఖ్యముగా బ్రాన్డ్రాలిపివద్ద జర్మనులు ఘోరప్రతిఘటన సాగిస్తున్నారు. ఫలెయిసీపైకి పురోగమిస్తున్న మిత్రసేనలను జర్మనులు మరీ తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. సాయంకాలపు పట్టణం చాలా పార్లు చేతులు మారింది."

ఓర్నీ జ్జిహెడ్‌ను విస్తరింపజేసుకున్న మిత్రసేనలు సెంట్లీఅడవిలోవున్న ఎస్పెన్స్, క్రాయిసిలీ, కౌంబ్రోగ్రామాలను కట్టుకున్నవి. మిత్రసేనలకు వశపడిన ఏంజెర్స్ పట్టణంలో జనాభా 8000 మెయినీవద్ద రెండుగట్టులపైనా దీని ఉనికి! లీమాన్స్‌కు 60 మైళ్లు నైరుతిగ వున్నది బారలెమో మోర్టెయిన్‌కు ఉత్తరంగా రెండున్నర మైళ్లదూరంలో వున్నది. జ్యూనీనుండి యుద్ధరంగానికి వస్తున్న సరఫరాలపై మిత్రవిమానాలు విజృంభించి దాడులు జరిపినవి.

గాంధి - జిన్నా సమావేశం స్వాతంత్ర్య సంపాదనకు ఎంతవరకు ఉపయోగపడుతుంది?

గాంధీ-జిన్నా సమావేశ ఫలితాలపై భారతభవిష్యత్తు ఆధారపడి యున్నదని యావద్భారతము తత్సమావేశము కొరకు అత్యంతాసక్తి, ఆతురతతో నిరీక్షించుచున్నది. ఈ సమావేశము ప్రయోజనకారియే అయినప్పటికి తక్షణ ఫలితములు ఏమివుండవని గ్రహించుట మంచిది. అనలు గాంధి - జిన్నా సమావేశ మెంతవరకు ఫలప్రదమవును అనే విషయమై గట్టిగా ఏమీ చెప్పడానికి వీలులేని పరిస్థితు లేర్పడినవి. 'పాకిస్తాన్' ఇప్పుడిప్పుడే ఒక రూపమును పొందుతూవుంది. ముస్లింలీగు ఇతరులతో బాటుగా ఇప్పుడే పాకిస్తాన్ అంటే ఏమిటో, అది ఎలావుంటుందో వూహించుకుంటూవుంది. తల్చుకుంటే వారికే భయంవేస్తున్నది. అంచేత జిన్నాగారి కోరికలు రోజురోజుకూ ఎక్కువవుతూవున్నాయి. వీటివలన గాంధి జిన్నాసమావేశమువలన ప్రయోజనం ఆటే వుండదని తోస్తున్నది.

మతసమస్యా పరిష్కారంద్వారా రాజకీయపరిష్కారం సాధ్యంకాకపోవచ్చును. పైపెచ్చు పాలకవర్గములు సృష్టించి పెంచి పోషించిన ఈసమస్యనంత సులువుగా పరిష్కారం కానివ్వవుకూడా.

దేశవిభజనసూత్రము కాంగ్రెస్ ఆమోదించి సంతమాత్రమున హిందూ-ముస్లింసమస్య, ఇతర అల్పసంఖ్యాకసమస్య పరిష్కారమనునది ఆశించుటకును హెచ్చు ఆధారములు లేవు. అప్పుడే ఇతర అల్పసంఖ్యాకవర్గములు ఆందోళన ప్రారంభించినవి. అదవా అల్పసంఖ్యాక వర్గములు అన్నీ చేరి ఒక అంగీకారమునకు వచ్చి సంయుక్తప్రతిఘటన సాగించిననూ బ్రిటిషు ప్రభుత్వము అధికారమును వదులుకొనునని యూహించుటకు వీలులేదని బ్రిటిషు పత్రికలవ్యాఖ్యలు సూచించుచున్నవి.

కాని ఇటీవల నూఢిల్లీ వర్గాల ధోరణి కొంత ఆశాజనకంగావున్నది. త్వరలో కాంగ్రెస్ కార్యకర్తసభ్యులను విడుదల చేయవచ్చునను వదంతులు రాజధానీ నగరమున ప్రబలముగా నున్నట్లు గతవారమంతా వార్తలు కన్పుగీవున్నవి. వచ్చేవారం గాంధీ-జిన్నా సమావేశం జరుగుతుంది. కనుక విడుదలజరిగితే ఈలోపునే జరుగవచ్చు.

ఢిల్లీనుండి వెలువడే 'ఈస్టర్న్ ఇకనామిస్ట్' పత్రికలో ఆర్గస్ అనే ఆయన భారతరాజకీయ వ్యవహారములను గురించి వ్రాస్తూ త్వరలోనే జరుగనున్న నాలుగు రాజ్యాల సమావేశములో భారతసమస్య చర్చకు రావచ్చునని తెలియజేసినాడు. రూజ్‌వెల్టు, స్టాలిన్, చాంగ్‌కైషేక్ ప్రభృతులు చర్చిలును ఇండియా విషయమై నిలవదీయనున్నారని కూడా ఈయనవ్రాస్తున్నారు. ఇదే ఆధారంగల వర్తమానమైతే అనతికాలంలోనే బ్రిటిష్ ప్రభుత్వవైఖరిలో కొంత మార్పు కన్పించవచ్చు. అమార్పు కొంతవరకు గాంధి-జిన్నా సమావేశ పర్యవసానంబట్టి వుంటుంది. కనుక గాంధిజీ అన్నట్లు, అంతవరకూ, అందరూ ఓపికపట్టవలసిందే.

ఆంధ్రులకు రేడియోస్టేషన్

సర్ సుల్తాన్ అహమ్మద్ వాగ్దానం

చెన్నపురి, ఆగస్టు 12: నిన్నటిదినం మా ప్రతినిధి భారతప్రభుత్వ ప్రచురణ శాఖా సభ్యులు సర్ సుల్తాన్ అహమ్మద్‌గారిని కలుసుకొని ప్రత్యేక రేడియో స్టేషనులేక పోవటం చేత ఆంధ్రులకు కలుగుతూవున్న కష్టనష్టములను గురించి ప్రస్తావించగా, భారతప్రభుత్వమువారు మూడు రేడియో ఇన్‌స్టలేషను యంత్రాలను తెప్పించుతున్నారని,వాటిలో ప్రప్రథమంగా ఒకటి ఆంధ్రులకు యివ్వబడుతుందనీ వాగ్దానం చేశారు.

"ఇది ఎన్నటికి సిద్ధిస్తుంది? పురామరికగానైనా చెప్పగలరా" అని మా ప్రతినిధి అడుగగా, "సాధ్యమైనంత త్వరలోనే రాగలదు, నిరుత్సాహం నెంద పనిలేదు" అని సర్ సుల్తానుగారన్నారు.

రేడియో కేంద్రం స్థాపించే వరకు మదరాసు కేంద్రంలో ఆంధ్రులకు ఎక్కువ భాగం ప్రోగ్రాములు ప్రత్యేకించటానికి ఏర్పాట్లు చేస్తారా అని ప్రశ్నించగా, ఆ విషయం తాము ఆలోచిస్తున్నామని చెప్పిరి.

పదిగ్రామాలకో రేడియో ఉండాలి

మదరాసు, ఆగస్టు 11: సర్ సుల్తాను అహమ్మదుగారు, ఇండియాప్రభుత్వం బ్రాడుకాస్టింగుసభ్యులు నిన్న యీ వూరువచ్చి నపుడు విలేఖరి సందర్శింపగ యుద్ధానంతరం ఇండియాలో రేడియోవ్యాప్తికి ఎంతయో అవకాశంగలదని చెప్పిరి. కొద్దిమైళ్లదూరంలో నున్న పదిగ్రామాలకు ఒక రేడియో సెట్టు స్థాపించాలి. 7½ లక్షల గ్రామాలకు 100,000 రేడియోయంత్రాలుండాలి. అదియే మాసంకల్పము. గ్రామీయుల అభివృద్ధికి యిది చాల సాంపైన పద్ధతి. ఇతర దేశాలలో యీపద్ధతి జయప్రదంగా సాగింది. ఈదేశంలోగూడ సాగగలదు.

క్రొత్తరేడియోస్టేషనులు స్థాపింపదలచిరా యనియడుగ రేడియోసెట్లు దొరకనియీరోజులలో రేడియోస్టేషనులు పెంచి ఏమిలాభ మనిరి.

మదరాసు రేడియో కార్యాలయోద్యోగులు గౌ॥ సర్ సుల్తాను అహమ్మదుగారికి నిన్నసాయంకాలం విందుచేసిరి.

శ్రీ స్వామినాథన్ కేసు

రాజమహేంద్రవరం, ఆగస్టు 11: శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్, కె. అచ్యుతరామయ్యగార్ల మీద తేబడిన క్రిమినలుకేసులో రాజమండ్రి సెషన్సుజడ్జి జనాబ్ సయద్ ఖాదర్ మహమ్మద్ నాయనారుసాహెబుగారు నిన్న ఎనిమిది మంది ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిరి.

ఒక బస్సు యజమాని, యిద్దరు హెడ్ కనిస్టేబులు యిద్దరు పోలీసుకనిస్టేబులు, రోడ్డురూలు క్రింద స్వామినాథన్‌గారిచే శిక్షింపబడిన యిద్దరు పురజనులు ప్రాసిక్యూషన్ పక్షమున సాక్ష్యమిచ్చిరి. ఇతనివరలో రాజమండ్రి సెం 1 టవున్ పోలీసు రైటరుగా నున్నట్టియు, ప్రస్తుతము ధనికేశ్వరం పోలీసు సబుఇనస్పెక్టరుగా నున్నట్టియు శ్రీ టి. సుబ్బారావుగారు సాక్ష్యమిచ్చుచు తాము శ్రీ స్వామినాథన్‌గారికి కొంత జరిమానాసొమ్మును, కొన్ని కేసులకు సంబంధించిన ఆస్తిని వప్పగించితిమనియు, ఒక కేసుకు సంబంధించిన ఒక వందరూపాయిల నోటుకుశ్రీస్వామినాథన్‌గారు తమకు రసీదు యిచ్చిరనియు తక్కిన అయిటములకు రెండవ ముద్దాయి అచ్యుతరామయ్యగారు రసీదులను యిచ్చిరనియు తెల్పిరి.

రెండవ ముద్దాయిని జామీనుమీదనిడుదల చేయుటకు జడ్జిగారు నిరాకరించిరి. పబ్లికు ప్రాసిక్యూటరుగారు దాఖలుచేసిన రెండు పిటీషనులను అంగీకరించిరి. హాండు రై

నాల్గురాజ్యాల సమావేశంలో భారతసమస్యచర్చకురావచ్చు

బ్రిటిష్‌ప్రధానికి ఇతర మిత్రరాజ్యాల హెచ్చరిక!

రేపో మాపో వాషింగ్‌టన్‌లో నాలుగు రాజ్యాల సమావేశం జరుగనుండగా మొదటిదఫా మాస్కోపత్రికలు భారత సమస్యకు ప్రాధాన్యం ఇచ్చి ప్రచురించటం న్యూఢిల్లీ వర్గాల్లో కొంత కలవరపాటుకు కారణమైంది. కామన్స్ చర్చకంటె కూడా ఇందువల్ల కలిగిన ఆందోళన అధికంగా వుంది. అట్లాంటిక్ ప్రణాళికను భారతదేశానికి కూడా అన్వయింపచేయమని చర్చిల్‌కు చెప్పవచ్చు. ఆసమావేశంలో ఇన్నాళ్లదాకా ఒక్క రూజ్‌వెల్ట్ తొంటరిగా బ్రిటిషుప్రధానిపై వొత్తిడి తీసుకువస్తూవున్నాడు. కాని చర్చిల్ భారత వ్యతిరేకధోరణి మార్చుకునేటట్లు వేయలేకపోయారు.

ప్రచారక రంగంలో గాంధిజీ తమ్ముగా పేటీచేసి వేసినాడనీ, తుందపై గాంధిజీ గావించిన విజ్ఞప్తి ప్రపంచ దృష్టి నాకర్షించిందనీ ఇంతటి అధికార వర్గాలు ఏమీ అరమరలు లేకుండా అంగీకరించారు. మిత్రరాజ్యాలలోని ప్రజానీకం ఎదుట గాంధిజీ తన భావాలను వుంచకలగటం వల్ల మాస్కో, చుంగ్ కింగ్, లండన్ నగరాలలో ప్రచారక సంస్థలను నెలకొల్పాలనే వుత్సాహం సన్నగిలింది. తమూపె ఏమిటంటే జిన్నాతో అంగీకారానికి రాలేకపోయిందని కాంగ్రెసును మాచి హేళనచేస్తూవుండేవర్గాలు, గాంధిజీ ఇప్పుడు జిన్నాగారితో సంప్రదించడానికి సన్నద్ధులైనారని విమర్శించడం ప్రారంభించారు. జిన్నాగారి ప్రాపకం కావాలికి క్షీణించుతూవుందని మరోమాటలో జిల్లాలో బెంగాల్, సింధు, సరిహద్దు రాష్ట్రాలలోని లీగు మంత్రివర్గాలు తారుమారయ్యేవనిఈవర్గాల అభిప్రాయం. భారతదేశం అవిభాజ్యం అనీ, అదంతా ఒకే అనడం అనీ రాజప్రతినిధిని అంగీకరింపజేసి విభజనకు బ్రిటిషువారిని విముఖులుగా చేసింది తామేనని వీరంటున్నారు.

కాని అసలు యథార్థవిషయం ఏమిటంటే కాంగ్రెసు ఆగచి వేసినామనీ, ఇక జిన్నాగారికి నే పైకెత్తడం అనవసరమనీ, విభజనకు వ్యతిరేకించడం ద్వారా భారతదేశంలో బ్రిటిష్ ఆధిపత్యం చిరస్థాయిగా ఉండిపోతుందనీ అధికారుల అభిప్రాయం.

రాజకీయవర్గాల అభిప్రాయం ఏమిటంటే జిన్నాగారికి గావించిన సూచనల ద్వారా గాంధిజీ, భారతదేశానికి అట్లాంటిక్ ప్రణాళికను అన్వయింపచేయాలని ప్రయత్నించే అదృశ్యశక్తుల బలపరచారని. కాంగ్రెసువారు పాకిస్తాన్ విషయమై అంగీకరించితే భారతరాజకీయస్వాతంత్ర్యమునకు బ్రిటిష్‌వారి ప్రతిబంధకాల్నాన్ని చక్కగా ఎదిరించినవారౌతారని కాంగ్రెస్ నాయకులకు భారతదేశంలో రూజ్‌వెల్ట్ ప్రతినిధిగా వుండిన ఫిలిప్స్ చెప్పివున్నాడు. రాజాజీ సూచనలు ఈవిషయమై ఇవ్వదగినంత ఇచ్చినవని తటస్థవర్గాల అభిప్రాయం. రాజాజీప్రతిపాదనలు బయల్పడగానే భారతసమస్యా పరిష్కారానికి పునః ప్రయత్నం జరగాలని అమెరికను వర్గాలు వత్తిడిచేయ ప్రారంభించినవి

భారతదేశంవిషయమై ఎలాంటి విధానాన్ని అనుసరించాలి అనే విషయమై వాషింగ్‌టన్, చుంగ్‌కింగ్, మాస్కో డిప్లమాటిక్ వర్గాలలో చర్చలు జరిగి ఒక అంగీకారానికి మూడు దేశాల వారూ వచ్చారనికూడా కొందరు ఊహించుతూ వున్నారు.

భారతదేశం విషయమై వీరంత శ్రద్ధ వహించడానికి వారి దయాంతఃకరణలే కారణంకాదు. ఆసియాలో, ముఖ్యంగా ఆగ్నేయ ఆసియాలో, భద్రత, శాంతి బలపత్తరమైన, శక్తివంతమైన పారిశ్రామిక భారతదేశంపై ఆధారపడి వుందని వైనా నమ్ముకం. మున్ముందు జపాన్ దురాక్రమణరాకుండావుండగలందులకు శ్వేతజాతుల యాధిపత్యాన్ని చైనా హర్షించదు. ఆసియాలో భవిష్యత్ శాంతిని రక్షించడానికి, భారతదేశంతో వొడంబడిక చేసుకుంటుంది! ఆ ఒడంబడికపైననే ఆధారపడి వుంటుంది.

యుద్ధాలన్నింటికీ సామ్రాజ్యతత్వం మూలకారణం గనుక భారతదేశంలో ఆసామ్రాజ్యాధిపత్యాన్ని తొలగించాలని రష్యా ఉద్దేశ్యం. భారతదేశం బ్రిటిషు రాజ్యంగానే వుంటంవల్లే మధ్య, సమీప ప్రాచ్య దేశములను సైనిక వ్యూహంకు గాను పాశ్చాత్య రాజ్యాలు తమ ప్రాబల్యంక్రిందనే వుంచేసుకుంటని ఈపరిస్థితి రష్యాకు పాశ్చాత్య రాజ్యాలకు భేదాభిప్రాయాలకు దారితీస్తుంది. ప్రపంచమంతట ఎలాంటి ఆటంకాలూ లేకుండా వ్యాపారం సాగించుకోడానికి వీలుగా వుండాలని అమెరికా వాంఛ. సామ్రాజ్య వినష్టణ అనేది ఉంటే అమెరికా వాంఛ ఈ డేరదు. రూజ్‌వెల్ట్ అధ్యక్షుని చతుస్వాతంత్ర్యములవిషయమై భారతదేశంగీటురాయి అని కూడా అమెరికాప్రజలు భావించుచున్నారు.

తక్షణ స్వాతంత్ర్యంగూర్చిన భారతీయ హక్కును మిత్రరాజ్యాలవారు నిరంతరం ఆలోచించేలాగున గాంధిజీ ఒకభావవాహిని సృష్టించి వదలినాడు. గాంధిజీ విధానమే ఫలితాలను సాధించగలదు. భారతీయులు నిరాయుధులుగా వున్నారు దాస్యశృంఖలములు బంధించి యున్నవి. యుద్ధకార్యములకు, ఉద్యోగములకు వెంట బడుట ద్వారాపై తరగతులవారు స్వాతంత్ర్య సంపాదనకు అనర్హులని రుజువు చేసుకున్నారు అంచేత భారతస్వాతంత్ర్య సమస్యపై తరగతి, మధ్య తరగతుల ప్రజలనడవడిపై గాక, ఉన్నతమైన ఆదర్శంపై ఆధారపడి యుండాలి. గాంధిజీ ఆ హక్కును, ప్రపంచాభిప్రాయం ముందు ప్రకటించ కలిగినవారు.

దశమహావిద్యలు

శ్రీ అ. నరసింహశర్మ

దశమహావిద్యలందు కాళిమొదటిది. క్రియాశక్తియేకాళి. పాచకత్వమే క్రియ. ఇదే శాస్త్రములందు స్వయంహరింపబడే పరిణామము. సూర్యకుటుంబానికే బ్రహ్మాండం అనిపేరు. బ్రహ్మాండాలని నశింపచేస్తూంటుందికాళి. సృష్టిస్తుందికూడా. ఈమెను ధ్యానించే రూపంలో మెడలో వ్రేలేకపాల పంక్తి అనేక బ్రహ్మాండాలని ఈమె నశింపచేసింది అనే విషయాన్నే సూచిస్తుంది. ఈమె నల్లనిరూపంకలది. ఆనలుపు అవ్యక్త స్వరూప అని సూచిస్తుంది. చేతిలో ఉండే శిరస్సు జరుపుతూ ఉన్న సంహారక్రియను సూచిస్తుంది. పిశాచికలా ఉండే భీకరస్వరూపం భవిష్యత్సంహార క్రియకుసూచకం అవుతుంది. యోనిద్రవప్రాపం సృష్టికూడా కారణం అని తెలుపుతుంది.

ఈపాచకశక్తే మహాకాలు నితాండవక్రియ అని శైవులభావన. అంచేతే ఈశ్వరుడు లయకారుడు అని పురాణప్రసిద్ధి. ఈనాశం పరంపరగా సృష్టికికారణం అనిపౌరాణికుల ఊహ. కాళిశబ్దంస్త్రీ లింగము. కాలశబ్దము పుంలింగము ఈలింగభేదం ఉపాసకులకు ముఖ్యంకాదు. వైదికగాయిత్రీమంత్రంలో సవితా అని పుంలిగ వ్యవహారం" గాయిత్రీ, సావిత్రీ అని స్త్రీలింగం కనిపిస్తుంది. ధ్యాన శ్లోకంలోకూడా ముక్తాదివ్యమ. అని స్త్రీ పరంగాను "మండలాంతరగతిం" అని పురుషపరంగాను ఆకారంలో భేదం కనపడుతూంది. "భర్గఃధీమహి" అని మూలంలో ధ్యానింపతగిన పదార్థము నపుంసకలింగంలో ఉంది. అంచేత ఉపాసనలో లింగభేదం ముఖ్యంకాదు. అంటే ఒకేపదార్థము (దేవత) లింగత్రయంతోటి వ్యవహరింపబడుతూంటుంది. కాలం అని కాళినపుంసకలింగంతోటే వ్యవహరింపబడుతుంది. ఇదియదార్థ స్వరూపనిచక్షణలోనే గాని ధ్యానాదులకు మాత్రం రూపము ప్రధానంగానే ఉంటుంది. లింగంలోకాయత్తం కాబట్టి మూడులింగాలు లోకసిద్ధాలయేయి. ధ్యేయరూపం ధ్యాతమనోనుకూలం కాబట్టి రూపాలు భిన్నాలయేయి. కాని తత్వతఃవస్తువు వేరుకాదు. లోకంలో కాల శబ్దం సపత్నరాదులందు వ్యవహరింపబడుతూంది. అక్కడ లక్షణచే సమన్వయము, అది అన్యార్థస్వీకారం అన్నిమాట. ఈపాచకశక్తి శ్రేష్ఠప్రాణాన్నాశ్రయించి క్రియాశక్తియనుచున్నది. శ్వాసప్రాణతరంగంగాని ప్రాణక్రియమాత్రంకాదు. పాచకశక్తి సమష్టిశక్తులేనా వ్యష్టుల నాశ్రయించి వ్యష్టిశక్తికూడా అవుతుంది. అక్కడ ఉపాధిభేదంచేత మాత్రంభేదం కనపడుతుంది. యథార్థ స్వరూపంలోలేదు. ఈశక్తి అచేతనాల్లో కంటేచేతనాల్లో స్ఫుటంగా గోచరిస్తుంది. కాబట్టే అచేతనాలు చేతనాలకంటె హెచ్చుకాలం జీవిస్తాయి, అని నాఊహ. వాటిలోకూడా తరతమభావం ఉన్నాది. శక్తికేకుండలినీ అని పేరు. శరీరంలో ప్రవహించేటప్పుడు కలుగుతుంది. అదిశ్రేష్ఠ ప్రాణాన్నాశ్రయించి క్రియాశక్తి అని వ్యవహరింపబడుతుంది. సంసారులకే శక్తి వినియోగ వైషమ్యంచేత శ్వసించుట వేత క్షీణిస్తుంది. ఆత్మశక్తియొక్క వృద్ధికొరకు కాళిను పాసింపవలెను.

* రసజ్ఞచేను పాసింపవలెను.

ఇకశుద్ధోపాసనము—

వైక్యమూర్తి దీని నుపదేశించెను.

* (మంత్రము తాంత్రికభాషలో చెప్పబడ్డది.)

ప్రాణముయొక్క స్థూలశాఖాస్వరూపమైన వాయువుయొక్క ఉపాసనము కాళియొక్క శుద్ధోపాసనము. ఉశ్వాస నిశ్వాసములను తెలుసుకొనుచు అనగాజ్ఞాపకముంచుకొనుచు శ్వసించుట ప్రాణవాయువుయొక్క ఉపాసనము. దానిచే విజ్ఞానమనుసరించిన ప్రాణక్రియ శక్తిచే పూర్ణమగును. ఈజ్ఞానక్రియా సమావేశంచేత తేజోగమనము సంభవిస్తుంది. దీనిచేత ఆంతరమైన ఊష్మకలుకుతుంది. అది సూక్ష్మమైన దైనా మహాబలమైనది. దీనివలన సమస్తనాడులనుండి ప్రాణతేజస్సు వేడై శరీరచాలకమైన ఆతేజస్సు (సూక్ష్మము) సుషుమ్నానాడిని పొందింపబడుతుంది. అప్పుడు ఆప్రాణతేజస్సు స్థూలశరీరంనుండి వేరై అమృతత్వాన్ని ఆపాదిస్తుంది. ఆతేజస్సు ఇతరద్రవ్యాదికం మాత్రంకాదు. అదిప్రాణ సంబంధమైనదే. మజ్జిగయందు నెన్నవలె నీటియందుప్పవలె ఈతేజస్సు స్థూలశరీరంనుండి వేరు చేయబడి ముక్తిని ఇచ్చుచున్నది. ఈ ఉపాసన ఆరంభంలో శ్వాసరూపమైనా మధ్యకాలంలో స్వరరూపాన్నే చెందుతుంది. ఈ ఉపాసకునకు వాక్కుమనస్సు చక్షుస్సుశక్తివంతములగుచున్నవి. దీర్ఘజీవితము, ముక్తియు సంభవించుచున్నవి.

గాంధి గురువులు రామభక్తులు!

పంచగనిలో ఒక 'దిల్‌ఖుష్' దృశ్యాన్ని వర్ణిస్తూ, 'ఫ్రీప్రెస్ జర్నల్'లో శ్రీ కృష్ణసింగ్ చౌడాగారు ఒక వింతసంగతి తెలియజేశారు. గాంధిగారి కెదురుగా మర్కట త్రయంగల ఒకగాజు ఆటవస్తువు వుండెను. ఆ రామభక్తులలో ముగ్గురు మూడు ప్రత్యేకవిచిత్రావస్థలలో నుండిరి.

మూడు మర్కటములు వరసగా ఒకదాని ప్రక్కన ఒకటి అసీనులై వున్నవి. ఒకటినోరు, రెండవదికండ్లు, మూడవది చెవులు తమ చేతులతో మూసుకొని వున్నవి.

దీని భావమేమి బాపూజీ! అనిచౌడాగారడుగగా గాంధిజీ ఇట్లనిరి: 'పరనింద అసత్యవచనం కూడదని, అట్టి దృశ్యములు కనరాదనీ, అట్టి సంగతులు వినరాదనీ తాత్పర్యం. ఇటువంటి బోధకచిత్ర రచనలు ప్రాచీన చైనాలో వెండు. నేటికీ కొన్ని నిల్చివున్నవి.'

ఈ ఆటవస్తువును చైనీయుడో లేక జాపానీయో, చైనీయుడే అయి వుండవచ్చు, మహాదేవ్ దేశాయికి బహూకరిస్తే దానిని శ్రీ॥ శ్రీ॥ దేశాయి గాంధిజీకిచ్చెను.

లక్షలకొలదిజనులకు ఉపయోగపడుతుంది

ప్రశంసాలేఖ

1. డా॥ క్సేవియర్ కురుపాసారి కెంభలంగి:— "ఈమందు నా రోగులకు బాగాపనిచేసింది. పుంస్త్వహీనతకు, అకాలవృద్ధాప్యానికి, బలహీనతకు ఎంతవయస్సుగలవారికి గూడ తప్పక గుణమిస్తుంది." 10-8-43.

2. డా॥బి. సాంబమూర్తి, ఎల్. ఎం. పి. (రిజిస్టర్డు) బెజవాడ 14-5-43:— "ఇంద్రియస్థలనం మొదలైన వ్యాధులు గలవారికి యీ మందు వాడాను. దివ్యంగా గుణంయిచ్చింది."

గ్యారంటీ: ఈ మందు పనిచేయకపోతే, అవిదంగా ప్రమాణం మీద తెలిపినవారికి పూర్తిగా డబ్బువాపసు చేస్తాం. అనేకవేలమంది డాక్టర్లచే యిది సిఫారసుచేయబడింది.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడనుగాను, చెడునడతలచే రాత్రులయందు యింద్రియస్కలనమై తుదకు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా దేహస్థితి పూర్తిగా, విపరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, **సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును** తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొన శక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీప్రకటనచేస్తాను. పుంస్త్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారీ ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్డరులకు అడ్వాన్సు పంపవలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

3. డా॥ ఎ. షణ్ముగం పిళ్లై నజరెత్ 4-7-43:— "ఈమందులు అమోఘంగా పనిచేసినవి."

4. హకీం, వైద్, పండిట్ ఏ.డి.శర్మ, బిలాట్ షరీఫ్: "యౌవనోద్రేకంలవు ఆరోగ్యం చెడగొట్టుకొన్నవారికిది వరప్రసాదం. దీనితో సమానమైనది ప్రపంచంలో లేదు. దాన్ని యేబుతువులోనైనా వాడవచ్చును."

నోటీసు: వరాల బలహీనత గలవారికి మాత్రమే ఈ మందు పనిచేస్తుంది. గనేరియా మొదలైన సుఖవంతట వ్యాధులకు మంచి గుణమిస్తుంది.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 4/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 4/8/-

వివరములకు, Manager

DAR - UL - SHAFA - GOLIAN (REGD.) **A. P. M BATALA,**
Dist. GURDASPUR, **PUNJAB.**

మలయ మారతము వలె నేదదీర్చి, శరత్చాలచంద్రునివలె చల్లదనం కల్గించును.

శ్రీవిస్ ఆమ్లాతలనూనె అనేక సంవత్సరాల పరిశోధనాఫలితంగా తయారు చేయబడినది. తలవెండ్రుకలను అందముగా పెంచును. వెంద్రుకలను తుమ్మెద రెక్కలవలె నల్లపరచును. మెదడుతో పనిచేయువారికి వరప్రసాదము.

ఎస్.విశ్వనాథం అండ్ కంపెనీ,
44 బందరువీధి, మద్రాసు.

ఆరోగ్యసూత్రాలు అతి కొంచెం అతి సులభం. వానిలో బహిః పారిశుద్ధత ఒకటి. మాని శరీరపు లోభాగమును శుభ్రంగా వుంచుకోవడం అంతకంటె మరీ ముఖ్యమయినది.

మీలనగా కాయిక మానసికధారుఢ్యముల కర్యంత ప్రధానమయిన ఆరోగ్యమును సక్రమంగా సర్దిపెట్టేది అదియే. అంతః పారిశుద్ధత సమర్థకంగా ఉండాలంటే అందుకొరకే సులభమైన హాయిమైన మార్గమున్నది. శుభకారకమైన ఆండ్రూస్‌ను సక్రమంగా ఒక గ్లాసు తీసుకొంటూవుంటే, ఆధ్యాగం శుద్ధమౌతుంది. తల్లడపడుతుంది. తేలకపుర్రుతుంది. బలం కలిగిస్తుంది.

మొదట, ఆండ్రూస్ మీ నోటిని, నాలుకను శుద్ధం చేసి తేలకపుర్రును.

పిమ్మట, ఆండ్రూస్ కడుపులో చేరుకొని అమ్లమును సరిగా చేయును.

తరువాత, ఆండ్రూస్ లీవర్‌కు బలం కలిగించి పిత్తమును తక్కగా చిద్దును.

చిట్టచివర, మీ అంతఃపారిశుద్ధతను పూర్తిచేయుటకై మీ ప్రేగులను నిమ్నళంగా శుద్ధపరచును. కష్టకారకములైన విషముల నది తుడిచివేయును. మలబద్ధంతీసుకుంటూ చేయును. రక్తశుద్ధిని కలిగించును. చర్మమును శుభ్రపరచును.

అంతఃపారిశుద్ధతకొరకు మీరు సక్రమంగా తీసుకోవలసినది.

ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ఆరోగ్యకర పానీయం—బలవర్ధక విరేచనకారి
Health Drink — Tonic Laxative

జాగ్రత్త!

దగ్గు, శైత్యములను నేడు అశ్రద్ధచేసిన రేపు అవి చాలా బాధపెట్టును. తరుచుగా అవి న్యూమోనియా, ఫ్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శైత్యమురాకుండ ముందుగా జాగ్రత్తగా నుండుడు. అవి వచ్చినపుడు అశ్రద్ధచేయవద్దు. మంచిమందును తీసుకొనుడు.

కాసబిన్

దగ్గు, శైత్యములకు శ్రేష్ఠమైన మందు.

శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY.

మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయిగౌండర్ & కో,
41, బందరువీధి, మద్రాసు.

ఏజంట్లు కావలెను.

కస్తూరి, కుంకుమపువ్వు మొదలైనవాటిని 34 సం॥ల నుంచి వ్యాపారం చేయుచున్న సుప్రసిద్ధమగు

K. L. TALWAR & BROTHERS, Ludhiana,

తరపున పనిచేయుటకు. ధారాళమైన షరతులపై ప్రావిలెంగు ఏజంట్లు కావలెను. వివరములకు 4 అణా బిళ్లలతో యింగ్లీషులో వ్రాయుడు.

శ్రేష్ఠమయిన కస్తూరి

తాల్వార్ 'T' కస్తూరి

పరీక్షించి మేలురకమని నైజాం ప్రభుత్వము ఆమోదించెను.

EDUCATIONAL

WANTED FOR THE S. R. High School, Challapalli (Kistna). (1) An experienced B.Ed. or L. T. For English work of Form VI. (2) A Mathematics B.Ed. temporarily in a leave vacancy. Applications shall reach the Dewan, Devarakota Estate, Challapalli before 20—8—1944 stating qualifications, age, Service and salary required.

FOR Hair Oils Pomades Creams

AROMATIC CHEMICALS
AMINJIKARAI, MADRAS

ఆతంకనిగ్రహ మాత్రలు

దేనికివినియోగపడునో మీకు తెలియునా?

వీర్యవత్తనము, అకాలమరణములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, గుండెదడ, ఆకలి తేకపోవుట, మలబద్ధకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.

పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అటువంటి ఆయుర్వేద మాత్రలు సేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి సంతృప్తినొందుడు.

32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/4.

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కురోడ్డు, బెజవాడ. నీలం & కో, మైలాపూరోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. యస్. శర్మ, రాజమహేంద్రవరము.

కాటమరాజుకథ 4

అది పెద్దబంతి కథ. దాని సారము కొంతెకుకొంత చరిత్రజ్ఞులెఱింగినదే.
మఱునాడు తిక్కన్న మరికొంతసైన్యము గోడ్కొనిపోయి యాదవులతో యుద్ధము సకు దలపడెను.
పెళ్లున నవ్వి యా విప్రుని జూచి
వల్లపిన్నమనేడు పరగ నిట్లనియె
మానవాధీశ్వర మంత్రివర్గంబు
పూనిరోషంబును బుట్టించినారు
బంధుజనులు దూరి పగరేపినూరు
అంతకొంత దశంబులనుపరింపంగ
బుద్ధిచాలనియట్టి భుసుంగోత్తముడు
యుద్ధంబునేయ నుద్యోగించినాడు.
సర్వథాబ్రాహ్మడు చావకబోడు
బ్రహ్మహత్య మనకు పట్టకపోదు
అని బ్రాహ్మణుని జంపనైతిమేనిపుడు
ఇందుకు నతడు మాయింపకపోడు
చంపకుండనగరాదు చావగారాదు.
ఇందుకు గతియేమి యెఱిగింపు మనగ-
బ్రఖ్యాతి గల మంత్రి బ్రహ్మరుద్రయ్య
ధీరుడు యిట్లని లెగిచిన్నవించె
సంతింపనీకేల క్షితిత కేశ్వరుడ!
చలముకొని పోరాడ చనుదెంచునపుడు
కులవిచేసనచేయకూడ దెవ్వరికి
పణతికై రాముడు పాపిరావణుని
రణమున గ్రుంగడా బ్రాహ్మణుండనక
సైరి సెక్కువనక వధియింపవలెను
యెదిరించినప్పుడు యెవనైతె నేమి
వధియింపవలెగాని వర్జింప దగదు
ఇట్లుండె ధర్మం బిదికల చింతింప
నట్లుగాకయు బ్రహ్మహత్యకై నీవు
జనుకాడెదవయేని విను చల్లపిన్న
నేజేతు నతనితో నిలిచియుద్ధంబు
బ్రాహ్మణాడాలేడు శివ బ్రాహ్మణ నేను
బ్రాహ్మణులము పోరు పాటింపగలము
అతనినినే జంపు టది ముఖ్యమాయె

* * *

గంధాక్షతలచేత గావించె బూజ
మారేడు పత్రియు మల్లెపూవులును
శిరమున నెలయించె శివలింగమునకు
నీరభోనంబును వేగచెల్లించె
గపురతాంబూలంబు గామకలిచ్చె
ధూపదీపములిచ్చి స్తుతులుగావించె
చంద్రసూర్యాదులు సాక్షిగా నిట్లు
మీరక నడవింపుమీ మాతలంపు
మాకు లింగైక్య మీమాడ్కి చెల్లింపు
మని చల్లపిన్ననికానతియిచ్చి
కడువేగమున వీరకాసె బిగించి
అడకివిభూతి రుద్రాక్షలుదాల్చి
వీరాంకములు మేనవెలయించి మించి
ఆత్మలింగము మనమందున జేర్చి
కరవాలమునుబట్టె ఘనుడు రుద్రయ్య
పరికింపనా వీరభద్రునివీతి
యాదవులాక కొందఱపుడు కొల్వంగ
ముఖ్యనాయకుడయి ముదముదీపింప
వేగ రుద్రుండు వృషభంబునెక్కి
సరితిక్కడంత సశ్వంబు రూకించె
మఱ బ్రహ్మరుద్రుండు వారొక్కనినిలిచె
తీవ్రించి తిక్కన్న త్రిప్పె ఖడ్గంబు
కరవాలు రుళిపించె ఘనుడు రుద్రయ్య

అతనిచేతేనె నేను హతమైతినేని
యాదవకులనాథ యనివినవయ్య
గోదావరియు నట్టగొండ లెన్నాళ్లు
ఆదిత్యచంద్రులు నవనియెన్నాళ్లు
అన్నాళ్లు సెలయు నీ యాదవకథయు
గలియుగ మెన్నాళ్లు గలుసనన్నాళ్లు
అనినిలో నాపేరు వచ్చి కలియుండు
హరహరా హరహరా యని బ్రహ్మరుద్రు
డరుదైన తలనిమిడి యాలింగమూర్తి
నచ్చోట నెలయించి యర్చన లిచ్చె.

అప్పుడు రణములో నట్టచట్టలుగ
తలలు బాహులుగ రుండములు మొండెములు
కుప్పలై కండలు గుండెలురాలె
అప్పుడు తిక్కన్న కాయెగాయాలు
తప్పక తిక్కన్నదళమెల్ల నొఱగె
చూచిరి యాదవుల్ చోద్యమందుచును
తిక్కన యొక్కడై దనువాటినాడు
పెక్కురొక్కని తోడ పెనగానారాడు
అని బ్రహ్మరుద్రుడల్లంతన నిలిచి
నిలిచిన తోడ్తోన నీతిజ్ఞులగుచు
నిలిచిరి యనిమాని సెలజోదులెల్ల
అప్పుడు తిక్కన్న యగ్నిచండమున
కదసెను తోపాగ్ని కన్నులనురల
నదలించి రుద్రుని నడ్డాననైచె
నడిగుద్రుడంతె నావాటు దప్పకొనె
గనవాలు గైకొని కదిసెరుద్రుండు
విడివడిరిద్దఱు వీరయుద్ధమున
గరణిపై నొంపోరుం దప్పించుకొనుచు
లంఘించి జనుకకు రాగడిల్లుచును
ప్రాకుచు దూకుచు పైకి లేచుచును
తాలించి నఱకుచు తాకిపొడ్చుచును
ఉరవడివచ్చిన పరువడిచేసి
కటపెటకంఠంగు ఖల్లుఖల్లనుచు
మెఱపులవలెమీద మెఱయుచు బిడుగు
చఱపులవలెగొప్ప సడినిప్రేయుచును
యిర్వురుపోరిరి దుర్వారులగుచు
తిక్క డుద్రిక్తుడై తెగవేయ రుద్రు
డుక్కటిచెక్కలై యుర్విపైబడియె
పడుచునె రుద్రుండు పడక ఖడ్గధార
నడయక తిక్కన తలద్రుంచి నైచె
బలియుండిక్కనజంపె బంతమీడేర్చె
బ్రహ్మరుద్రయ్యతా బ్రాణాలువిడిచె
అంతలోచెల్ల సిన్నమనాయనికిని
బ్రహ్మరుద్రుని మృతివార్తలుచేరె

చిన్నమనాయుండుబిట్టు దుఃఖించె
సాహసాత్ముడు చన్నచందంబు చూచి
తెగివ్రయ్యలయియున్న దేహంబు పొదిగి
ముందఱనిడుకొని మునిగెదుఃఖమున
గటకటరుద్రుడాకట్టిడిదైన
మిటులౌనె బ్రాహ్మణ యీశ్వరు మహిమ
యాదవులకు బ్రహ్మహత్యరాకుండ
తిక్కన్న దెగటార్చి దివికేగినావె
పరమోపకారిని పావనమూర్తి
పరగనగాకొఱకయి ప్రాణమిచ్చితివి
యెన్నెన్నిజన్మాల నెత్తినగాని
తిన్నగా నీఋణము తీర్చుకోగలమె
మాతోడనాడినమాటల క్రమమె
భూతలంబున నీకు బూజలొనరించు
నరులైనయిలువేల్పవని కొల్చికొని
పరికింపనీఋణము పాపుకోలేము
అనుచు చిన్నమనాయడనుజులు తాను
బ్రహ్మరుద్రుని గుణప్రస్తుతిజేసి
మహనీయమైన సమాధిగల్పించె
మాఘమాసమున సమావాస్యతిథిని
మంగళవారాన మధ్యాహ్న వేళ
గోబిలమున రుద్రుగూర్చుండబెట్టి
నీలకంఠునియందు నిక్షేపపఱిచి
యందఱునింట్లకు నరుదెంచిరంత
సిరిగల తిక్కన్న చెల్లగానంత
చిల్లరపైన్యంబుచేరె సెల్లూరు
సిద్ధనకొల్వుకు శీఘ్రంబెపోయి
తెల్పిరి తిక్కన తీవ్రశౌర్యంబు
"అనిలోనదెగటార్చె యాదవబలము
కొదమసింగము వేళ్లనమి గూర్చినట్లు
కణుపులుకణుకులుగా సేనలతెగి
గసిమసంసుచు సుప్పగల్లుగా జిదిమె
బ్రహ్మరుద్రునితోడ ప్రతినిల్చి పోరె
ధీరవిహారులై తెగిరి యిద్దఱును
దిక్కన్నరుద్రయ్య దివికేగినారు"
అనుమాటవిని సిద్ధనామాత్యు డరిగె
రణభూమి గొడుకుమారణ మున్గొనగి

(సశేషము)

డబ్బు కొనగలిగిన శ్రేష్ఠమైన సిగరెట్లు



లభ్యమైన వర్జీనియా పొగాకుయొక్క పుత్తడిరకమునుండి తయారుచేయబడినది. విల్సు నేవికట్ సిగరెట్లు కేవలము వర్జీనియాపొగాకుతోనే చేయబడినవి. చట్టముప్రకారం అనుమతింపబడిన గరిష్ఠప్రమాణములో, అమెరికన్ పొగాకుగూడ కలుపబడినది.

WILLS'S
Navy Cut
CIGARETTES

10 సిగరెట్లు 4 అ.

స్థానికమైనట్టిగాని రాష్ట్రీయమైనట్టిగాని వన్నుగల చోట్ల అధికము.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.
NC/16

KUMAR'S
HERTONE
REGD
HERBAL HAIR TONIC
COOLS & REFRESHES
KUMAR INDUSTRIES
BEZWADA

కుమార్స్ హెర్‌టోన్
(రిజిష్టర్డు)

వనమూలికల తలనూనె. సుకుమారమైన సువాసనతో నొప్పారునది. శిరస్సును చల్లబఱచి, కోయి కలుగజేయును. శిరోజములను నల్లగా, నడిగా, దట్టముగా పెంచును.

కుమార్ ఇండస్ట్రీస్,
గాంధీనగరం. : : బెజవాడ,

ఏజంట్లు: ఆర్. యన్. రాజన్,
43, బందరుపిరి, మద్రాసు.

పార్కుకోనేరు

2 వ పేజీ తరువాయి

విక్టోరియా జూబిలీపార్కు

శ్రీ విక్టోరియా మహారాణి స్వర్ణోత్సవ సందర్భమున యీ పార్కు తెరవబడినది. యీ పార్కులోనే కోనేరు వుండుటవలన దీనికి 'పార్కు కోనేరు' అని పేరు వచ్చినది. యీ కోనేటికి ఆనుకుని (తూర్పుగా) ఫుట్‌బాల్ గ్రౌండు, (పశ్చిమముగా) పురపాలక సంఘమువారి వెన్‌లాక్ ప్రభుత్వ గ్రంథాలయము ఎదురుగా సిటీ క్లబ్బు రెండు సినీమాహాలులు - విజయవాణి రేడియో - స్త్రీలకు పూలతోట బస్సు స్టాండు ఉన్నాయి.

జ్ఞాపక చిహ్నం

ఈ కోనేరుకు ఆనుకుని వున్న పూలతోట ప్రవేశ మార్గము ముందుగా సుమారు ఆరు - ఏడు అడుగుల ఎత్తున ఒక సున్నపు రాతి దిమ్మగలదు. అందు యీ విజయనగర పట్నము నుంచి గత ఐరోపా మహాసంగ్రామమునకు పోయి వీరస్వర్గ మలంకరించిన పదునలుగురు వీరుల జ్ఞాపక చిహ్నంగా యిది ప్రభుత్వము వారి చే నెలకొల్పబడినది.

అన్నిదగ్గులు ఉబ్బసమునకు ఆయాసమునకు
కాశ్మీర్
దివ్యమైనది

గిరిజా కంపెనీ,
రాజమండ్రి.

బహిష్టు ఏకారణముచేతనైనా సరే 4, 5 మాసములుగా నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గంటలో గుణము కన్పించును. చెడుపనిచేయదు. ఖరీదు రు 2/8. సంతాన నిరోధమునకు "పర్వతి" శాశ్వితము రు. 3-0-0. శాస్త్రీయకము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.

Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore. Calcutta.
Stockists:-Appah & Co., Esplanade, Madras.

ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమిషనరుగారి నోటిఫికేషన్.

1944 మద్రాసు బట్టలవర్తకుల కంట్రోలు ఆర్డరు షెడ్యూలులో వివరించిన లైసెన్సు మరతులలోని 5, 6 నంబరువలక్రింద, మద్రాసురాష్ట్రములోని నూలుబట్టల టోకువ్యాపారస్థులందరు, దిగువ తెలిపిన యే అయిటములక్రిందనైనవ, 1944 ఆగస్టు 31 నాడు చేరము ముగించిన సమయమువరకు తమ స్వాధీనములోవున్న మిల్లుతయారు నూలుబట్టలన్నిటియొక్క వివరములు, దిగువ తెలిపిన ఫారములో ఒక రిటరన్ పంపవలసినదిగా మద్రాసు, ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరుగారు యిందుమూలముగా ఆజ్ఞాపించుచున్నారు.

(1) 1944 ఏప్రిల్ 1 వరకుగాని, అంతకుముందుగాని, టెక్సుమార్కు చేసిన నూలుగుడ్డ.
(2) ధర మార్కు చేసినట్టియు, చేయనట్టియు, చేతిఅద్దకము నూలుబట్టలు.
(3) ధర మార్కుగాని, టెక్సుమార్కుగాని లేక రెండుగాని లేనట్టి యేదయినా యితరరకము నూలుబట్టలు.

రిటరన్ ఫారము

1. డీలరు పేరు, అడ్రసు.
2. డీలరు లైసెన్సు నెంబరు.
3. 31-8-1944 వరకు ముగింపుస్టాకు.

	బేల్సులో స్టాకు.		తానులలోగాని, తుంపులలోగాని స్టాకు	మొత్తము స్టాకులు బి & సి మొత్తము	రిమార్కులు (ఇచట తనఖా పెట్టించుకున్నవారి పేరు, అడ్రసు. వారివద్ద తనఖా వుంచిన స్టాకు వివరములు తెలియపరచవలెను. దిగువ 4-వ నోటు చూడుము).
	బేల్సు మొత్తము	సమానమైన ప్రమాణం			
	ఏ.	బి.	సి.	డి.	యి.
1. నూలుగా గజాలవారీ అమ్మబడు నూలుబట్టలు యావత్తు.	బేల్సు	గజాలు	గజాలు	గజాలు	
2. ధోవతులు, చీరలు.	బేల్సు	నెంబర్లు	నెంబర్లు	నెంబర్లు	
3. మామూలుగా విడివిడిగా అమ్మబడు తదితర రకములు అనగా, గడ్డలేసలు, నడ్డాన్సు, తువాళ్లు, వగైరా.	బేల్సు	నెంబర్లు	నెంబర్లు	నెంబర్లు	
4. ప్రైవాటెలో చేరని తదితరరకములు. అనగా ఫెంటులు వగైరా.	బేల్సు	పౌ॥	పౌ॥	పౌ॥	

నోటు:—1. లాగడ తెలిపిన కంట్రోలు ఆర్డరులో వివరించినప్రకారము కమీషన్ యేజంట్లు డీలర్లు అయియున్నారు. కాబట్టి వారుగూడ, యీ రిటరన్ పంపవలెను.

2 పైన తెలిపిన 1, 2, 3 అయిటములలో చేరని యే యితర బట్టలనుగాని యీ స్టేటుమెంటులో చేర్చగూడదు.

3. చేనేతబట్టలు, మిల్లుతయారు స్టాండర్డుబట్టలు యీ రిటరన్‌లో చేర్చగూడదు.

4. బ్యాంకులదగ్గరగాని, యితర క్రెడిటర్లదగ్గరగాని తనఖాయుంచిన స్టాకులను యీ రిటరన్‌లో చేర్చవలెను. (ఏ to డి కాలములలో) తనఖా పెట్టించుకున్నవారి పేరు, అడ్రసు, వారివద్ద తనఖాలో పెట్టబడిన స్టాకువివరములు రిమార్కు కాలములలో తెలియపరచవలెను.

5. అనుమతిచేసిన నూలుబట్టలుగూడ యీ రిటరన్‌లో చేర్చవలెను.

6. టెక్సుకుండ, పూర్తిగావున్న బేలులమాత్రమే "ఏ" కాలంలో నమోదుపరచవలెను. తెరిచిన బేలులసంఖ్యలున్న, విడి తానులు, లేక తుంపులు వగైరాల సంఖ్యలున్న సి కాలంలో తెలుపవలెను. బి కాలంలో, తెరవకుండా పూర్తిగా వున్న బేలుల మొత్తముసంఖ్యలు తెలుపవలెను.

డీలరుయొక్క గుర్తింపువున్న దేరియాకు సంబంధించిన టెక్స్టయిల్ కంట్రోలు ఆఫీసరుగారికి 1944 సెప్టెంబరు 10-వ తేదికి మించకుండా చేరులాగున రిటరను, డుప్లికేటుగా పంపవలెను.

ఎస్. వెంకటేశ్వరన్,
ప్రొవిన్షియల్ టెక్స్టయిల్ కమీషనరు.

కథలుగాథలు

2 వ పేజీ తరువాయి

వైతులను పోగుచెయ్యగలందులకున్నూ గ్రామపాలాలకు నీటిసరఫరా చెయ్యగలందులకున్నూ కట్టుబడి బంధ్రోతుల కిచ్చేయీనాము.

కట్టుకొడిగె

గ్రామసముదాయానికి ఉపయోగించే చెఱువులు దేవాలయాలు సత్రాలు మొదలైనవాటిని నిర్మించినపనివాళ్లకిచ్చేయీనాము.

దశబంధము

గ్రామస్థుల ఉపయోగం నిమిత్తం తవ్వబడిన చెరువులు వగైరాలు శాశ్వతంగా వుండగలందులకు వాటిమరమ్మతులకోసం ఏర్పడిన మాన్యం.

రెల్లుగడ్డి (నావలు) మాన్యం

నదులు కాలువలుగట్లు తెంచుకొని గ్రామంలోకి పొర్లివచ్చి గ్రామాన్ని పాడుచెయ్యకుండా కట్టలను భద్రంగా కాపాడడానికోసం రెల్లుగడ్డిని పాతిగలబందులకు ఇచ్చేమాన్యం.

పోతులయీనాము

గ్రామ చెరువులకు కాల్వలకు చిల్లరమరమ్మతులు చెయ్యగలందులకు పనికివచ్చేమాన్యం.

పడ్డెమాన్యం

గ్రామ చెరువులు తప్ప మరమ్మతు చెయ్యగలందులకు పడ్డెవాళ్లకిచ్చే యీనాము.

నిర్గంటి

గ్రామంలో పల్లంసానుకు కావలసిన నీటిని సక్రమంగా సరఫరా ఏర్పాటులు చేసే వుద్యోగికిచ్చే మాన్యం.

స్థలంకానలి

గ్రామంలో పొలాలమీది కుప్పలను ఎవరూ ఎత్తుకునిపోకుండా కావలియుంచిస్తులను పనూలు చేసేనాఖరు కిచ్చేమాన్యం.

గ్రామపారిశ్రామికాభివృద్ధి కోసం.

మేటి

కొత్త వైతుకుటుంబాలు గ్రామంలోకి వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకోగలందులకు వారిని ప్రోత్సహించడం కోసం యిచ్చేమాన్యాలు.

జూలాహాటగారు మాన్యం

నూలుబట్టలు నేసేవాళ్లకు గ్రామంలో స్థిరనివాసం ఏర్పరచుకోగలందులకు వాళ్లను ప్రోత్సహించడాని కిచ్చేమాన్యం.

నంగువలి

ఒకగ్రామానికి సమష్టిహక్కుదారులైన కుటుంబములవారు దానిని విడివిడిగాగాక ఉమ్మడిగా వుంచుకొని సాగుచేస్తే శిస్తుల వసూలు మొదలైన కార్యాలు సులభంగా వుంటవి గనుకను, వ్యవసాయం లాభకరంగా వుంటుంది గనుకను, అలాంటి ఉమ్మడిసాగును ప్రోత్సహించగలందుల కిచ్చేమాన్యం.

పేటగాడు యీనాము

ఒకబస్తీకి దగ్గిరలో బజారూంతా జరిగే ఒకగ్రామంలో నేతగాండ్రు వచ్చి స్థిరనివాసం ఏర్పర్చుకోగలందుల కిచ్చిన మాన్యము.

దరిద్రనారాయణ ప్రీత్యర్థం సదావృత్తి

గ్రామంలోకి వచ్చేబీదబాటసారులకు అన్నము పండుకోగలందులకుగాను వారికి బియ్యము మొదలైన ఆహారపదార్థాలు ఇవ్వగలందుల కేర్పడిన మాన్యము. ఇవి కేవలమూ బ్రాహ్మలకు స్వయంపాకా లివ్వగలందుల కేర్పడినవికావు. అష్టాదివర్ణాలవారికి సన్యాసులకూ సదావృత్తి యివ్వగలందులకే ఈమాన్యాలేర్పడినవి.

అన్నకావడి యీనాము

అనేది కొప్పధర్మదాయం. ఒకకావడి పేరుకొని గ్రామంలో తిరిగి అన్నంపోసుచేసి దానిని తీసుకునివెళ్లి బీదలకుకుంటికుర్రవాళ్లకు అన్నప్రదానం చెయ్యగలందులకేర్పడిన మాన్యము. ఇది దరిద్రనారాయణ ప్రీత్యర్థమిచ్చిన ఈనాములే.

అంబలి యీనాము

అంబలి పొయ్యడానికి 'అంబలి' మాన్యాలుకూడా అన్నకావడియీనాముల వంటివే.

చలిపందలి

(చలివేంద్రం) యీనాములు

వేసవికాలములో నూతులు కారుపులు లేని రహదారులలో చలిపందిండ్లు నేర్పరచి బాటసారులకు మజ్జిగమంచినీళ్లు పొయ్యగలందుల కేర్పడిన యీనాములు. జాతిమతకుల వివక్షతలతో నిమిత్తం లేకుండా ఆర్తులకు అన్నోదకాలిచ్చి కాపాడడమనేది అనుస్యూతమైన ధర్మంగా వుంటూ వున్నది.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిద్రాల్పత, నిస్సత్తువ, పుష్పదోషము, అతిమూత్రమును హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బీరు. 1/12. వి. పి. రు. 0-9-9. శ్యాటలాగు ఉచితము.

పి. శి. ఏ అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరి దేవి, (నెల్లూరుజిల్లా)
కుదరాపు బ్రాంచి:—7, కీనుమొదలివీధి, జార్జిటౌన్.
పెట్టె టాక్స్ ఎదురుగ.

గాంధీగారి సూచనలు

3-వ పేజీ తరువాయి

పైనచెప్పబడిన డొమినియనుస్టేటును ధరతీర్పమునకివ్వబడును. (6) యుద్ధానంతరము క్రొత్తరాజ్యాంగవిధానము అమలులోకి వచ్చేవరకు పైనచెప్పబడినవి అమలులో నుండును. ఇవి క్రిప్సుగారి ఆభరుమరతులు.

కాంగ్రెసునాయకుల పరతు లేమనగా (1) ఇండియామంత్రిమండలి పెత్తనమును పూర్తిగా తీసివేయవలెను. (2) దేశరక్షణ శాఖతోకూడ అన్నిప్రభుత్వశాఖలును గవర్నరుజనరలుయొక్క ప్రభుత్వమునకు పూర్తిగా వశపర్చవలెను. (3) అన్ని ప్రభుత్వ శాఖలును లెజిస్లేటివ్ ఎస్సెంబ్లిలోని ఎన్నికసభ్యుల విశ్వాసపాత్రమైన మంత్రులక్రింద నుండవలెను. మంత్రివర్గములో దేశరక్షణ శాఖామంత్రికూడ నుండును. (4) గవర్నరు జనరలు ఇంగ్లాండులోని రాజుగారివలె మంత్రివర్గపుసలహాపైన పూర్తిగ నడచుకోవలెను. దీనిపేరు కాబినెటుపాలనము. (5) యుద్ధము జరుగుచున్నంతకాలము యుద్ధమును సాగించే అధికారముమాత్రము సర్వసేనాధిపతిచేతిలో నుండును. యుద్ధకాలములోమాత్రము సర్వసేనాధిపతి మంత్రివర్గములో నొక అసాధారణసభ్యుడుగ నుండును. (6) యుద్ధము ముగయగనే ఆ అధికారమంతయు దేశరక్షణశాఖామంత్రికి మరల వశమగును. అప్పుడు సర్వసేనాధిపతి మంత్రివర్గములోనుంచి తొలగి మంత్రివర్గమునకు లోబడియుండును. (7) ఈజాతీయప్రభుత్వము యుద్ధానంతరము క్రొత్తరాజ్యాంగవిధాన మమలులోకి వచ్చేవరకు సాగుచుండును (8) ఈ ప్రకారము క్రిప్సుగారు వప్పుకొనినచో కాంగ్రెసు ముస్లింలీగు మొదలైన ప్రధానరాజకీయపార్టీల ప్రతినిధులుగల జాతీయప్రభుత్వ మేర్పరచెదము. ఇది కాంగ్రెసువారి పరతులు. నిజమైన స్వరాజ్యాధికారము తాము తెచ్చినామని ప్రజలకు చూపి అట్టి స్వరాజ్యరక్షణార్థము ప్రజల మాన ధన ప్రాణములను అర్పణచేయవలసినదని అఖండమైన ప్రబోధముగావించుటకు నిజమైన అధికారముగల జాతీయప్రభుత్వస్థాపన మావశ్యకమనియు వట్టి ఎజ్జిక్యూటివ్ కౌన్సిలువలన అట్టిపని సాధ్యముకాదనియు కాంగ్రెసునాయకులు క్రిప్సుగారికి తెలిపిరి. కాని క్రిప్సుగారు నిస్పృహతను వెల్లడించిరి. ఏప్రిలు 10-వ తేదీన రాజీకుదరదని ఆఖరుగా నిశ్చయమై కాంగ్రెసు వర్కింగు కమిటీవారు క్రిప్సు ప్రతిపాదనలను తిరస్కరించుచు నొక తీర్మానము గావించిపంపిరి. ఏప్రిలు 11-వ తేదీన క్రిప్సుగారు వెడలిపోయిరి.

ఇప్పుడు మహాత్మాగాంధిగారు బ్రిటిషు ప్రభుత్వమునకు తెలిపిన రాజీసూచనలకును అప్పుడు కాంగ్రెసు వర్కింగుకమిటీవారు క్రిప్సుగారిని కోరినవాటికిని ఎట్టిభేదము లేదు. మంత్రివర్గము గవర్నరుజనరలు నియమించునదిన్ని ఎసెంబ్లీవలన విశ్వాసరాహిత్య తీర్మానమువలన పోవునదిన్నిగాక అనగా బ్రిటిషు మంత్రివర్గమును బోలినదిగాక, స్విజర్లాండులోవలె యావస్తు లెజిస్లేటివ్ ఎస్సెంబ్లివలన ఎన్నుకొనబడి ఎప్పుడుపడితే అప్పుడు తీసివేయబడుటకు వీలులేక ఎస్సెంబ్లీయొక్క గడువుకాలమువరకు నిలచియుండునదిగా నుండవలెనని ఇప్పుడు మహాత్మాగాంధిగారు సూచించినటుల కనపడుచున్నది. యుద్ధానంతరము పూర్తియైన స్వతంత్రము భారతదేశమునకు రావలెనని వారు స్పష్టముగా చెప్పినారు. హిందూదేశములోని రాష్ట్రములును సంస్థానములును భారతీయ ఫెడరేషన్‌లో చేరక విడిపోవు స్వయం నిర్ణయాధికారమును క్రిప్సుగారివలె తానంగీకరించుననియు తనకును క్రిప్సుగారికిని అది ప్రధాన భేదమనియుకూడ గాంధిగారు స్పష్టీకరించినారు. జాతీయ స్వతంత్ర సంపాదనకొరకు కర్తవ్యపరమైన హిందూముస్లిం ఐక్యత వేరువిగముగా కుదురునటుల కనపడనందున, యుద్ధానంతరము పూర్ణస్వతంత్రముగా రాగనే ముస్లిములు అత్యధికసంఖ్యాకులుగ నున్న ప్రదేశములలోని ప్రజలు భారతీయ ఫెడరేషన్‌లో చేరుటకు ఇష్టములేదని తమ ఓట్లువలన నిర్ణయించుకున్నచో ఆప్రదేశములను భారతీయ ఫెడరేషన్‌లోనుండి వదలివేసెదమని గాంధిగారు జిన్నాగారికి రాజీమరతుగా సూచించియున్నారు. గాంధిగారు త్రికరణశుద్ధిగా అఖండ హిందూస్థానమునకే పూర్ణమైన స్వతంత్రమును కోరుచున్నారు. రాష్ట్రములకును సంస్థానములకు అఖండహిందూస్థానములో చేరకపోవుటకు విడిపోవుటకు స్వయం నిర్ణయహక్కును అంగీకరించుట లేదు. కాని హిందూముస్లిం సఖ్యతకొరకు మాత్రము ఆఖరుకు ఆముస్లిం ప్రజలధిక సంఖ్యాకులుగనున్న భాగములు విడిపోవుటకైన ఒప్పుకొని రాజీపడుటకు సిద్ధపడుచూపినారు. ఈ విషయములో జరుగనున్న గాంధి - జిన్నాగార్ల సమావేశముయొక్క కర్తవ్యపథమునకైన దేశమంతయు ఆత్రతతో ఎదురుచూచుచున్నది. (సశేషము)

నవయౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసిని యుక్తమైనదనుటందు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. దర్బారు. 1. మదనమంజరీఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు.
ఏలూరు:—రాయస్ మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—లాంకే (పేడింగు కంపని.
తాడికొండ:—నేటికు డాక్టర్, పాపకాలువారు.
లక్కారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్లిబజారు.
తిరుపతి:—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గాంధిరోడ్
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

గానవిశిష్టత్వము

[3 వ పేజీ తరువాయి]

'వైణిక గాయక గరుడహనుతి పురభైరవీ నుత గోపికామనోహర'

అని 'బాలగోపాల' అనెడి భైరవీరాగము లోని కీర్తనయందు భగవన్స్తుతిగావించి గీతవాద్య త్రైకళగానము భగవదావిర్భూతమని ప్రశంసించుచున్నట్లు వ్యక్తమగుచున్నది. మఱియు 'రహిమీఅ జంత్రగాత్రముల తాల్లరగించు, విమలగాంధర్వం జవిద్దెనూకు' అనెడి ఆంధ్రకవితాపితామహుని చాటూక్తి జంత్రగాత్రైకళగాన ప్రాశస్త్యమును తేటతెల్లం బొగడుటయేకాక శిష్టాచారమును జాటుచున్నది.

ఇట్టి శాస్త్రాచారప్రసిద్ధమగు జంత్రగాత్రైకళగానపద్ధతి నిన్న మొన్నటివఱకును దాక్షిణాత్యులలోనను ఆంధ్రులలోనను నన్నట్టుచున్నది. ప్రసిద్ధులగు శ్రీకారుకూడిసోదరులును, శ్రీపిణాకపాణిగారు అను నామెయగు దాక్షిణాత్యులలోన వైణిక గాయక నల్లోకులు గవిరాజిల్లువారు. శ్రీపిణాసంగ మేశ్వరశాస్త్రి ప్రముఖులసేకులు మన యాంధ్రులలోన వైణికగాయకసుప్రసిద్ధిని వహించిన గాయకోత్తములు. ఇక 'వాయులీనవాద్యము (ఫిడేలువాద్యము) ప్రప్రథమమున మనభారతదేశమునకే 'రావణాస్త్రము' అనెడిపేరుతో నుద్భవించి కాలక్రమమున బల్చిమదేశమునకుఁ బ్రాకియిప్పటి సమగ్రరూపమున నన్నటందయారై పాశ్చాత్యనామముతోఁ బాశ్చాత్యవాద్యముగ మన దేశమునకు మరిడివచ్చి ముఖ్యముగా 'కర్ణాటకగాన ప్రపంచమున రాజ్యమేలుచున్నది' ఇదమిత్థమని ఈవ్యాసకర్త ఆంధ్రపత్రికాముఖమున నిశ్చయించియుండెను. ఈవిషయమును విపులపర్చి శ్రీ కె. వి. యస్. యం. గిర్మాజీరావుగారొక పొత్తము వ్రాసి ప్రచురించియున్నారు. అందేయొకటి రెండు స్థలములందో తప్పదక్కిన వ్రాతయంతయు సుసమంజసముగనే తోచుచున్నది. ఈవాద్యము 'వయొలిన్' అని పాశ్చాత్యులిడినా మనున కనురూపముగ సదృశశబ్దసామరస్యముగలదగుటకై 'వాయులీనము' అని యీ పదమిచ్చువారు.

వ్యాసరచయిత పేరడి యున్నాడను. అది బహుళ యిప్పటికి రూఢమైనది.

ఇప్పుడు మున్ముందుగ ద్రవిడదేశమున దినమతియగుటచే వచ్చిన గాయకులు దానికేపట్టి ప్రసిద్ధిగహించిన కొడగిరిః అట్టివారిలోన (1) వడివేలు. (2) పాన్నుసామి (3) పుదుకోట నారాయణస్వామయ్యరు (4) చియాళి నారాయణసామిపిళ్లై (5) కరూరు దేవుడయ్య మున్నగువారు బహుప్రతిభావంతులుగఁ బేరొందిరి. అట్టివో శ్రీతిరుకోడికావల్ కృష్ణయ్యరుగారందు సంపూర్ణసిద్ధి వడసి అప్పటికిని ఇప్పటికిని మఱెప్పటికిని అప్రతిమాన వైదుషీ ప్రాభవు లనఁదగు కోలింపువారు. శ్రీతిరుచునాపల్లి గోవిందసామిపిళ్లగారును శ్రీకృష్ణయ్యరుగారు జీవించియున్న కాలమునసే ఆవాద్యమునకు అపూర్వమాధుర్య ప్రాచుర్యాదులు గల్పించి అసమానకీర్తి గడించిరి. వాద్యసమగ్రత్వమున అనఁగా పర్వశోముఖవా గగయక్షణ్ణ మాది ప్రపారణంబును వైదుష్యమునను శ్రీ కృష్ణయ్యరుగారును, శ్రుతిశుద్ధత మాధుర్యము మున్నగు విశేషములందు శ్రీపిళ్లగారును సార్వకాలిక ప్రమాణభూతులుగ నెంచఁదగువారు. ఇటులనుటచే శ్రీ కృష్ణయ్యరుగారి వాద్యమందు శ్రుతిశుద్ధత మాధుర్యము లేకుండెనని యనుకోగిట్టరు వారి సర్వశోముఖపాండితీసముద్రమందిట్యునినదీప్రాయములై అంతర్భూతములగ నుండెనని తాత్పర్యము. అటులనే శ్రీపిళ్లగారును అపారపాండితీ విరాజమానులే నుండు. ఇట్టివారుమనుగాత్ర గానమునఁ బాండితివహించినవారు కారు. బహుశః వారలగాత్రము సుశరీరలక్షణో పేతముగాకుంటచే వారు గాత్రగానము నభ్యసింపకుందురు. అటులనే వారితర్వాతివారు నిప్పటి ప్రసిద్ధ వాయులీనవాద్యకులు శ్రీ కరూరుపాపయ్యరు (వీరాంధ్రులే) శ్రీ రాజమాణిక్యంపిళ్లై శ్రీమైసూరు చౌడయ్యగార్లు లోనగువారు వారి పూర్వులనే అనుకరించు కేవల వాద్యకులుగనున్నారు. మఱ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు గాత్రసంపదగలవారు కాకుంటచేఁ గాబోలు ద్రావిడుల వరవడినే స్వీకరించి కేవలవాయులీన వాద్యకులుగ మాత్రము కీర్తి గడించిరి. (సశేషం)

రీటా
తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలువాడి గుణమునుపొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రయోజనారకను వెల సీసా 15 అణాలు.

రీటా
హెయిర్ టానిక్

మీ చెక్కిళ్లలో ఆవికాసము

పొందుటకోసము మీ చెక్కిళ్లలోని వికాసమును హరించివున్నట్లయితే

వింకోలా

వాడిచూడుము. అది అరిగిపోయిన పౌదలను బలపరచును. దేహమునకు పటుత్వము చేకూర్చి మనసునకు సంతోషమిచ్చును.

SPW
STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA
ST-12

మద్రాసుకు డిపో మేనేజరు: వి. పి. శివంగారు, 114, సైనియప్పనాయకోవీధి, పి. టి. మద్రాసు.

ఆ పోర్కూరు

'తామసపురాణాలు'

అన్నదే యిప్పుడు ఆయీవాదాలు చాలా తగ్గినాయికాని రెండుమూడు శతాబ్దాలనాడు యీవివాదాలు యిప్పటిఖండాంతరయుద్ధాలవలె వుండేవని తోస్తుంది. అప్పటిరాజులు హైందవులగుటచేత వారు కూడా పూర్తిగా యీవివాదాలలో పాల్గొనేవారు. కృష్ణరాయల ఆముక్తమాల్యదవల్ల యీఅంశం గోచరిస్తుంది.

పాండురంగ మాహాత్మ్యం

కూడా ఆయీవిషయాన్ని సూచిస్తుంది. కృష్ణదేవరాజు కాకపోయినను మంత్రి కనక తత్తుల్యుడే. యీ వేదాద్రిమంత్రి యే రాజువద్ద మంత్రిత్వం చేశాడో గ్రంథపీఠికవల్ల బోధపడడం లేదు, కాని వొకపద్యంలో "॥ ॥ ... పెదసింగభూపాలు శ్రీశ్రుతైశ్రుగాల్చి వేదాద్రి నిత్యోత్సుల దనర్చు"

అని వుంది కనక యీ వేదాద్రిమంత్రికి ప్రభువు పెదసింగభూపాలుడు. అన్నంతవఱకు తెలుస్తుంది. ఆసూపాలునిరాజ్యమే ప్రాంతంలోదో; దానికి ప్రధాననగరం యేదో తెలుసుకోవడానికి ఆధారాలు యీ

మహాత్మ్యంలో

లేవు: మంత్రిపదం సంబంధించి కనక అదిరాజుని ఆకర్షించి తీరుతుంది. పీఠికలో వున్న పద్యంవల్ల రాజుగారిపేరు మాత్రం తెలిసింది. మనకి; ఆయీసింగభూపాలుడుగారి ప్రభుత్వకాలం తెలిస్తే దాన్ని బట్టి—

"తాదుతోదబ్బనం" —

గా రామలింగం యేకాలంవాడో సులువుగానే తెలిసేది. ఆలా తెలియడమంటూ వస్తే

రామలింగం

కృష్ణరాయలసభలో ముక్కుతిమ్మనాదులతోపాటు వున్నాడా? లేదా అనే సందేహం క్షణంలో తీరుతుంది.

॥ ఆరవి వీరభద్రచరణాహతి దుల్లిన బోసినోటికి స్నేహదు రామలింగకవి నేరి చెఱబో; మన ముక్కుతిమ్మన క్రూరపదాహతిం దెగిన కొక్కిరిపంటికి దుష్పికొమ్ము పట్టుగా రచియించినాడు కవి గానని చోరవి గాంచ నేర్చునే?"

అనేపద్యంవల్ల రాయలసభలో రామలింగానికి పోటున్నట్టు కనపడుతుంది. యిందుమతీపరిణయంలో పుదాహరించుకొన్న కుమారధూర్జటిపద్యం చూస్తేకూడా పైసంగతి బలపడుతుంది—

॥ స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేల కర్ణికో! అతులితమాగుణీమహిమ నా మునుమీ పెదతాత చాల సన్నుతిగన్నె గృష్ణరాయలమనోజ్ఞసభన్"

అన్న పద్యంలో వున్న ప్రశ్నకు జవాబు—

॥ తెలిసెన్ భువనైకమోహనోద్దీత సకుమార వారవనితా జనతా ఘనతాపహార సంతతమధురాధరాక్షర సుధారసధారలు స్రోలగాఁ జుడీ"

అని రామలింగం చెప్పినట్టే విశ్వేశ్వరం పర యిప్పటికీ చెప్పుకుంటూ వున్నారు. యింతే కాదు. రామలింగమేమో?

ముక్కుతిమ్మన్న ముద్దుముద్దుగా యేడిచాడు. అల్లపాని పెద్దన్న అంతంతగా యేడిచాడు. బట్టునావుగుమని ఏడ్చాడు;

అని యేదో ప్రస్తావిస్తూ రాయలవారి సభలో వికటప్రసంగం చేసేటప్పటికి రాయలవారు—

"సశే" వారిమాట అలావుంచుదాం, నీ పేలాయేడుస్తావో? యేడ్చి చూపించు"

అని ప్రశ్నించేటప్పటికి రామలింగం ... భూపాలైకరాగమ్ముగనన్.

అని గుట్టుగుదకు శ్లేష (భూపాలఅంటే; రాజు ఆకేరుగల రాగం,) పచ్చేటట్టు చెప్పి రాయలను మెప్పించి గౌరవం పొందినట్టు చెప్పుకోవడంవుంది. కాని యీవిషయం రాయలవారికి రామలింగం సమకాలీనుడు కాకపోయినా రామలింగం కాలంలో మఱొకరు (రాజే కానక్కఱలేదు) రామలింగం చేసిన ఆక్షేపణమీద ప్రశ్నించినప్పుడు తన కవితాతిశయాన్ని చూపించాడన్నదీ సరిపోతుంది. ఆయాకాలములలో జరిగినసంగతులు యెప్పటి కప్పుడు వ్రాసిపెట్టకుంటే కష్టంవుండరుగాని అలా పెట్టుకోక—

సింహావలోకనం

చేసి వ్రాయవలసివస్తే యథార్థం తెలుడం కష్టసాధ్యం. యీ బాగాలు చారిత్రికదృష్టితో విమర్శించే వారిని గాని కవిత్వపురసారసములనుగూర్చి విమర్శించేవారిని కావుకనుక సుళ్లాప్రధానాంశాన్ని పుపక్రమించి వ్యాసం పుపసంహరించే మార్గం చూస్తాను—

పాపపూరుగుమాం బబూపంచఁజేసి, పటాపంచకశబ్దాన్ని తలచుగా కవులు బహుపచనాంతంగా పాడుతూన్నారు. కనక శంకకవకాశంవుంది. కాని, వట్లు పనయిరాశబ్దాల మాదిరిని,

పంచ

శబ్దం నిత్యబహువచనం కాదు గనుక శబ్దతత్వమెఱిగిన రామలింగకవి అవిభంగా ప్రయోగించాడని నే నమకుంటాను—

'పాండురంగఁడు'

ఇది యీగ్రంథకర్తకు సప్రసిద్ధనామంగా వాడే.—

రామలింగఁడు

కంటిది. అది కుదిరితే యిది కుదురుకుండి. ఇది కుదిరితే అది కుదురుకుండి తథాద

తెనాలి రామలింగకవి కవిత్వం 9

తీగతీస్తే డొంకకదులుతుంది

శ్రీ చెల్లపిల్ల వెంకట శాస్త్రి, శతావధాని

"ఉన్యోన్యాశ్రయ సంపర్కుః, లింగ, రంగ, శబ్దాలు. సంస్కృతమనుకొంటే.

'పాండురంగడు రామలింగుడు, అని ఉకారవిశ్వం కావలసి వస్తుంది. శాస్త్రమ్మట దేవుఁడెటుఁగనుగాని, ఉకారఘటితరూపాలు సహృదయులు దోషగించుకుంటారు. రామలింగశబ్దానికి-

రామలింగము

అనే - అమహద్రూపం లోకప్రసిద్ధం. శైవులు పెట్టుకొనే పేర్లన్నీ అమద్రూపాలుగానే (బ్రహ్మయ్యలింగం శరభియ్యలింగం) వుంటాయి కాని, దుర్జ్ఞేయఘటితంగా బ్రహ్మయ్యలింగుఁడు లేదా! లింగుఁడు) వుండవు. యిది సర్వానుభవసిద్ధం. దుర్జ్ఞేయం చేరిస్తే యింకో చిక్కు—

వెంకిఁడు, పుల్లఁడు, రాగఁడు

వగయిరాశబ్దాల మాదిరిని నీచత్వ బోధకాలుగా పరిణమిస్తాయి. శ్రీ వైష్ణవులు రంగేశ్వరునియందు పరమభక్తులై యుండిన్నీ

రంగఁడు

అని వాడడం వుంది. దీన్నిబట్టి అది నైచ్యాన్నే కాక భక్తినికూడా బోధిస్తుందని తెల్పిది. పదవులుకొందఱు.

రంగా ? నీకిదేమంగళం

కస్తూరిరంగా ? కావేటిరంగా" నీకిదే" యీ "రంగా" సంబోధన తెలుఁగనుకొనే వారికి కుసురము మగశబ్దానికి సంబోధన

మగఁడా ?

అని అవుతుంది గాని, మగా! అనికాదు. దీనితోపాటుగా అల్లుఁడు కొమరుఁడు మన యిరాలు చూచుకోండి—

క॥ మరుఁడా ? గరుడాసుని కొమరుడా" అని మహాకవిప్రయోగము. అందుచేత—

రంగశబ్దం

సంస్కృతమే అనుకోవాలి. అపద్ధతిని,

రంగా ? మంగళం

కుదురుకుంటిగాని రంగఁడు ప్రయోగం కుదరదు. (సేయ సుభియతః పాఠారజ్జు) యింకో శంక మంగళశబ్దానికి తన్నూ—

కావేటిరంగా !

అనే సంబోధనలో కావేరీశబ్ద (కవేరస్య సునేః అపత్యం కావేరీ నామనదీ) గత రీవర్ణమునకు ఏఱుశబ్దానికి వచ్చే ఔపనిషత్తి కనికారం టి. అనేది చేరకం విచార్యం. ఇది విచారణాంతరం. తీగె తీస్తే డొంక కదులుతుంది. అసమగ్రమైన మనతెలుగు వ్యాకరణాలు చేత పుచ్చుకొని యీశబ్దాలు సాధిస్తాం,

"గ్రద్దనెక్కినవాఁడు లింగఁడు జొల్లి గ్రద్ద నెక్కినవాఁడు రంగఁడు"

మన అసమగ్రవ్యాకరణాలకు జంకి ఆయనగాని యీయనగాని దిగుతారా? అందుచేత రామలింగకవిగారి.

పాండురంగఁడు

పాండురంగఁడే కాని పాండురలుగుఁడు, యెన్నటికీ కాఁడని ఆంధ్రకవులలోకానికి నా విజ్ఞప్తి. ఈచర్చవల్ల తెలుఁగుకవిత్వానికి వ్యావహారిక ప్రసక్తితో యెట్టిచుట్టికంవుందో వ్యాకరణాలకు తెలుఁగుమహాకవులు యెంతవఱకు లొంగినన్తించారో యీలాటి చోట్ల లొంగితే వచ్చే చిక్కెట్టుకో కొంతేనా అవగతమవుతుందని నాఆశయం.

"తిరుమలేంద్ర శ్రీమహారాయనిన్, ఆ యీ వసుచరిత్ర ప్రయోగమునందలి—

రాయనిన్

అనే చోటకూడా యీలాటిచర్చే వుంది. అదిన్నీ ఎగఁదీస్తే గోహత్యా దిగఁదీస్తే బ్రహ్మహత్యగా కనపడుతుంది. లోకగతి దీన్ని గూర్చి యేదో వ్యాసంలో చర్చించివున్నట్లు జ్ఞాపకం. రామలింగంగారి భట్టుమూర్తిగాని ప్రాచీనులలో మఱకొందఱుగాని గ్రాంథికభాషాకవులే గాని వ్యావహారికభాషాకవులు కారన్నంతవఱకు నిర్వివాదాంశం. అట్టివారికి కొన్నిచోట్ల లోకవ్యవహారం అనుసరించడం తప్పిందికాదని తెల్పడానికి-

పాండురంగఁడు

అనే పదాన్నిగూర్చి యీనాల్గునూటలూ వ్రాయవలసి వచ్చింది. అసలు పుండరీకి కుఁడనే వాఁడు భక్తుఁడు. భగవతుఁడు దతనికి ప్రత్యక్షమై ఆతనికోరికను మన్నించి ఆక్షేత్రమందు నివసించడమే కాకుండా ఆతనిసేవతో ఆయీక్షేత్రం వ్యవహరించఁబడడానికూడా సరం ప్రసాదించాఁడు.

పుండరీక

శబ్దానికి రంగ శబ్దం చేరిస్తే

'పుండరీకరంగ'

శబ్దంగా తేలుతుంది. మళ్లా పృషోదరాది గణంలో చేర్చి రీక, శబ్దానికి లోపం చెప్పడమే కాకుండా పుండ శబ్దంలో వున్న ఉకారానికి ఆకారాదేశం కూడా చేస్తే చచ్చిచెడి చాయంగల విన్నపాలుగా

పాండరంగ

శబ్దం నిష్పన్న మౌతుంది. దానిలోవున్న డకారోపరిష్ఠమైన అకారానికి ఉకారాదేశంకూడా చేస్తే—

పాండురంగమూర్తి

ప్రత్యక్ష మవుతాఁడని తెల్పిది. యిప్పటికి యీచర్చ ఆపుతాను. [సశేషం]

రాక్షసిబొగ్గు—ఇనుము

శ్రీ లక్కరాజు రామచంద్రరావు

ప్రస్తుతం యంత్ర మహాయుగంలో ప్రపంచం నడుస్తోంది. యంత్రానికి జీవమిచ్చేవిబొగ్గు. అవయవ పోషణాన్నికూర్చేది ఇనుము. కనుక యంత్ర మహాయుగంలో ఏ దేశానికిబొగ్గు, ఇనుప సంపదలు విరివిగా ఉంటయో -- ఉండటమే కాకుండా ఉపయోగించుకో గలశక్తి సామర్థ్యాలు సంపాదించు కుంటుందో— ఆ దేశము సకల సౌభాగ్యాలతో తులతూగుతూ ఉంటుంది. అటువంటి దేశాలు కొద్దిగానే ఉన్నాయి. వాటిలో హిందూదేశము ఒకటి. ఈదేశపు అజ్ఞాత ఖనిజసంపద అనంతము; కాని ఉపయోగించుకోవడము తక్కువ. హిందూదేశములో 50 లేక 60 వేల మిలియను టన్నులబొగ్గు భూగర్భపుం దున్నదని అంచనా వేయబడినది. సాలీనా 28 మిలియను టన్నుల బొగ్గును త్రవ్వుచున్నారు. ఈ తీరున త్రవ్వితే సుమారు 3000 సం॥ల వరకు మనకిప్పు డున్నబొగ్గు నిశ్చింతగా సరిపోతుంది. బొగ్గు విషయంలో హిందూదేశం ఉత్పత్తి లెక్కలప్రకారం ప్రపంచంలో తొమ్మిదో స్థానం సంపాదించుకుంది.

ఇనుముకూడా బొగ్గువలెనే చాలాముఖ్యమైన ఖనిజం. అమెరికా సంయుక్తరాష్ట్రములు, ఫ్రాన్సుమినహా ఇండియాకున్న ఇనుపసంపదను మించినది ఏదేశంలోనూలేదు. మనదేశంలో లభించే ఇనుప ఖనిజంకూడా చాలాశ్రేష్ఠమైనది. సుమారు 80,600 మిలియను టన్నులశ్రేష్ఠమైన ఇనుప ఖనిజమున్నదని అంచనా వేశారు. నేడు సాలీనా సుమారు 3 మిలియను టన్నుల ఖనిజం మాత్రం త్రవ్వుచున్నారు. ఈ ప్రకారం 1200 సం॥ల వరకూ ఇనుపగనులు వట్టిపోవు.

ముఖ్యంగా బొగ్గు, ఇనుపగనులు విరివిగా హిందూస్థానంలో ఆంధ్రప్రదేశానికి గనులు దగ్గిర దగ్గిరగా కూడా ఉండడంవల్ల చాలా లాభంఉంది. బెంగాలు, బీహారురాష్ట్రములలోని రాణిగంజ్, ఝరియా, బొకారో, కరణపురగనులు చాలాముఖ్యమైనవి. మధ్యపరగణాలు, హైదరాబాదు సంస్థానం, ఒరిస్సా, రాజపుతానా, అస్సాము, పంజాబులోకూడా బొగ్గును త్రవ్వుచున్నారు. ఒక్కఝరియా, రాణిగంజ్ గనులనుండే, మనదేశంలో ఉత్పత్తిఅయ్యే దానిలో 72% బొగ్గు త్రవ్వుచున్నారు. ఇనుముకూడా బెంగాలు, బీహారు రాష్ట్రములలో విరివిగా లభ్యమవుతుంది. సింగభూము, బోణ, మయూరభంజరాష్ట్రములలో ప్రసిద్ధికెక్కిన ఇనుపగనులున్నవి. మధ్యపరగణాలలో బస్తరు రాష్ట్రములోను, చాంద్, నందగిల్లాలలోను, మైసూరు రాష్ట్రములలోనుకూడా ఇనుము లభ్యమవుతుంది.

హిందూదేశములో లభ్యమయ్యేబొగ్గులో 40% ఫ్యాక్టరీలు, 32% రైల్వేలు ఉపయోగిస్తున్నాయి. మనదేశంనుండి నిలోను, మెదలైనవి కొద్దిగా బొగ్గులను కొంటున్నాయి.

నాలుగు సంవత్సరాల క్రిందట నిత్యదృశ్యం

ఇటువంటి వేడుకలకు పెట్రోలు, తత్సంబంధమైనవి చాలా భాగం కారణాలు. అవి, మోటారులో పెట్రోలు, లూబ్రికెంటు సూనెలు, పైపుల వుత్పత్తికి సాల్వెంట్ ఆయిల్, కార్బన్, రోడ్లదూడ బిటుమెన్. పొదుపు యుద్ధకాలపు అవసరం. మిత్రరాజ్యాల సైన్యాలకు పెట్రోలు ప్రవాహంగా పోయితీరాలి. అతి క్లుప్తంగా వుండడం అలవరచుకుంటే మనలో ప్రతి వొక్కఁడూ శత్రు పరాజయానికి దోహదం చేసినవారమవుతాము. మళ్ళీ మంచి రోజులు రాగానే ఉత్తమరకం పెట్రోలు మొదలైనవి ఆసేతుహిమాచల పర్యంతం కావలసినంత లభించేటట్టు బర్మా-షెల్ వారు శక్తివంచన లేకుండా పాటుపడుతారు.

బర్మా - షెల్ వారి ప్రకటన

BSGK 69

గురజాడ అప్పారావు

శ్రీ క్రొవ్విడి రామం

మోతీమహాలు సరస్వతీ మహాలుగా పరిణమించిన రోజులవి. విద్వద్రాజశిఖామణులైన ఆనంద గజపతిరుపోరాజులుంగారి ఆస్థానంలో వాగ్దేవతనడిచే కళలతోనూ ప్రకాశిస్తూ, సలీలాసంగా విరాజించేది. నిత్యమూ కులంగప్రజ్ఞాసమన్వితులైన పండితులూ, రసికతనెక్కిన కవులూ, సూరిదభోజోయోగ్యంగానూ, రాజసభారమ్యంగానూ, శాస్త్రచర్చలూ, సాహిత్యప్రసంగాలూ చేస్తూవుండేవారు. అప్పుడప్పుడు చిన్నయసూరి గీసిన గీట్లు బాటసంగా, శతావధానాలు, సమస్యాపూరణాలు, ఆశుధారలు యింక యెన్నో క్షణక్షణానికి అనిర్వచ్చోక్తిలో పరపరంపరలుగా దొర్లిపోయేవి.

సరికొత్త ఫక్కీనాటకం

ఒకనాడు సరికొత్త ఫక్కీలో రాసిన నాటకాన్ని ప్రభువులు కృతిపుచ్చుకుంటారని బంకుచర్లగారి కబుర్లుపుట్టేయి. సాయంకాలంతా అత్యుత్సాహంతో, ఉత్కంఠతో సంతోషంతో యెదురుచూస్తున్నారు. ఇంతలో బక్కపలచని మనిషి మీసాల సవరిం చుకుంటూ, ప్రభువుకి యెదురుగా ఆసీనులయేరు. అదులు ఆయనవైఖరీ చూసే చాలామంది చకితులైనారు. అది వేసంకాలమైనప్పటికీ ఊలు పొట్కామీద నల్లని పొడుగాటిగోటు తొడుక్కుని ఒంటినిండా శాలువ కప్పుకున్నారు. అయితే ఆ అర్ధనిమీలితనేత్రాలు, విశాలమైన ఫాలభాగం ఆయన సామాన్యుడు కాడని చెప్పకచెబుతున్నాయి. ఇంతలో అప్పారావుగారంటే అప్పారావుగారని సభలో తుణకాలం గుసగుసలు బయలుదేరేయి. "ఏమోయ్! మైకియల్ షేక్స్పియర్! మొఖం వేలవేసేవ్! పరీక్షపోయినట్టుంటే" అనే వాక్యాలతో కృతిప్రారంభమైంది. సదస్యులంతా సంద్రమాశ్చర్యాలతో వింటున్నారు. వారికి యెదురుగా కనపడే బొంకులదిబ్బే మెండటేరంగం. కళ్ళలో రంగోళీగా తిరిగే గీతిశకలు కళ్ళవాకిటకు. వాటి వాస్తవికజీవితప్రతిబింబం, లేశమాత్రమూ, హెచ్చుతగ్గులులేకుండా కృతిగా పలికింది. అంతేకాదు. కత్తిపోటుకంటుకూడా బలవత్తరమైన కలంపోటుతో కన్యాశుల్కపోషాన్ని యెత్తిచూపి సంఘానికి బుద్ధిచెప్పేస్తున్నారు. శర్మర్తకాలు, చేర్తకాలు, కపటశేఖరులు, సరశాటీలాలు, అగ్రహారాలు అన్నీ ఒక్కపెట్టున సంకుచుకుపోయినా రసపుష్టికి యెంతమాత్రం భంగంలేకుండా నాటకం అద్భుతంగా రక్తికట్టింది. ఇన్ని వింతపోకడలతో కృతిని నడిపించిన కవిపుట్టు పూర్వోత్తరాలు తెలుసుకోవాలని నాటి సభకు కొత్తగా వచ్చిన సభ్యులంతా తహతహలాడేరు. నాడే కాదు నేడుకూడా, వయసుమళ్లిన యేకొద్దిమందికోతప్ప గురజాడ అప్పారావుగారి జీవితచరిత్రలోని సంఘట్టనలు అందరికీ సమగ్రంగా తెలియవు. వారికి యెటువంటి అభిరుచులు వుండేవో, ఏవ్యక్తులతో సంప్రదించేవారో, వారి కళ్లముందు సంచరించే వ్యక్తులకీ పేర్లుమార్చి, చమత్కారాలుకూర్చి కావ్యజగత్తులో యేవిధంగా సృష్టిచేసేవారో కొత్త ముచ్చటిస్తాను. సంతులుగారి బరుకుబాటలో గడచిన మజలీలలోని కొన్ని విశేషాల్ని మనవి చేస్తాను.

అప్పారావుగారు రాయవరంలో వారి మాతామహుల యింటివద్ద దుందుభినామ సంవత్సర భాద్రపద శుద్ధ త్రయోదశి ఆదివారంనాడు జన్మించేరు. వారి బాల్యం అక్కడే గడిచింది. అప్పారావుగారి తండ్రిగారు వేంకటరామదాసుపంతులుగారు. వారు చీపురుపల్లిలో కొంతకాలం అమీనుగానూ, మరికొంతకాలం విజయనగరం సంస్థానం తాలూకు రివిన్యూ "సూపర్ వైజరు" గానూ, పని చేసారు. కాగా, కవిగారు పది సంవత్సరాలు వచ్చేవరకు చీపురుపల్లి లోనే వుండి, అక్కడే ప్రాథమికవిద్యను అభ్యసించేరు. తరువాత విజయనగరంవచ్చి, ప్రముఖవిద్యావేత్తలైన శ్రీ చంద్రశేఖరశాస్త్రిగారి యింట్లో బసచేసి, బి. ఏ. ప్యాసయేవరకు అక్కడే చదువుకున్నారు. 1883 లో డిగ్రీ పుచ్చుకుని స్వల్పకాలం గవర్నమెంటు యిలాకాని పనిచేసి, తరువాత ఆనంద గజపతి మహారాజావారి అధ్వర్యంపైన 1887 వ సంవత్సరంలో విజయదశమినాడు విజయనగర ఆంగ్లకళాశాలలో యింగ్లీషు లెక్చరరుగా ప్రవేశించేరు. ఎం. ఏ, బి. ఏ; విద్యార్థులకు ఆంగ్లోపన్యాసాలతోపాటు, కీగ్రీకు రోమను దేశచరిత్రలుకూడా బోధించేవారు. కాలేజీలో పనిపూర్తి చేసుకుని పంతులుగారు దర్బారులో జరిగే సాహిత్యచర్చలకు హాజరయేవారు. ఆరోజులలో మహారాజావారి ఆస్థానంలో యేర్పడిన "డిబేటింగుక్లబ్బు"లో హేమాహేమీలు వాదోపవాదాలు చేసేవారు. 1887 వ సంవత్సరం అక్టోబరు 7 వ తేదీన కోటలో జ్ఞానప్రదమైన సాహిత్యాను, శక్తివంతమైన సౌహార్దము, యీ రెంటింటిలో యేది వాంఛనీయము అని రొప్పవాగ్వాదం జరిగినట్టు పంతులుగారు డైరీలో రాసుకున్నారు.

1883 వ సంవత్సరం అగస్టు 16 వ తేదీన యీ డిబేటింగుక్లబ్బుకి అప్పారావుగారికి ఉపాధ్యక్షులుగా యెన్నుకున్నారు. ఏదైనా ఒకకార్యాన్ని నిర్వహించవలసి వస్తే దాన్ని కూడాటివేళ్లలోనుంచీ పరిశీలించడం వీరికి అలవాటు. అందుచేత వీరు ఉపాధ్యక్షులు కాగానే fractice of elocution, hints on elocution, Living authors, A look round literature, Analysis of English language, pleasures of desultery reading వంటి స్టుడెంట్సు డైరీలో రాసుకున్నారు. ఇవన్నీ యీయన తొలిదశలో రచనలకు సంగ్రహక ప్రయాణంచేసిన మనకు యీగ్రంథాలన్నీ వాతపురాణాలుగా కనపడవచ్చును. కాగా యీరచనలు యౌవనారంభ జోరబడక పూర్వం సాహిత్య వ్యవసాయంచేసేవారికి యివన్నీ అప్పుడే ఓనరచేసిచ్చినట్టి కొత్త ప్రచురణలు. ఆకాలములో విజయనగరంలో తెలుగుసోర్పు అనే పత్రిక ప్రచురింపబడేదానిలో యీయన తిరుచువ్యాసాలు రాసేవారు. ఈవిధంగా 9 సంవత్సరాలు ఉపాధ్యాయవృత్తిలో గడుపుతూ, కవిగారు భారతీ సేవచేసేరు. (సశేషం)

కావలెను

కొదిమంది మాట్రిక్యులేషన్ అసిస్టెంటు మాట్రిక్యులేషన్ కావలెను. కనీసజీతం తెలియపరచుమ దరఖాస్తులు పంపుకొనుడు. ఆసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్, మంగళగిరిపోస్టు.



చేతిమగ్గాలకు వుత్తమమైనది

సూలు వడుకుటకు పూర్వము సమానబలముగల నూళ్లు తీయుటకు వీలగునట్లుగా వుత్తమమైన ఈజిప్టు, భారతదేశపు పత్తి బాగుగా ఏరబడి ఐదారు సన్ననూళ్ల తయారు చేయబడినవి. ప్రత్యేక పనితన మవసరము లేకుండా, చేతిమగ్గాల వాడుదుర్యులకు తట్టుదుని మృదువైన మేలురకపు బట్టను తయారుచేయుటకు ఈ నూళ్లు అసమానమైనవి.

సింగిల్సు: బూడిదరంగును, తెలుపుచేసినవి. మెర్సిరైజేసినవి 60 నెంబరునుండి 150 నెంబరువరకు.

డబుల్సు: బూడిదరంగును, తెలుపుచేసినవి. మెర్సిరైజేసినవి 2/150 నెంబరువరకు.

నేత పనివారలకు అభిమానమైనవి.

ఖటావ్ అల్లిరదారములు.

నాలుగునుంచి లక్షవరకుమైరి. తెలుపుచేసినవి. రంగు చేసినవి. మెర్సిరైజు చేసినవి.

ఖటావ్ మెర్సిరైజింగ్ & డైయింగ్ కంపెనీ లిమిటెడ్, బైకుల్లా, బొంబాయి.

ఖటావ్

దువ్విసరి చేయబడిన సన్ననూళ్లు

మద్రాసు వెల్లింగ్టన్‌లో రాబోవు మార్పు

ఏకా నూన్

నటీనటులు:

మెహతాబ్, ఉల్లాస్, సాహు మోడక్, నిర్మల, జాగీర్దార్, ఏ. షా మొదలైనవారు.

61 యేండ్ల ముసలివంకను..... 13 యేండ్ల పడుచు పెండ్లాం కన

త్వరలో విడుదల కానున్న చిత్రములు

సరస్వతి-బెజవాడ, న్యూ అశోకా-మైసూరు, బాలాజీ-మెంగళూరు

కపూర్ చంద్ రిలీజు.

నెరసిన వెంట్రుకలకు పరమౌషధము

KALA TEL (Regd.)

కాలా తేల్ (రిజిస్టర్డు)

భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది. తెల్లవెంట్రుకలను సరిచేయగల పుష్టిగల ఔషధము. క్రమంగా వాడితే కుడుళ్ళనుంచీ నల్లని వెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలకుండా చేస్తుంది. సీసా 1-8 కు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకులు లంచరిబేట్లను కమిషనులవద్దను దొరకును. కాబట్టి ఇంగ్లీషులో వ్రాయుము.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

ఢిల్లీ కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీ వర్క్స్, సుత్తార్‌మండీ, లాహోర్.

[కథ]

ఉల్లా - సీదా

శ్రీజయంతి కుమారస్వామి

"నీ ఏడన్నాడో పాతికోటు యివ్వు మామయ్యా!" అని అడిగాడు సుబ్బారావు. ఈనాటి అడగడానికే అతను యిప్పుడు మేనమామ యింటికి వచ్చాడు. మేనమామ యెవరి రితోనో కులాసా కుచ్చి టప్పాలు, వాళ్ల ఆఫీసులో చమత్కారాలు మాట్లాడుతున్నాడు. ఆదివారం ఐతే-ఆకలి గూడా కాదల్లేవుంది. సుబ్బారావు ఓపిగ్గా ఖర్చుని అంతా చెల్లిపోయాక ఈమాట అడిగాడు.

"ఏంరో కథ?" అన్నాడు మామయ్య!"

"ఉద్యోగం వచ్చింది మామయ్యా!"

సుబ్బారావునుదురు ధళధళా మెరిసింది.

"ఎక్కడ్రా—"

"బ్రాంచిలో—"

"ఎన్నాళ్లురా? ఆక్టింగా?"

"ఏమో, ప్రొవిజనల్ వున్నాళ్లు!"

"జీతం—"

"పాతికే—"

మామయ్య చిన్న నిట్టూరుపు తీశాడు.

పాపం, ఆ అబ్బాయి నిన్న సాయంత్రం గూడా వచ్చి వెళ్లావండీ! అని యింటోంచి అత్తయ్యవొచ్చి, మాటకలిపి వెళ్లిపోయింది.

"వారే-కుదురుగా యీవుద్యోగం నిలబెట్టుకుంటా?"

—సుబ్బారావు చిన్నబుచ్చుకున్నాడు. మేనమామ అదిచూచాడు.

"వారే సుబ్బా. నీమంచికోసమే చెబుతున్నాను. వొళ్లుదగ్గిర పెట్టుకుని-జాగర్తగా పనిచెయ్యాలి, తెలిసిందా?"

సుబ్బారావు మందహాసం చేశాడు. అర్థమైంది అన్నట్లు.

"నువ్విదే కాదు ట్రా. వుద్యోగం చెయ్యటం—"

"అవును మామయ్యా?"

మేనమామకు ఫక్కున నవ్వువొచ్చింది.

"వారే సుబ్బా — తలబాకాచుట్టు కోవం చాతవునుట్రా?"

సుబ్బారావు చెల్లపోయి చూచాడు. అచ్చంగా అమ్మ నవ్వుతున్నట్టే వుంది. మేనమామంటే - అమ్మ - తరువాత అమ్మ అనుకున్నాడు.

"వారే సుబ్బా. నువ్వు యేమనుకున్నా సరే. నువుబాగుపట్టమే నాకోరికనిపింది. నిన్ను ఎత్తుకుమోశాను. నీ కక్కులు ఎత్తేశాను. నిన్ను ఆకిస్తూ - నీవు ఏడిస్తే - నేను ఏడిశాను. తెలిసిందా, నీవు ఖులాసాగా వుండటం, నువ్వు ప్రయోజకుడివి అనిపించుకోటం కన్న నాకొక్కటిలేదు లేదు. నీ యిష్టం వొచ్చిన కోట్లుతీసుకో—"

"ఆ అబ్బాయికి తెలీదుటండీ, లేవయ్యా, నువ్వుకూడా కాళ్లుకడుక్కో." అంది అత్తయ్య.

"నుతేం లేదురా! చిన్నప్పటినుంచీ అల్లరిపిల్లాడివి. నువ్వు యీకాస్తా కెళ్లకున్నావో నీ జీవితం హాయినిపడిం దన్న మాట. ఇక్కడ చెప్పిందో—"

సుబ్బారావు తలతిప్పాడు.

"సుబ్బా జీవితం అంటే ప్రతినిమిషమూ కష్టం-సుఖం తెలిసిందా. అందులో మన బోటివాళ్లకు. నువ్వు - నీ అల్లాయిపాటలూ అల్లరి వేషాలూ కట్టిబెట్టాలి. పిల్లల దగ్గర తేలికైనావో—"

"ఎందుకౌతాను, మామయ్యా!"

"అమ్మో అల్లా అనకు. వాళ్లు సహస్రాక్షులు. వాళ్లకు కాస్త అలుసిచ్చావో నిన్ను ఈకుక్క ఈకాళ్లోకుక్కతోకా లాగినిపిచి బెడతారు!"

"అల్లాగే—"

"అన్నింటికీ ముఖ్యం- కుదురుగా వుండటం!"

కుదురు! తనకు గ్రాహ్యకం తెలిసింది మొదలుకొనీ అంధరూ ఇదేపాట. తాను ఏనాడు కుదురుగాలేడు? కుదురుగా వుండటం అంటే 'సగం చచ్చినశవం' అని అర్థమైతే తాను అల్లాలేదు. తాను ఎవరికి 'హారం' చేశాడు? తానుగూడ కట్టుకోలేదూ, బీడీలు తాగడమూ, కిల్లీ కొట్లో అప్పుపెట్టడమూ తప్పయితే ఇవి మహామహా పెద్దలూ చేస్తున్న వేగా. డబ్బులేని వాడల్లా 'హానిచేశేవాడు' అనా? ఏమిటో ఈగోల. తనకెందుకు, తాను రేపటినుంచీ-టీచరు. తను లోకంలోంచి తప్పుకుని-అల్లాగే - సగంచచ్చినట్లే అఘోరించబోతున్నాడు. అప్పుడైనా కుదురుగా వున్నాడమ్మా! అంటుందో, అనకో లోకం.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్?"

నేను చచ్చినమన్నాడేనా - నాకు కుదురుందని అంటారా? అని చూస్తున్నా" అన్నాడు.

తను అందామని అనుకోనిమాట. తెలీకుండానే బయలుదేరి-పెదిమల్ని దాటింది.

మేనమామ నొచ్చుకున్నాడు. పిల్లాడు గనకా, తనకు ప్రేమవుంది గనుకా-ఆయనకు కొంచెంకోపమాయవచ్చింది.

"వారే చూడూ సుబ్బా. ఉన్నమాటంటే వులుకు ఎక్కువ! అరే యీకాస్తకు కళ్లంబడినీళ్లు ఎందుకురా? నా. సుబ్బూ, సుబ్బూ, నవ్వూ, వోసారి. వొరే - గూడ కట్టుగట్టి, ఈలపాటలు వేస్తూ నడుస్తూనూ, రాత్రెళ్లు పొద్దోయీ, అర్ధరాత్రెళ్లు నిశోయీ యింటికొచ్చి పడుకుంటూంటే-కుదురుగా వున్నాడని ఎవరనుకుంటారా?"

"ఇంట్లోవుంటే భయమేస్తుంది మామయ్యా! చెబితే నీవు నమ్ముతావో, నమ్మవోగానీ. అమ్మానాన్నా నేకళ్ల కక్కుబట్టు చాలు- ఏదో ఒకటి అని రాని రంపాన పెడతారు. పోనీ అనీ పోట్లాడుదామా అంటే- వాళ్లెవరూ? వాళ్లెందుకు పోట్లాడుతున్నారూ? అంటే- దరిద్రం కనక. మామయ్యా. మాకే డబ్బు వుంటే- నన్ను అందరూ, వాడికేమమ్మ, మహారాజు అంటా రనుకుంటా."

"డబ్బున్న వాళ్లనేం నెత్తిన పెట్టుకోను- అయితే - యిల్లాగాట్లనకు, యిల్లా కుర్దూరా ప్రపంచం. అందర్నీ అంటుంది ఎక్కడ వుంటే అక్కడ అంటుంది."

"నేనేం రిస్టువాచీ పెట్టుకొని తిరగలేదు. ఎవరి శుభాన్నీ చూచి ఓర్వక ఏడవలేదు. ఎవర్నీ అల్లరి చేయలేదు. కొంగతనం చెయ్యలేదు. ఎవరి కొంపలోనూ చిచ్చు పెట్టలేదు. మాకు దరిద్రం గనక, యిల్లంటే భయం గనక- నాలాగే తిరిగేవాళ్లతో కబుర్లు చెప్పి- పాటలు పాడి, రోజులు వెళ్లబుచ్చాను. నేనేం- ఎవర్తెరూ లేవతీళ్లో, కన్నాలు వేశో, తప్పతాగో వొచ్చి ఏడన్నా చేస్తే-నన్ను—"

"అవిగూడా చెయ్యాలనుంటేంరా సుబ్బా."

"లేదు. అసి చేస్తే ఏమనవచ్చో-అవన్నీ చేయకుండానే పడ్డాను. నాగుండె ఈ మాటలల చిట్టెం కట్టింది" అని సుబ్బారావు యించుమించు ఎక్కిఎక్కి ఏడిచేదుకు సిద్ధంగా ఉన్నట్లున్నాడు, మేనమామ కనిపెట్టాడు! స్నానం చేద్దాం రారా అని యిద్దిరూ పంపుదగ్గిరికి బయలుదేరారు.

"నే వెళ్లొస్తాను మామయ్యా" అన్నాడు సుబ్బారావు.

"వళుకుగాని లేరా. నీట్గా వుండు. టంచన్గా టైముకు పో. ప్రతిరోజూ అయిను నిమిషాలు ముందుగా బడికిపో. అయిను నిమిషాలు ఎక్కువ వుండిరా."

"సరే, చెప్పు మామయ్యా, ఇదుగో ఇని ఉన్నయ్యే ఇవే అనుభవరత్నాలు-చెప్పు."

"ఎన్నడూ చిన్నచిన్న సెలవలు పెట్టకు. ఎన్నడూ పోట్లాడకు —"

"ఊ!"

"నువ్వు ఏమిటో నీకు ఏమి యిష్టమో, నీగోల యేమిటో- రిపచ్చి చేసినా తెలీనట్టు మెసులు. నీకేం ఫరవాలేదు. నువ్వు తెలివిగలవాడివి!" అన్నాడు మేనమామ.

"అల్లాగే"

"బట్టల్లా వడతా"

"సరే"

"యిల్లాగట్టుకో. అంటూవచ్చి మేనమామే నట్లుకికి కట్టిచూపించాడు. సుబ్బారావుకు నవ్వు వచ్చింది. మేనమామంటే యిదే. తల్లి తరువాత తల్లి. యింకోరు ఎవరన్నా లతో కలవడం లేదు. సుబ్బారావునూ ఇప్పుడు పిల్లలు ఎగతాళి పట్టిస్తున్నారు. మార్కులు విడదనీ, ఫస్టాదనీ, హెడ్ మాష్టారుగారి దగ్గర గజ్జకుక్క- అనీ అభ్యాచడీలు అంటా సుబ్బారావు చెవినపడింది. అతను వినీ వినట్లు నటించాడు. ఫిబ్రవరి ఎండలు. సోమరిగా ఉన్నగాలి అప్పుడే చుర్రుమంటోంది.

హెడ్ మాష్టరుగారు అయిందానికీ కానిదానికీ ఛర్రుమంటూవుంటాడు. 'చిత్తం చిత్తం' అని ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో అప్పటికది మాట్లాడి తప్పుకోవాలి. ఆయన మనస్సులో ఏముందో అదినిపెట్టి దానికి అనుగుణం అయ్యేట్టు మాట్లాడాలి. యిన్నీ న్యూసెన్సులే. కానీ, గత్యంతరం ?

మళ్లీ స్కూల్లు తెరిచారు, సుబ్బారావు నే తీసుకుంటారనీ, ఆక్టింగుఖాయం కావచ్చనీ తోటిమాష్టర్లు అంటం మొదలుపెట్టారు. యింకా సుబ్బారావు ఉన్నదళోనే ఉన్నవాళ్లు సుబ్బారావును హెడ్ మాష్టర్ గారి కుక్క అని చాటుగా అనటం మానలేదు. వొకరికంటె ఒకరు హెడ్ మాష్టరుగారి మంచీ తద్వారా కమిటీ మెంబర్ల మంచీ సంపాయించాలని తాపత్రయం పడుతున్నారు. ఎవ్వరికీ ఎవ్వరూ తీసిపోరు. ఎవరికివారే గుమ్మడికాయ లంతేమంచియుత్యాలు. సుబ్బారావూ తాపత్రయంపడుతున్నాడు. ఇన్నేళ్ల నుంచీరాని 'కుదురుగలవాడు' ఓరుదు సుబ్బారావుకు వచ్చేసింది. సుబ్బారావు రాత్రీపగలూ, తన ఉద్యోగం ఖాయం అయితే చాలునని తాపత్రయం పడుతూనే ఉన్నాడు.

ఏం చెప్పినా వినడనీ— అదివరకు లేని మొనగాడుగూడా, గర్వంవచ్చాయనీ, తల్లీ తండ్రీ త్రొత్తట్లేటు పెట్టటం సాగించారు.

బజారు వెళ్లనే వెళ్లడనీ, తాను డబ్బుసంపాయిస్తున్నానన్న గీర్వాణాన, తింగరంగా అంటూ తిరుగుతున్నాడనీ యింట్లో రగడ ప్రారంభం అయింది. మళ్లీ యిల్లు అంటే భయం వేసే పరిస్థితులు వస్తున్నట్లున్నై. నిద్రలేవటం అంటే భయం వేస్తోంది. అటు బల్లోకి వెళుదామా, వెలేసినవాణ్ణి చూసినట్లు చూస్తారు. యిటు యింటికొద్దామా అంటే- యిల్లు మళ్లీ రవఛాళిగా మారుతోంది. స్నేహితుల్నా, యిన్నాళ్లూ తృణీకరించి తిరిగాడు తాను.

సెలవు లివ్వబోతున్నారు. పరీక్షలు వస్తూనై. ఏడాదిఫలపాయం చేతికి దక్కబోతుంది. యేడాదినుంచీ తను ఎల్లాఎల్లా మారిందీ అంచనాకట్టి చూసుకుంటున్నాడు సుబ్బారావు. తనలో యింతమార్పు వచ్చింది. తనలో సాజం యేనాడో చచ్చిపోయింది. తను ఎవరుఏమన్నా ఎదురుతిరిగి ఏమీ అనలేడు. సెలవలిచ్చారు. పైసంవత్సరం అరన్నీ తప్పకుండా తీసుకుంటారనే నిలుకలేదు. తీసుకుంటే తీసుకోవచ్చు, తీసుకోకపోనూ వచ్చు. ఆంజనేయుల్ని తప్పకుండా తీసుకునే ఏర్పాట్లు జరుగుతూనై. అతను ఎల్లాగైనా హెడ్ మాష్టరుగారికి అంత రంగికుడు!

బరువుగా యింటికొచ్చాడు. తనా యీడేడాదిమధ్య సుఖపల్లేదు. తన మనస్సులో మాటా తనలోనే మణిగింది. లేనిపోనిజట్టిలా వచ్చి, పోయినై. ఎప్పుడు ఏనిమిషాన ఏమవుతుందో అనేభీతాహం అస్థిమితంకుకుపోతోంది. కోట్లుయిస్త్రీకి వేసికచ్చాడు, స్నానంచేశాడు. దేవుడిముందర కూర్చున్నాడు, టెంకాయకొట్టాడు, హారతికర్పూరం వెలిగించాడు. యిల్లా బిగ్గరగా అనుకున్నాడు.

పరాత్పరా! 'కుదురు' యిగవాలు. అదీ చూట్టంబింది. నన్ను నేను చంపుకునీ చూచాను. నన్ను నీచిత్తంవచ్చినట్లు నెయ్యి. మరేంబాధపడను. నన్ను వీలయితేమాత్రం ఆకతాయిచెయ్, కుదురులేకుండా చెయ్, మళ్లీ కాస్తయినా మనస్సుకు సుఖంకస్తం దేవా!

అని చెప్పింది, తన గుణాలచేత నీ దీప్పి, తన మంచితనం బుద్ధిచే కొన్నట్లు హంగామా చేసి చ్చాడు. కుర్రాళ్లతో అంతే మనువుగా తిరగద్దు, వాళ్లు ఇళ్ల బెదురుగో ఉంచాలనీ హెడ్ మాష్టరు వార్నింగ్ యిచ్చి తన పరిచూడుకున్నాడు.

తనకెంత లాభించినా యితరులమీద చాడీలు చెప్పటం అదే ప్రథమం సుబ్బారావుకు. తను యితరులు యిల్లా చాడీలు చెప్పినప్పుడు ఎంత చీదరించుకున్నదీ అతను మర్చిపోలేదు. తనమీద తనకు అసహ్యం వేసింది. తన్ను తాను తన్నుకోబుద్ధయింది. ఏది చేయకూడదనుకుంటామో, అదే చేయిస్తుంది ప్రపంచం. అది చేశాగానీ, చరిత్రగా చూడాడు. సుబ్బారావు క్రమక్రమంగా పిల్లలతో కలవడం లేదు. సుబ్బారావునూ ఇప్పుడు పిల్లలు ఎగతాళి పట్టిస్తున్నారు. మార్కులు విడదనీ, ఫస్టాదనీ, హెడ్ మాష్టరుగారి దగ్గర గజ్జకుక్క- అనీ అభ్యాచడీలు అంటా సుబ్బారావు చెవినపడింది. అతను వినీ వినట్లు నటించాడు. ఫిబ్రవరి ఎండలు. సోమరిగా ఉన్నగాలి అప్పుడే చుర్రుమంటోంది.

హెడ్ మాష్టరుగారు అయిందానికీ కానిదానికీ ఛర్రుమంటూవుంటాడు. 'చిత్తం చిత్తం' అని ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో అప్పటికది మాట్లాడి తప్పుకోవాలి. ఆయన మనస్సులో ఏముందో అదినిపెట్టి దానికి అనుగుణం అయ్యేట్టు మాట్లాడాలి. యిన్నీ న్యూసెన్సులే. కానీ, గత్యంతరం ?

మళ్లీ స్కూల్లు తెరిచారు, సుబ్బారావు నే తీసుకుంటారనీ, ఆక్టింగుఖాయం కావచ్చనీ తోటిమాష్టర్లు అంటం మొదలుపెట్టారు. యింకా సుబ్బారావు ఉన్నదళోనే ఉన్నవాళ్లు సుబ్బారావును హెడ్ మాష్టర్ గారి కుక్క అని చాటుగా అనటం మానలేదు. వొకరికంటె ఒకరు హెడ్ మాష్టరుగారి మంచీ తద్వారా కమిటీ మెంబర్ల మంచీ సంపాయించాలని తాపత్రయం పడుతున్నారు. ఎవ్వరికీ ఎవ్వరూ తీసిపోరు. ఎవరికివారే గుమ్మడికాయ లంతేమంచియుత్యాలు. సుబ్బారావూ తాపత్రయంపడుతున్నాడు. ఇన్నేళ్ల నుంచీరాని 'కుదురుగలవాడు' ఓరుదు సుబ్బారావుకు వచ్చేసింది. సుబ్బారావు రాత్రీపగలూ, తన ఉద్యోగం ఖాయం అయితే చాలునని తాపత్రయం పడుతూనే ఉన్నాడు.

ఏం చెప్పినా వినడనీ— అదివరకు లేని మొనగాడుగూడా, గర్వంవచ్చాయనీ, తల్లీ తండ్రీ త్రొత్తట్లేటు పెట్టటం సాగించారు.

బజారు వెళ్లనే వెళ్లడనీ, తాను డబ్బుసంపాయిస్తున్నానన్న గీర్వాణాన, తింగరంగా అంటూ తిరుగుతున్నాడనీ యింట్లో రగడ ప్రారంభం అయింది. మళ్లీ యిల్లు అంటే భయం వేసే పరిస్థితులు వస్తున్నట్లున్నై. నిద్రలేవటం అంటే భయం వేస్తోంది. అటు బల్లోకి వెళుదామా, వెలేసినవాణ్ణి చూసినట్లు చూస్తారు. యిటు యింటికొద్దామా అంటే- యిల్లు మళ్లీ రవఛాళిగా మారుతోంది. స్నేహితుల్నా, యిన్నాళ్లూ తృణీకరించి తిరిగాడు తాను.

సెలవు లివ్వబోతున్నారు. పరీక్షలు వస్తూనై. ఏడాదిఫలపాయం చేతికి దక్కబోతుంది. యేడాదినుంచీ తను ఎల్లాఎల్లా మారిందీ అంచనాకట్టి చూసుకుంటున్నాడు సుబ్బారావు. తనలో యింతమార్పు వచ్చింది. తనలో సాజం యేనాడో చచ్చిపోయింది. తను ఎవరుఏమన్నా ఎదురుతిరిగి ఏమీ అనలేడు. సెలవలిచ్చారు. పైసంవత్సరం అరన్నీ తప్పకుండా తీసుకుంటారనే నిలుకలేదు. తీసుకుంటే తీసుకోవచ్చు, తీసుకోకపోనూ వచ్చు. ఆంజనేయుల్ని తప్పకుండా తీసుకునే ఏర్పాట్లు జరుగుతూనై. అతను ఎల్లాగైనా హెడ్ మాష్టరుగారికి అంత రంగికుడు!

బరువుగా యింటికొచ్చాడు. తనా యీడేడాదిమధ్య సుఖపల్లేదు. తన మనస్సులో మాటా తనలోనే మణిగింది. లేనిపోనిజట్టిలా వచ్చి, పోయినై. ఎప్పుడు ఏనిమిషాన ఏమవుతుందో అనేభీతాహం అస్థిమితంకుకుపోతోంది. కోట్లుయిస్త్రీకి వేసికచ్చాడు, స్నానంచేశాడు. దేవుడిముందర కూర్చున్నాడు, టెంకాయకొట్టాడు, హారతికర్పూరం వెలిగించాడు. యిల్లా బిగ్గరగా అనుకున్నాడు.

పరాత్పరా! 'కుదురు' యిగవాలు. అదీ చూట్టంబింది. నన్ను నేను చంపుకునీ చూచాను. నన్ను నీచిత్తంవచ్చినట్లు నెయ్యి. మరేంబాధపడను. నన్ను వీలయితేమాత్రం ఆకతాయిచెయ్, కుదురులేకుండా చెయ్, మళ్లీ కాస్తయినా మనస్సుకు సుఖంకస్తం దేవా!

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T., Madras.

మనవి

కాగితము దగయిరాలకనూ, కొన్ని వస్తువులకనూ ధరలు విపరీతంగా పెరిగిపోవుటచే మాగ్రంథములకనూ, కొన్ని మందులకనూ 1-8-44 నేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

వారి శ్రీపాద శ్రీకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,

రాజమండ్రి. (M S. M Ry)

50 వజ్రోత్సవ సంవత్సరం

బాటా సంస్థ సంస్థాపకులు - గొప్ప జ్ఞానయోగుడు అయిన తామస్ బాటాగారి విజయదశమి 12-వ వార్షికోత్సవాన్ని, బాటా సంస్థ యొక్క 50-వ వార్షిక మహోత్సవమును ఒరుపుచున్నాము.

తామస్ బాటా గారికి గుర్తుగా మరణింపవద్దు. కాని ఆయన తలపెట్టిన కార్యము, అతను వేసిన పునాదులపై నిలిచి అభివృద్ధి చెందును ప్రపంచము తుదిని అతని వేనకు వేలమంది అనుచరులు, అంతేవారులచే నిర్వహింపబడుచున్నది.

ఇండియాలో 15,000 మంది బాటా ప్రజలమైన మేము, యుద్ధ విజయమునకు మనసార తోడ్పడుచున్నాము. ఆఖరు తుపాకి ప్రేలి, శాంతి నెలకొనిన తరువాత, మీ పౌర ప్రయోజనములకు బాటా నాణ్యత, నైపుణ్యము, తిరిగి మీ సేవలో నిమగ్నమై యుండగలవు.

బాటానగరు Bata బాటాజోడుకనె సేవారిప్రచురితము



ఆశాభంగము నొందకుండ వెందలకడనే రండి!

"రాజా" (హిందీ)

వెల్లింగ్టన్

ఫోన్: 2894. మౌంట్ రోడు.

(ప్రదర్శనాలు మామూలు)

ఎస్. ఐ. ఎఫ్. డి. విడుదల.

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.



నీలాంబర్ కేశవలాల్ రసికలాల్ బిషాయి అండ్ కో.,

225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసు బ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,

నెం. 8, గోడౌన్ వీధి, జి. టి., మద్రాసు.

225 Harrison Rd. Calcutta

Branch:- RAJENDRALAL BISHAYEE 8, Godown Sreet, Madras.

గ్రహస్థితి

రవి (17 నుండి సింహం), కుజుడు (18 కన్యాప్రవేశం), (కటకం), గురు బుధ శుక్రులు (సింహం), శని (మిథునం), చంద్రుడు (వృషభ మిథున కటకసింహాల్లో) 17, 19 సింహంలో పంచగ్రహకూటం.

ధరలు

ప్రత్తి, (జారిల్లా) నూలూ, వస్త్రాలు

ఈవారంలో ప్రత్తి స్పెక్యులేషన్ కొంత స్థితంగా యుంటుంది. నూలూ, వస్త్రాలు కొంత ధర తగ్గుతవి.

వెండి - బంగారాలు

14 తేది రవి శనికి అర్ధకోణస్థితి బంగారు వెండి ధరల్లో మార్పులకు అవకాశం ఇస్తుంది.

వాటాలు

స్వల్పవారలతో చలామణి నిలచియుంటుంది.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు 14 నుండి గ్రామీణా తగ్గుతవి. నూనెగింజలు, (వేరుశనగ మొ) ఇంకా తగ్గేసూచన లున్నవి. మసాలావస్తువులూ ఫలములూ ధరలు నిలచియుంటవి.

విశేషములు

17 సింహంలో గ్రహపంచవేధ బొంబాయి కలకత్తా ప్రాంతములలో 4 మాసములలో కొంటకము కలిగించవచ్చు.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)
ఈవారంలో తృతీయపంచమాల్లో గ్రహబలం ముఖ్యరంగాలన్నింటిలోకూడా ప్రోత్సాహాన్ని సూచిస్తుంది. 15 వరకు కార్యక్రమం కొంత కనబడడానికి క్రిందిఉద్యోగ సౌకర్యాలతో భేదాభిప్రాయాలుకూపలుంటుంది. ప్రయాణం 17,18 ల్లో లాభకరం. వ్యాపారం జాగ్రత్తతో జరుపుకోవలసియుంటుంది. 19 పనితొందరవల్ల మనస్సు చికాకుగా యుండవచ్చు. 14 శుభవార్త.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు. రోహిణి. మృగశిర 2 పాదాలు)
ఈవారంలో ముఖ్యగ్రహబలం అంతా కేంద్రంలో యుండడంవల్ల ఎంతో జాగ్రత్తతో వృత్తివ్యాపార ఉద్యమాలు నడుపుకోవడం అవసరం. ఉద్యోగస్థితి ఉత్తమంగా యుంటుంది. అయినవారితో అభిప్రాయభేదాలు కలుగుతవి. ముఖ్యపరిష్కారాలూ, కుటుంబవ్యవహారాలూ ప్రస్తుతం ఆపండి. ప్రయాణం వారాంతంలో క్రమతో జరుగవచ్చు. 17,18 యత్నలాభం.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు- 1, 2, 3 పాదాలు)
ఈవారంలో ఉపచయంలో గ్రహబలం మీ ఆలోచనలను కార్యక్రమంలో యుంచి పరిశీలించడానికి అనుకూలిస్తుంది. ఉద్యోగ ప్రయత్నం అనుకూలించే సూచనలున్నవి. ప్రయాణం, నూతనయత్నం 13,16,17ల్లో తప్ప లాభకరం. 17 నుండి ఆర్థికప్రయత్నాలు పట్టుదల చూపడంవల్ల నెరవేరుతవి. 14,15 శుభకార్యం.

కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి ఆశ్లేష)
ఈవారంలో మీ ఆర్థికస్థానంలో 17,19, 20 తేదుల్లో గ్రహబలం తీవ్రంగా యుండడంవల్ల కొత్తయత్నాల్లో జాగ్రత్తఅవసరం. నూతనంగా వ్యాపారం, స్పెక్యులేషన్, తలపెట్టడం మంచిదికాదు. చాలా దినాలుగా కాళ నిలచిన కార్యక్రమం శ్రద్ధతో ముగించడానికి అవకాశాలు కలుగుతవి. 14,15 యత్నభంగం. 16.17 యత్నసిద్ధి శుభవార్త.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)
ఈవారంలో గ్రహస్థితి ఇరువైపులా మార్పులను సూచిస్తుంది. దశాభుక్తికి ఫలం ఏమార్గాన్నిబట్టి యరు అనుసరించవలసిందీ చూపవచ్చు. ప్రయాణ పరిష్కారాలు ప్రస్తుతం ఆపండి. లగ్నాధిపతి వ్యయంలో శని అర్ధకోణంలో యుండడంవల్ల కొంత మనోజుగుప్పకు కారణాలు ఏర్పడుతవి. ధర్మచింత, దైవభక్తి కలిగుతవి. 13,19 శుభవార్త.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)
ఈవారంలో తృతీయాష్టమాధిపతి లగ్నంలో 18 నుంచి సంచారం చేస్తాడు. ఈచారఫలితం ఎక్కువగా మీజన్మకోటిలో కుజస్థితినిబట్టి యుంటుంది. ఉద్యోగవృత్తులు యథాతథంగా యుంటవి. ప్రయాణం, ముఖ్య కార్యక్రమం 14, 18ల మధ్య నిర్విఘ్నంగా సాగుతవి. మిత్రులకై బాధ్యతగల పనులు నెరవేర్చవలసి యుంటుంది. 18 శుభవార్త.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)
ఈవారంలో లాభంలో గ్రహబలం ఉత్తరోత్తరానూ ఆర్థికపరిస్థితుల్లో అభివృద్ధిని సూచిస్తుంది. ప్రయాణం పరిష్కారాలూ, నూతనయత్నం 15 తర్వాత అనుకున్నట్లు నెరవేరవచ్చు. ప్రయాణం క్రమతో నెరవేరవచ్చు. శుభప్రస్తావనలూ ఉద్యమాలూ, సమాజంలో ఎక్కువకాలం జరుగుతుంది. 18 శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 పాదం. అనూరాధ జ్యేష్ఠ)
ఈవారంలో రాజ్యంలో గ్రహబలం ప్రోత్సాహకరం. ఉద్యోగవృత్తుల్లో మీ లక్ష్యం గురితప్పదు. ప్రయాణం నిలుస్తుంది. వారాంతంలో శుభవర్తమానం వస్తుంది. ప్రస్తుతం పరిష్కారాలూ కోర్టువ్యవహారాలూ ఆపండి. లాభంలో 18 కుజచారం ఆర్థిక అభివృద్ధితో పొద్దుతుంది. 13, 19 శుభవార్త, తృప్తి.

ధనస్సు (మూల. పూర్వాషాఢ ఉత్తర రాషాఢ. 1 పాదం)
ఈవారంలో మీ ఉద్యోగవృత్తుల్లో లక్ష్యమార్పులు కాన్పించే సూచనలున్నవి; రాజ్యంలో కుజుడు దుష్ఫలంతోకూడి యుండడంవల్ల ఆవేశంతో యత్నకార్యాలు జరుపుతారు. కార్యక్రమంలో క్రమ, సమాజంలో అగ్రస్థానానికి సూచనలున్నవి. కోర్టువ్యవహారాలు, వ్రాతలూ 13, 14 లో లాభకరం, శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ 2. 3. 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1. 2. పాదాలు)
ఈవారంలో పంచమస్థానంలోనే గ్రహబలం అంతా యుంటుంది. వారాంతంలో ఆరోగ్యభంగం కలిగే సూచనలున్నవి. రాజీలూ, పరిష్కారాలూ, వ్రాతలూ 14, 15 ల్లో లాభకరం. ప్రయాణం, సారస్వతయత్నం 17, 18 ల్లో అనుకూలించవచ్చు, స్పెక్యులేషన్ 19 తప్ప లాభించదు, 16 శుభవార్త.

కుంభం (ధనిష్ఠ 3. 4 పాదాలు. శతభిషం పూర్వాభాద్ర 1. 2. 3 పాదాలు)
ఈవారంలో సప్తమంలో గ్రహబలం వ్యాపారపరిస్థితుల్లో కొంత అనుకూలాన్ని సూచిస్తుంది. జాగ్రత్తతో కుటుంబ, కోర్టు, పరిష్కారాలు జరుపవలసి యుంటుంది. భక్తిశ్రద్ధలతో యత్నకార్యక్రమం జరుపకలుగుతారు. 15 వరకు నూతనయత్నం తలపవద్దు. 18 శుభవార్త.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం. ఉత్తరాభాద్ర రేవతి)
ఈవారంలో చతుర్థంనుండి శనివీక్షించడం, అష్టమంలో ఇతర గ్రహబలంమారుతూ వృత్తివ్యాపార పరిష్కారాదుల్లో 'జాగ్రత్త అవసరం' అని సూచిస్తుంది. ప్రయాణం తలపెట్టవద్దు. సమాజంలో ఎక్కువగా అభిప్రాయభేదాలు ఏర్పడవచ్చు. ప్రయాణం ఆగుతుంది. 19 వ్రాతలు లాభకరంగా యుంటవి. శుభవార్త.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

ఆగస్టు 13 వ తే. మొ॥19 వ తే. వరకు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది, దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]